Published by Telangana

TS-25-0034017

# సత్యమేవ జయతే

తెలుగు దినపత్రిక

- ధర్మం నిలబడాలి, సత్యం గెలవాలి, సత్యం మాత్రమే గెలవాలి జైహింద్

సంపుటి : 01 సంచిక : 34 ప్రచురణ : తెలంగాణ, ఎడిటర్ : జె. భాస్కర్, శుక్రవారం 31-01-2025 పేజీలు : 12 వెల : 2/-

**విలేకరులు కావలెను**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా "సత్యమేవ జయతే" తెలుగు దినపత్రికలో బ్యూరో మండలాల రిపోర్టర్గా పనిచేయుటకు జిల్లాల నియోజకవర్గ స్థాయిలో ఉత్సవంతులు అయిన యువతి యువకులు కావలెను కొత్త వారికి మరియు అనుభవం ఉన్నవారికి అవకాశం ఇవ్వబడును. రిపోర్టర్లుగా అపాయింట్మెంట్ అయిన తర్వాత వారికి లైన్ అకౌంట్ కూడా ఇవ్వబడును. సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 9959479375

# రైతు భరోసా.... రైతులకు ఏందీ ఈ గోస

-ఆడపిల్ల పెళ్ళికి ఒక్క లక్ష 16 రూపాయలు తులం బంగారం ఎక్కడ

- తెలంగాణలో రివర్స్ గేర్స్ వేస్తున్న తెలంగాణ రాష్ట్ర రైతులు ప్రజలు

-తెలంగాణలో 24 గంటలు త్రీ పేసు ఉండే కరెంటు ప్రస్తుతం 17 గంటలకు మారింది అందులో మధ్యలో మళ్లీ కట్టింగులు

-ప్రస్తుత తెలంగాణ ముఖ్యమంత్రి అసెంబ్లీ ఎలక్షన్ ఇప్పుడు తీసుకుంటే రైతుబంధు 5 వేలు మాత్రమే,

-మా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే రైతు 15000 ఇస్తామని ఇస్తామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. ఈనెల 26 తారీఖున కొడంగల్ నియోజకవర్గం నుంచి రాత్రి 12 గంటల నుంచి టకీ టకీ మని రైతు భరోసా చేస్తామని అక్కడ హామీలు పలికాడు. కానీ అక్కడ చెప్పిన మాటలు మా రైతుల ఖాతాలో ఇంకా పడని రైతు భరోసా

-రైతు భరోసా కింద ప్రతి రైతుకు ఎకరాకు 15000 ఇస్తామన్న రేవంత్ రెడ్డి మాట మార్చి 12 వేలకు కుదించిండు.

-దీనివల్ల కూడా కాంగ్రెస్ ప్రభుత్వం పై నమ్మకం లేకుండా పోతుంది.

-తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఎప్పటికీ రైతు భరోసా పథకం కింద డబ్బులు రైతుల అకౌంట్లో వేస్తే రైతుల భూములు పచ్చని పంట పొలాలుగా మారేవి

కానీ ప్రస్తుతం ఇంకా రైతు భరోసా పథకం రాష్ట్ర వ్యాప్తంగా పూర్తిస్థాయిలో రైతులు అకౌంట్లో రాకపోవడంతో వరి నాట్లు వేసే రైతుల భూములు బీడు భూములుగా మారాయి

**సత్యమేవ జయతే- తెలంగాణ**

తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో ఇటు బిఆర్ఎస్ ప్రభుత్వం అటు కాంగ్రెస్ ప్రభుత్వం పోటాపోటీన ప్రజలకు ఎన్నో హామీలు ఇచ్చాయి. అయితే ఈ హామీలలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు తెలంగాణ ప్రభుత్వం రైతుబంధు సంవత్సరానికి ఎకరాకు 10 వేలు ఇస్తే , మేము అధికారంలోకి రాగానే 15వేల రూపాయలు రైతు భరోసా కింద అందజేస్తామని హామీలు ఇచ్చారు. ఈ హామీలను నమ్మిన రైతులు నట్టేట మునిగిపోయామని ఇప్పుడు ప్రస్తుతం ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి తీసుకువచ్చినటువంటి రైతుబంధు పథకం సమయానికి రైతుల అకౌంట్లో టింగ్ టింగ్ మని మెసేజ్ ద్వారా వచ్చి రైతులకు సమయానికి పంటలు పండించుకునేవాళ్ళు, కానీ ఇప్పుడు అంత సీన్ రివర్స్ అయింది, డిసెంబర్ నెల నుంచి జనవరి 15 తారీకు లోపల వేసేటటువంటి వరినట్లు ఫిబ్రవరి నెల ఎండింగ్ కు వచ్చిన తెలంగాణ రాష్ట్రంలో కొన్నిచోట్ల వరినట్లు వేయలేక ఆ భూములన్ని బీడు భూములుగా మారాయి. తెలంగాణలో కాంగ్రెస్ రేవంత్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 13 నెలలు గడుస్తున్న ఇప్పటివరకు రైతులకు రైతు భరోసా మాత్రం ఇప్పటివరకు అందలేదు. రైతులు పంటలు పండించుకోలేక బంగారాలు తాకట్టుపెట్టి ఆ వచ్చిన డబ్బులతో పంటలు వేసిన దిగుబడిదాకా నష్టపోయి ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితులు నెలకొన్నాయి. మరి తెలంగాణలో జనవరి 26 తారీకు నుంచి పైలెట్ ప్రాజెక్టు కింద రైతు భరోసా పథకం కింద రైతు భరోసా అందిస్తున్నామని చెప్తున్న ప్రభుత్వం మాత్రం ఏ రైతును అడిగినా మాకు ఇంకా రైతు భరోసా రాలేదని తీవ్ర దిగ్భ్రాంతి చెందుతున్నాడు. అంటే రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చినటువంటి హామీలు ఆడియాసాలు అయినట్టేనా? ప్రస్తుతం మనము ఒక మాట మాట్లాడుకుందాం రాష్ట్ర ప్రభుత్వానికి కేంద్ర ప్రభుత్వం నిధులు ఇస్తామని చెప్పి దాన్ని వాయిదా వేసుకుంటూ వెళ్తే తెలంగాణ ముఖ్యమంత్రి మంత్రులకు ఎంత ఇబ్బందులకు గురవుతారు రాష్ట్రానికి ఇచ్చే నిధులు ఇవ్వకుంటే వాళ్ళు ఎంత ఇబ్బందులు పడతారు. ప్రస్తుతం తెలంగాణ రైతుల పరిస్థితి ఇదేవిధంగా మారింది. ఇది ఒకటే కాక తెలంగాణలో ఉన్నటువంటి మహిళలకు1 లక్ష 116 తులం బంగారం ఇస్తామని సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చాడు. కానీ ప్రస్తుతం 13 నెలలు గడిచిపోతున్న ఏ ఒక్క అమ్మాయి పెళ్లికి గాని తాను ఇచ్చిన ఆమెని నెరవేర్చకపోయాడు. దీంతో ఆయన రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పేలవ ప్రదర్శన గా మారింది. ప్రస్తుతం ఇప్పటికిప్పుడు స్థానిక సంస్థలు పెట్టిన గాని కాంగ్రెస్ ప్రభుత్వంకు గుడ్ బాయ్ చెప్పి మళ్ళీ బిజెపి బిఆర్ఎస్ పార్టీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో అధికారాలు ఇచ్చే విధంగా సమాచారాలు ఉమా పత్రికకు అందుతున్నాయి. అయితే ప్రజలు కోరుకునేది ఏకైక కోరిక సకాలంలో వెంటనే రైతు భరోసా పథకం కింద గతంలో 15000 ఇస్తామని చెప్పిన సీఎం రేవంత్ రెడ్డి మాట మార్చి ఎకరాకు 12000 మాత్రమే ఇస్తామని మళ్లీ మాట మార్చాడు. సరే మాట మార్చాడు కానీ ఆ మాట నిలబెట్టుకోలేకపోతున్నాడు. తెలంగాణ రాష్ట్రంలో రైతులకు సమయానికి రైతు భరోసా పథకం కింద డబ్బులు అందక వరి పంటలు వేసే భూములు సైతం బీడు భూములుగా మారాయి కాబట్టి ఇప్పటికైనా వెంటనే సీఎం రేవంత్ రెడ్డి ఇప్పటికైనా స్పందించి రెండు వారాల లోపటనే రైతు భరోసా ప్రతి ఒక్క రైతు ఖాతాలో వేసే విధంగా దూకుడు పెంచాలని రైతుల కోరుతున్నారు.

**మవహిళలకు లక్ష 116 రూపాయలు తులం బంగారం ఎక్కడ**

సీఎం రేవంత్ రెడ్డి ఎన్నికల్లో ఇచ్చినటువంటి హామీ 1 లక్ష 116 కూడా నిమ్మకు నీరెత్తినట్టుగా ఈ పథకము కనుమరుగైపోయింది. ఒక సామాన్య కుటుంబానికి చెందిన వ్యక్తి తన కూతురి వివాహం చేయాలంటే భారంగా మారి ఆత్మహత్య చేసుకుంటున్నారు. ప్రభుత్వము ఇచ్చినటువంటి హామీలను నమ్మి వాళ్ళు కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టారు. కానీ నమ్ముకున్నపాటే వెన్నుపోటు పొడిచినట్టుగా మారింది కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి ప్రభుత్వం. ఇప్పటికైనా ఈ వేసవిలో ఉ న్నటువంటి పెళ్లిళ్లకు ఈ పథకము అమలుచేసి పేరెంటి అమ్మాయికి పేదింటి

మిగతా 10లో



## త్వరలోనే ఎమ్మెల్సీ స్థానాలపై నిర్ణయం తీసుకుంటాం: పీసీసీ చీఫ్



త్వరలోనే ఎమ్మెల్సీ స్థానాలపై నిర్ణయం తీసుకుంటామని రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. తెలంగాణలో ఉమ్మడి మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్ పట్టభద్రుల ఎన్నికతో పాటు వరంగల్, ఖమ్మం, నల్గొండ టీచర్ ఎమ్మెల్సీ ఎన్నిక జరుగనుంది. ఈ నేపథ్యంలో ఎమ్మెల్సీ ఎన్నికలపై కాంగ్రెస్ కసరత్తు చేస్తోంది. ఈ మేరకు మహేష్ కుమార్ గౌడ్ మీడియాతో మాట్లడుతూ.. ఫిబ్రవరి 3న ఎమ్మెల్సీ ఎన్నికలపై సమావేశం నిర్వహించిన నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. కాగా, బుధవారం ఎమ్మెల్సీ

మిగతా 2లో

## హైదరాబాద్‌ను పట్టించుకోని ప్రభుత్వ వైఖరిని ప్రశ్నిస్తే అరెస్ట్ చేస్తారా?: కేటీఆర్



2లో

- హైదరాబాద్ నగరానికి నిధులివ్వడం లేదని ప్రశ్నిస్తే గెంటేస్తారా? అని నిలదీత
- కాంగ్రెస్ మోసాన్ని అడ్డుకున్నందుకు కార్పొరేటర్ల గొంతు నొక్కుతారా? అని ఆగ్రహం
- అరెస్టులతో అణగదొక్కాలని చూస్తే గుణపాఠం తప్పదని హెచ్చరిక

## హెచ్ఎంసీ సమావేశంలో గందరగోళం... బీఆర్ఎస్ కార్పొరేటర్ల అరెస్ట్



2లో

- కాంగ్రెస్, బీఆర్ఎస్ కార్పొరేటర్ల మధ్య వాగ్వాదం, తోపులాట
- మేయర్ సమక్షంలోనే పరస్పరం తోసుకున్న కార్పొరేటర్లు
- జీహెచ్ఎంసీ కార్యాలయం ఎదుట బీఆర్ఎస్ కార్పొరేటర్ల నిరసన
- బీఆర్ఎస్ కార్పొరేటర్లను అరెస్ట్ చేసిన పోలీసులు

# తెలంగాణలో పద్మ అవార్డుల పంచాయితీ..!

- కాంగ్రెస్, బీజేపీ నేతల మధ్య మాటల యుద్ధం

**హైదరాబాద్ :** తెలంగాణలో పద్మ అవార్డుల పంచాయితీ తెగడం లేదు. ఈ వ్యవహారంపై ఇటు కాంగ్రెస్..అటు బీజేపీ నేతలు తగ్గేదే లేదంటూ కౌంటర్లు విసురుతున్నారు. రాష్ట్రంపై కేంద్ర ప్రభుత్వానిది.. ముమ్మాటికి వివక్షే అని మండిపడుతోంది కాంగ్రెస్ పార్టీ. అటు బీజేపీ మాత్రం..లిస్ట్ పంపించినంత మాత్రాన అనర్హులకు అవార్డులు ఇవ్వాలా అంటూ ప్రశ్నిస్తోంది..? ఇలా.. రిపబ్లిక్‌డే ముగిసినా.. తెలంగాణలో పద్మ అవార్డులపై రాజకీయ రచ్చమాత్రం చల్లారడం లేదు. ఈ వ్యవహారంపై పొలిటికల్ పార్టీల మధ్య మాటల యుద్ధం నడుస్తోంది. పక్క రాష్ట్రం ఆంధ్రప్రదేశ్‌కు ఐదు అవార్డులు వచ్చినప్పుడు తెలంగాణకు కనీసం నాలుగు అవార్డులు కూడా ఇవ్వకపోవడం వివక్ష కాదా అంటూ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రశ్నిస్తున్నారు..

తెలంగాణ ప్రభుత్వ సిఫార్సులను కనీసం పట్టించుకోలేదని మండిపడ్డారు.

**గద్దర్, చుక్కా రామయ్య, అందెశ్రీ, గోరేటి వెంకన్న, జయధీర్ తిరుమల రావు పేర్లు..**

పద్మ అవార్డుల కోసం గద్దర్, చుక్కా రామయ్య, అందెశ్రీ, గోరేటి వెంకన్న, జయధీర్ తిరుమలరావు పేర్లను రాష్ట్ర ప్రభుత్వం సిఫారసు చేసింది. కానీ వీరిలో ఏ ఒక్కరి పేరును కేంద్రం పరిగణనలోకి తీసుకోలేదన్నారు సీఎం రేవంత్. ఈ విషయంలో ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ వ్యవహారంపై కేంద్రానికి నిరసన తెలియజేస్తామని స్పష్టం చేశారు.

**బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు.. కాంగ్రెస్ కౌంటర్..** ఈ క్రమంలోనే సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపైకేంద్రమంత్రి బండి సంజయ్ స్పందించారు. అయితే నక్సల్స్ భావజాలంతో ఎందరో బీజేపీ నేతలను చంపించిన గద్దర్‌లాంటి వ్యక్తులకు..పద్మ అవార్డులు ఎలా ఇస్తామని ప్రశ్నించారు కేంద్రమంత్రి బండి సంజయ్. అలాంటి వ్యక్తులకు బరాబర్ అవార్డులు ఇవ్వమని స్పష్టం చేశారు. రాష్ట్రం ప్రభుత్వం పంపించిన పేర్లను కేంద్ర ప్రభుత్వం పరిశీలిస్తుందన్న బండి.. అర్హులైన వారికే పద్మ అవార్డులు వస్తాయని తేల్చిచెప్పారు.గద్దర్‌పై బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా తప్పుబట్టారు..ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్. మాజీ నక్సలైట్లకు ఎంపీ, ఎమ్మెల్యే టికెట్లు ఇవ్వొచ్చు కానీ.. పద్మ అవార్డులు ఇవ్వడానికి పనికి రారా? అని ప్రశ్నలు సంధించారు. తెలంగాణ కోసం పోరాడిన గద్దర్ లాంటి వ్యక్తిని పద్మ అవార్డులకు ప్రతిపాదిస్తే తప్పా అని ప్రశ్నించారు. బీజేపీ భావజాలం ఉన్నవారికి మాత్రమే అవార్డులు ఇస్తారా? అని ప్రశ్నించారు కాంగ్రెస్ ఎంపీ చామల కిరణ్. అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం గద్దర్ పోరాటం చేశారన్న చామల.. గద్దర్‌పై సంజయ్ చేసిన వ్యాఖ్యలను విత్ డ్రా చేసుకోవాలి అని కామెంట్స్ చేశారు. గద్దర్‌పై బండి సంజయ్ వ్యాఖ్యలను ఖండించారు..కాంగ్రెస్ నేత అద్దంకి దయాకర్. బుద్దిస్ట్ మీకు మావోయిస్టుగానే

మిగతా 2లో



# నేటి నుంచి వాట్సప్ గవర్నెన్స్ సేవలు...

# లాంచనంగా ప్రారంభించిన నారా లోకేష్

ఉద్దేశ్యంతో దీన్ని ప్రారంభిస్తున్నట్లు వెల్లడించారు. తొలి దశలో 161 రకాల సేవలు, రెండో దశలు 300 రకాల సర్వీసులు అందుబాటులో ఉండనున్నాయి. దీని కోసం అధికారిక వాట్సాప్ నెంబర్ 95523 00009 నెంబర్ ను ప్రభుత్వం కేటాయించింది. తొలి దశలో దేవాదాయ, ఇంధన, ఆర్టీసీ, రెవిన్యూ, మున్సిపల్ శాఖల్లో వాట్సాప్ సేవలు మొదలయ్యాయి.విద్యుత్ బిల్లులు, ఆస్తి పన్నుల వంటివి వాట్సాప్ ద్వారా చెల్లించవచ్చు. అలాగే ట్రేడ్ లైసెన్సులు, రెవిన్యూ శాఖకు సంబంధించి ల్యాండ్ రికార్డులు, సర్టిఫికెట్లు, ఆర్టీసీ టికెట్ బుకింగ్, క్యాన్సిల్, జర్నీ రిమైండర్, ట్రాకింగ్ సర్వీసు, రిఫండ్, ఫీడ్ బ్యాక్ వంటి సేవలు పొందవచ్చు. ప్రజలకు-ప్రభుత్వానికి మధ్య ఇదొక ఫ్లాట్ ఫామ్‌గా వర్ణించారు మంత్రి లోకేష్.

ఫిర్యాదుల విషయంలో అయితే ఈ వాట్సాప్ నెంబర్‌కు మెసేజ్ చేస్తే వెంటనే ఓ లింక్ వస్తుంది. అందులో పేరు, ఫోన్ నెంబర్, చిరునామా, వినతులను పొందుపరచాలి. వెంటనే వారికి రిఫరెన్స్ నెంబర్ వస్తుంది. వాటి ఆధారంగా తమ సమస్య ఎంతవరకు పరిష్కారం అయ్యిందో తెలుసుకోవచ్చు.ఇదేకాకుండా ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అర్హతలు గురించి వివరాలు తెలుసుకునే వీలుంది. ఇక పర్యాటక ప్రదేశాల సమాచారాన్ని వాట్సాప్‌లో పంపిస్తారు. కావాల్సిన ప్రాంతాన్ని ఎంపిక చేసుకుని టికెట్లు, వసతి సహా అన్నీ బుక్ చేసుకోవచ్చు.ఇవేకాకుండా ఓబీసీ, ఈడబ్ల్యూఎస్, ఆదాయం, నో ఎర్నింగ్ ఇలా అనేక రకరకాలకు సంబంధించి వాట్సాప్ ద్వారా సేవలను పొందవచ్చు. సీఎం సహాయనిధికి చేసిన దరఖాస్తు స్టేటస్ సైతం తెలుసుకునే వీలుంది.

**ఆ సమస్య ఉండొద్దనే..**

సర్టిఫికెట్ల కోసం ప్రజలు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరిగే విధానానికి స్వస్తి పలకాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్ణయించింది. పౌరుల సమాచారం సైబర్ నేరగాళ్లకు చిక్కకుండా ఫోరెన్సిక్, సైబర్ సెక్యూరిటీ ఇవ్వాలని సీఎం ఆదేశించారు. వాట్సప్ ద్వారా పౌరసేవలు అందించేందుకు 2024 అక్టోబరు 22న మెటా సంస్థతో ప్రభుత్వం ఒప్పందం చేసుకుంది. ఈ ఒప్పందం మేరకు ఇప్పుడు వాట్సప్ గవర్నెన్స్ తీసుకువచ్చింది రాష్ట్ర ప్రభుత్వం. వేగంగా పౌరసేవలు అందించటం, పారదర్శకత, జవాబుదారీతనంలో భాగంగా వాట్సప్ గవర్నెన్స్ అందుబాటులోకి తీసుకువచ్చారు. సమాచార గోప్యత, వేగంగా సేవలందించేందుకు జనరేటివ్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా వాట్సప్ గవర్నెన్స్ పని చేస్తుంది. ఈ సేవలకు మన మిత్ర అని నామకరణం చేశారు.

# మహా కుంభమేళాలో తొక్కిసలాట ఘటన.. సుప్రీంకోర్టులో వ్యాజ్యం దాఖలు

ప్రయాగ్‌రాజ్‌లో జరుగుతున్న మహా కుంభమేళాలో తెల్లవారుజామున తొక్కిసలాట చోటుచేసుకున్న విషయం తెలిసిందే. మౌని అమావాస్య సందర్భంగా కోట్లాది మంది భక్తులు ఒకేసారి తరలిరావడంతో సంగం ఘాట్ వద్ద చోటుచేసుకున్న తొక్కిసలాటలో 30 మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ దుర్ఘటనపై యూపీలోని యోగి ఆదిత్యనాథ్ ప్రభుత్వం బాధ్యత వహించాలంటూ తాజాగా దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు అయింది. విశాల్ తివారీ అనే న్యాయవాది ఈ వ్యాజ్యాన్ని వేయడం జరిగింది. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా రాష్ట్రాలకు స్పష్టమైన, విధాన పరమైన మార్గదర్శకాలు ఇవ్వాలని పిటిషన్‌లో పేర్కొన్నారు. భక్తుల భద్రత ప్రమాదంలో పడకుండా నివారించేలా వీఐపీల కదలికలను ఆపాలని అందులో కోరారు. కాగా, ఈ పిటిషన్ నేపథ్యంలో తొక్కిసలాట ఘటనపై ఉత్తరప్రదేశ్ సర్కార్ స్టేటస్ రిపోర్ట్‌ను ఇవ్వాల్సి ఉంటుంది. ఇక 45 రోజుల పాటు జరగనున్న మహా కుంభమేళాలో నిన్నటి వరకే 27 కోట్ల మంది పవిత్ర స్నానాలు ఆచరించినట్లు యోగి సర్కార్ వెల్లడించింది. ఈ నెల 13న ప్రారంభమైన ఈ కుంభమేళా ఫిబ్రవరి 26 వరకు జరగనుంది. సుమారు 40కోట్ల మంది వరకు భక్తులు తరలి వస్తారని అధికారులు అంచనా వేస్తున్నారు.

# కుంభమేళాల్లో తొక్కిసలాటలు.. స్వాతంత్ర్యం వచ్చాక ఎన్ని జరిగాయంటే?



ప్రయాగ్‌రాజ్‌లో జరిగే కుంభమేళాకు మరో ప్రత్యేకత కూడా ఉంటుంది. ఇక్కడ పవిత్ర నదులు గంగ, యమునతో పాటు అంతర్వాహిణిగా సరస్వతి కలుస్తుందని భక్తులు విశ్వసిస్తారు. మూడు నదులు కలిసే ప్రాంతాన్ని త్రివేణి సంగమంగా చెబుతూ..

**సాధారణ రోజుల్లోనే పెద్ద సంఖ్యలో..**

జనం రద్దీ పెరిగి నియంత్రణ కోల్పోతే జరిగే దారుణమే తొక్కిసలాట. చిన్న తోపులాటగా మొదలై ఒకరిపై ఒకరు పడి కాళ్ల కింద నలిగి ప్రాణాలు కోల్పోతున్న ఉదంతాలు చరిత్రలో ఎన్నో నమోదయ్యాయి. వాటిలో ఆధ్యాత్మక యాత్రల్లో ఈ తరహా దుర్ఘటనలు ఎక్కువగా చోటుచేసుకుంటున్నాయి. భారతదేశంలో అత్యధిక సంఖ్యలో ప్రజలు ఒకచోట గుమికూడే వేడుకలు అనేకం ఉన్నాయి. వాటిలో కుంభమేళాలు, నదుల పుష్కరాలు, పర్వదినాల్లో పుణ్యస్నానాలు, పుణ్య తిథుల్లో ఆలయ దర్శనాలు ఈ తరహా తొక్కిసలాట మరణాలకు కారణమవుతున్నాయి. భక్త జనం రద్దీని దృష్టిలో పెట్టుకుని ఎన్ని జాగ్రత్తలు తీసుకున్నా, ఎన్ని ఏర్పాట్లు చేసినా.. ఒక్కోసారి అదుపుచేయలేని పరిస్థితి ఏర్పడుతుంది. ఇప్పుడు ఉత్తర్‌ప్రదేశ్ ప్రయాగ్‌రాజ్ (అలహాబాద్)లో చోటుచేసుకున్న తొక్కిసలాట ఘటన కూడా అలాంటిదే. సాధారణంగా ప్రతి 12 ఏళ్లకు ఒకసారి కుంభమేళా జరుగుతుంది.

అయితే 12వ కుంభమేళా (144 ఏళ్లకు ఒకసారి)ను మహా కుంభమేళాగా వ్యవహరిస్తుంటారు. ప్రయాగ్‌రాజ్‌లో జరిగే కుంభమేళాకు మరో ప్రత్యేకత కూడా ఉంటుంది. ఇక్కడ పవిత్ర నదులు గంగ, యమునతో పాటు అంతర్వాహిణిగా సరస్వతి కలుస్తుందని భక్తులు విశ్వసిస్తారు. మూడు నదులు కలిసే ప్రాంతాన్ని త్రివేణి సంగమంగా చెబుతూ.. సాధారణ రోజుల్లోనే పెద్ద సంఖ్యలో భక్తులు పుణ్యస్నానాలు చేస్తుంటారు. అలాంటిది మహాకుంభమేళాలో భాగంగా వచ్చిన మౌని అమావాస్య మరింత రద్దీకి కారణమైంది. ఈ ఒక్క రోజే దాదాపు 10 కోట్ల మంది భక్తులు ప్రయాగ్‌రాజ్ చేరుకుంటారని ప్రభుత్వం అంచనా వేసింది. అంటే రెండు తెలుగు రాష్ట్రాల జనాభా అంతా ఒకే చోట చేరితే ఎలా ఉంటుందో.. ఈ ఒక్క రోజు ప్రయాగ్‌రాజ్‌ను చూస్తే అలా ఉంటుంది. ఈ రద్దీని దృష్టిలో పెట్టుకుని చేసిన ఏర్పాట్ల సంగతెలా ఉన్నా.. భక్తుల్లోచాలా మంది త్రివేణి సంగమం దగ్గరే స్నానం చేయాలని ప్రయత్నించారు. అదే వారి పాలిట శాపంగా మారింది. నియంత్రించలేని స్థాయిలో రద్దీ పెరిగి, అదుపుతప్పి తొక్కిసలాట చోటుచేసుకుంది. పదుల సంఖ్యలో భక్తులు ప్రాణాలు కోల్పోగా, వందల సంఖ్యలో గాయపడ్డారు. చరిత్ర పేజీల్లోకి తొంగిచూస్తే.. కుంభమేళాల్లో ఇలాంటి తొక్కిసలాట మరణాలు పలుమార్లు నమోదయ్యాయి.

**1954 :** బ్రిటీష్ వలసపాలకుల నుంచి విముక్తి పొంది స్వతంత్ర భారత్ ఆవిర్భించిన తర్వాత తొలిసారిగా 1954లో కుంభమేళా జరిగింది. నాటి అలహాబాద్ (ప్రయాగ్‌రాజ్)లో నిర్వహించిన ఈ కుంభమేళాలో 1954 ఫిబ్రవరి 3న మౌని అమావాస్య వచ్చింది. ఆ పుణ్యతిథిన పవిత్ర నదీస్నానాల కోసం భక్తులు పోటెత్తడంతో సుమారు 800 మంది భక్తులు ప్రాణాలు కోల్పోయారు. వారిలో తొక్కిసలాటలో నలిగిపోయి కొందరు చనిపోగా.. తొక్కిసలాట కారణంగా నదిలో పడిపోయి నీట మునిగి అనేకమంది మహిళలు, చిన్నారులు ప్రాణాలు కోల్పోయారు.

**1986 :** కుంభమేళా విషాదాల్లో రెండోది హరిద్వార్‌లో సంభవించింది. కుంభమేళాలో జరిగిన తొక్కిసలాటలో కనీసం 200 మంది ప్రాణాలు కోల్పోయారు. అప్పటి ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి వీర్ బహదూర్ సింగ్, వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రులు, పార్లమెంటు సభ్యులతో కలిసి హరిద్వార్‌కు వచ్చినప్పుడు గందరగోళం నెలకొంది. భద్రతా సిబ్బంది సామాన్య ప్రజలను నది ఒడ్డుకు రాకుండా నిరోధించడంతో, జనసమూహం ఆందోళన చెంది అదుపు తప్పింది. దీని ఫలితంగా ఘోరమైన తొక్కిసలాట జరిగింది.


**2003 :** 2003లో, మహారాష్ట్రలోని నాసిక్‌లో కుంభమేళా సందర్భంగా గోదావరి నది వద్ద పవిత్ర స్నానమాచరించడానికి వేలాది మంది యాత్రికులు గుమిగూడినప్పుడు జరిగిన తొక్కిసలాటలో డజన్ల కొద్దీ మంది మరణించారు. ఈ తొక్కిసలాటలో మహిళలు సహా కనీసం 39 మంది మరణించారు. మరో 100 మందికి పైగా గాయపడ్డారు.

**2013 :** సరిగ్గా 12 ఏళ్ల క్రితం ఉత్తర్‌ప్రదేశ్‌లోని నాటి అలహాబాద్‌లో తొక్కిసలాట చోటుచేసుకుంది.

2013 ఫిబ్రవరి 10న కుంభమేళా సందర్భంగా అలహాబాద్ రైల్వే స్టేషన్‌లో యాత్రికుల రద్దీ కారణంగా ఒక ఫుట్‌ఓవర్ బ్రిడ్జి కూలిపోవడంతో తొక్కిసలాట జరిగింది. ఈ విషాదంలో 42 మంది మరణించగా, 45 మంది గాయపడ్డారు.

**2025 :** ప్రయాగ్‌రాజ్ (అలాహాబాద్)లో జరుగుతున్న మహాకుంభమేళాలో మౌని అమావాస్య సందర్భంగా కోట్ల సంఖ్యలో భక్తులు త్రివేణి సంగమంవైపు తరలిరావడంతో తొక్కిసలాట ఏర్పడింది. పదుల సంఖ్యలో మరణాలు సంభవించగా, వందల సంఖ్యలో భక్తులు గాయపడి ఆస్పత్రి పాలయ్యారు.

# 1912కు కాల్ చేయండి



వినియోగదారులకు మరింత మెరుగైన సేవలందించే ఉద్దేశంతో గ్రేటర్ హైదరాబాద్ నగరానికే పరిమితమైన టోల్ ఫ్రీ నంబర్ 1912ను గ్రామీణ ప్రాంతాలకు కూడా విస్తరిస్తున్నామని టీజీఎస్‌పీడీసీఎల్ సీఎండీ ముషారఫ్ ఫరూఖి తెలిపారు. విద్యుత్ సరఫరాలో అంతరాయం గానీ, ఏదైనా విద్యుత్ అత్యవసర పరిస్థితి కానీ ఎదురైనప్పుడు ఈ నంబర్‌లో సంప్రదించాలని వినియోగదారులకు ఆయన సూచించారు.

మునుపెన్నడూ లేనంతగా ఈ జనవరి నెలలో దక్షిణ డిస్కంలో విద్యుత్ డిమాండ్ 9500 మెగావాట్లకు చేరిందని, ఒక్క గ్రేటర్‌లోనే 4800 మెగావాట్లకు చేరడంతో అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. వేసవి కాలంలో ఈ డిమాండ్ విపరీతంగా పెరిగే అవకాశం ఉన్నందున ముందస్తు ప్రణాళికతో పనులు చేపట్టామని, సిబ్బంది కూడా వినియోగదారుల సమస్యలపై సకాలంలో స్పందించి వాటికి పరిష్కారం చూపాలని ముషారఫ్ ఫరూఖి తెలిపారు.

# బడ్జెట్‌లో సొంతింటి కల నెరవేరుతుందా..?

# రియల్ ఎస్టేట్ రంగానికి బూస్టర్ డోస్ వస్తుందా?



రియల్ ఎస్టేట్ రంగం వృద్ధిని పెంచేందుకు ప్రభుత్వం ఆదాయపు పన్ను చట్టంలో కూడా సడలింపు ఇవ్వాలని క్రెస్ట్ వెంచర్స్ లిమిటెడ్ వైస్ ప్రెసిడెంట్ జైష్ చోరారియా కోరారు. గృహ రుణ వడ్డీపై రూ.2 లక్షల పన్ను మినహాయింపు పరిమితి ఏళ్ల తరబడి మారలేదు. అయితే మార్కెట్‌లో వడ్డీ రేట్లు, ఇళ్ల ధరలు రెండూ పెరిగాయి. **దీంతో దేశంలో..**

మధ్యతరగతి వర్గాల సొంతింటి కలను నెరవేర్చుకోవడం ఇప్పుడు అసాధ్యంగా మారింది. ప్రధాన నగరాలే కాదు ద్వితీయ, తృతీయ శ్రేణి నగరాల్లోనూ ఫ్లాట్ ధర ఇప్పుడు రూ.40 లక్షలకు పై మాటే.. ప్రస్తుతం మార్కెట్ దృష్టి విలాసవంతమైన అపార్ట్‌మెంట్‌లపై ఉంది. అటువంటి పరిస్థితిలో సరసమైన గృహాలు ఇప్పుడు దేశానికి అవసరంగా మారాయి. అటువంటి పరిస్థితిలో ప్రభుత్వం బడ్జెట్‌లో దీని కోసం ఏదైనా కేటాయింపులు చేయబోతోందా? ప్రభుత్వం నుండి రియల్ ఎస్టేట్ రంగం ఎలాంటి అంచనాలను కలిగి ఉంది?

ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఫిబ్రవరి 1న దేశ బడ్జెట్‌ను ప్రవేశపెట్టనున్నారు. గత ఏడాది జూలైలో ప్రభుత్వం దేశం పూర్తి బడ్జెట్‌ను సమర్పించినప్పుడు మధ్యతరగతి వారికి ఇళ్ళు కొనుగోలు చేయడం సులభతరం చేయడం గురించి మాట్లాడారు. ఈసారి బడ్జెట్‌లో ప్రభుత్వం దీనిపై పకడ్బందీగా పని చేయవచ్చు. రియల్ ఎస్టేట్ రంగానికి పరిశ్రమ హోదా ఇవ్వాలనే అతిపెద్ద డిమాండ్‌పై కూడా ప్రభుత్వం దృష్టి పెట్టవచ్చు.

**ప్రభుత్వం సబ్సిడీ పథకాన్ని తీసుకొచ్చింది:**

దేశంలో గత కొన్ని సంవత్సరాలుగా భూమి, నిర్మాణ సామగ్రి ధర వేగంగా పెరిగింది. దీని ప్రభావంతో ఇళ్ల ధరలు పెరగడంతోపాటు కొనుగోలుదారులు తగ్గుముఖం పట్టారు. ఇలాంటి పరిస్థితుల్లో ప్రభుత్వం గృహ కొనుగోలును అందుబాటులోకి తీసుకురావడంపై దృష్టి సారించాలని రియల్ ఎస్టేట్ రంగం కోరుతోంది. ఇది మాత్రమే కాదు, వన్ గ్రూప్ డైరెక్టర్ ఉదిత్ జైన్ మాట్లాడుతూ, గృహ కొనుగోలుదారుల కోసం క్రెడిట్ లింక్డ్ సబ్సిడీ పథకాన్ని తీసుకురావడాన్ని ప్రభుత్వం పరిగణించాలని, తద్వారా ప్రజలు సులభంగా చౌక ధరలకు ఇళ్లను కొనుగోలు చేయవచ్చు.

రియల్ ఎస్టేట్ రంగం వృద్ధిని పెంచేందుకు ప్రభుత్వం ఆదాయపు పన్ను చట్టంలో కూడా సడలింపు ఇవ్వాలని క్రెస్ట్ వెంచర్స్ లిమిటెడ్ వైస్ ప్రెసిడెంట్ జైష్ చోరారియా అన్నారు. గృహ రుణ వడ్డీపై రూ.2 లక్షల పన్ను మినహాయింపు పరిమితి ఏళ్ల తరబడి మారలేదు. అయితే మార్కెట్‌లో వడ్డీ రేట్లు, ఇళ్ల ధరలు రెండూ పెరిగాయి. దీంతో దేశంలో డిమాండ్ తగ్గుతోంది. ప్రభుత్వం ఈ పరిమితిని రూ.5 లక్షలకు పెంచవచ్చు.

రియల్ ఎస్టేట్ కంపెనీ అసోటెక్ గ్రూప్ ఛైర్మన్ సంజీవ్ శ్రీవాస్తవ మాట్లాడుతూ.. దేశంలో సరసమైన గృహాల అవసరం చాలా ఉందని అభిప్రాయపడ్డారు. గత కొన్నేళ్లుగా ఈ విభాగంలో ఇళ్ల సంఖ్య వేగంగా తగ్గింది. దీని కారణంగా తక్కువ ఆదాయ సమూహం ఇళు కొనుగోలు చేయడం లేదా రియల్ ఎస్టేట్‌లో పెట్టుబడులు పెట్టడం నుండి వైదొలిగింది. అటువంటి పరిస్థితిలో ప్రభుత్వం క్రెడిట్ లింక్డ్ సబ్సిడీ పథకాన్ని ప్రవేశపెట్టవచ్చు.

**బడ్జెట్‌లో మార్పులు ఉండవచ్చా?**

రియల్ ఎస్టేట్ రంగంలో డిమాండ్‌ను పెంచేందుకు ప్రభుత్వం జిఎస్‌టిని తగ్గించేందుకు చర్యలు తీసుకోవచ్చు. అదే సమయంలో సరసమైన గృహాలను ప్రోత్సహించడానికి ఇది పరిశ్రమకు కొంత ఉపశమనాన్ని అందిస్తుంది. ఇదొక్కటే కాదు, ప్రభుత్వం మళ్లీ ప్రధానమంత్రి గృహనిర్మాణ పథకాన్ని కూడా విస్తరించవచ్చు.

# తెలంగాణలో పద్మ అవార్డుల పంచాయితీ..!

కనబడ్డారా? అని ప్రశ్నించారు. గద్దర్‌లోని తెలంగాణ ఉద్యమకారుడు, దళిత ప్రజా ఉద్యమకారుడు కనిపించలేదా? అని నిలదీశారు. గద్దర్‌పై బండి సంజయ్ వ్యాఖ్యలు వ్యక్తిగతమా.. పార్టీ విధానమా? చెప్పాలని డిమాండ్ చేశారు అద్దంకి.

అయితే.. కాంగ్రెస్ నేతల వ్యాఖ్యలకు కౌంటర్ ఇచ్చారు బండి సంజయ్. భావజాలం వేరు మావోయిస్టుగా చేయడం వేరన్న బండి.. మావోయిస్టులతో ఈటలకు సంబంధం లేదని చెప్పారు. ప్రభుత్వం ఇస్తామంటున్న గద్దర్ అవార్డులను బీజేపీ వాళ్లు తీసుకోరని స్పష్టం చేశారు.

**కేఏ పాల్ కీలక వ్యాఖ్యలు..**

అటు ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కేఏ పాల్ కూడా పద్మ అవార్డులపై సంచలన వ్యాఖ్యలు చేశారు. బీజేపీతో సత్సంబంధాలు ఉన్న వారికే కేంద్ర ప్రభుత్వం అవార్డులు ఇచ్చిందన్నారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం చిరంజీవికి ఇస్తే, ఇప్పుడు బీజేపీ బాలకృష్ణకి ఇచ్చిందని విమర్శించారు కేఏ పాల్..

**గద్దర్‌పై బీజేపీ నేత విష్ణువర్ధన్ సంచలన వ్యాఖ్యలు ...**

గద్దర్‌కు, ఎల్టీటీఈకి పెద్దతేడా లేదంటూ బీజేపీ నేత విష్ణువర్ధన్‌రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. అనేక మంది ప్రాణాలు తీసిన నరహంతకుడు గద్దర్.. ఆయనపై అనేక కేసులు ఉన్నాయన్నారు. భారత ప్రజాస్వామ్య విధానాలకు గద్దర్ వ్యతిరేకి.. నిషేధిత మావోయిస్టు సంస్థలో ఉన్న గద్దర్‌కు.. అవార్డు ఎలా ఇవ్వమంటారు? ఎల్టీటీఈకి కూడా పద్మ అవార్డులు ఇవ్వాలని రేవంత్ అంటారా? అంటూ విష్ణువర్ధన్‌రెడ్డి ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న పలు విధానాలపై ఇప్పటికే మండిపడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం.. లేటెస్ట్‌గా యూజీసీ, పద్మ అవార్డుల అంశంలోనూ మోదీ సర్కారు తీరును తప్పుబడుతోంది. ఈ క్రమంలో బీజేపీ, కాంగ్రెస్ నేతల మధ్య మాటల యుద్ధం నడుస్తోంది. మరి ఈ వ్యవహారం ఎంతవరకూ వెళ్తుందో చూడాలి.

# త్వరలోనే ఎమ్మెల్సీ స్థానాలపై నిర్ణయం తీసుకుంటాం: పీసీసీ చీఫ్

ఎన్నికలకు షెడ్యూల్ విడుదల చేసింది కేంద్ర ఎన్నికల సంఘం. ఈ ఎన్నికలకు ఫిబ్రవరి 3న నోటిఫికేషన్ విడుదల కానుంది. ఫిబ్రవరి పది వరకు నామినేషన్ల దాఖలుకు గడువు ఉండగా, ఫిబ్రవరి 11న నామినేషన్ల పరిశీలన, నామినేషన్ల ఉపసంహరణకు 13 వరకు గడువు ఉంటుందని ఎన్నికల సంఘం పేర్కొంది. ఫిబ్రవరి 27న ఉదయం ఎనిమిది గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు పోలింగ్ జరుగుతుంది. అనంతరం మార్చి 3న ఓట్ల లెక్కింపు చేపట్టనున్నట్లు పేర్కొంది. ఎన్నిక ప్రక్రియను మార్చి 8 వరకు పూర్తి చేయాలని ఎన్నికల సంఘం స్పష్టం చేసింది.

# హైదరాబాద్‌ను పట్టించుకోని ప్రభుత్వ వైఖరిని ప్రశ్నిస్తే అరెస్ట్ చేస్తారా?: కేటీఆర్

జీహెచ్ఎంసీ కార్యాలయం వద్ద బీఆర్ఎస్ కార్పొరేటర్ల అరెస్ట్‌పై ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రంగా స్పందించారు. పాలకమండలి సమావేశంలో హైదరాబాద్ నగరాన్ని పట్టించుకోని కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరిని ప్రశ్నించినందుకు కార్పొరేటర్లను అరెస్ట్ చేయడం దుర్మార్గమన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక హైదరాబాద్ నగరానికి నిధులు ఇవ్వడం లేదని, కోటి మంది నగర ప్రజల తరఫున ప్రశ్నిస్తే బయటకు గెంటేస్తారా? అని నిలదీశారు.

గత సంవత్సరం కేటాయించిన బడ్జెట్ నిధులను కనీసం ఖర్చు చేయకుండా, మరోసారి అవే కాగితాలపై అంకెలు మార్చి గొప్పలు చెప్పుకునే కాంగ్రెస్ మోసాన్ని అడ్డుకున్నందుకు తమ కార్పొరేటర్ల గొంతును నొక్కుతారా? అని ఆగ్రహం వ్యక్తం చేశారు. పారిశుద్ధ్యం, తాగునీరు, విద్యుత్ సరఫరా వంటి కనీస ప్రజా సౌకర్యాలను కూడా సరిగ్గా నిర్వహించలేని జీహెచ్ఎంసీ అసమర్థ తీరును ప్రశ్నిస్తే ఈ ప్రభుత్వం జీర్ణించుకోలేకపోతోందన్నారు.

హైదరాబాద్ నగర ప్రజల సమగ్ర అభివృద్ధి కోసం గత ప్రభుత్వం ప్రారంభించిన అన్ని అభివృద్ధి కార్యక్రమాలను వెంటనే పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. అప్పటివరకు ఈ రాష్ట్ర ప్రభుత్వాన్ని, పురపాలక శాఖకు బాధ్యత వహిస్తున్న ముఖ్యమంత్రిని నిలదీస్తూనే ఉంటామన్నారు. అరెస్ట్ చేసిన కార్పొరేటర్లను, పార్టీ నేతలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఇచ్చిన హామీలను అమలు చేయకుండా, అరెస్టుల పేరుతో ప్రజాప్రతినిధులను అణగదొక్కాలని చూస్తే, ప్రజాక్షేత్రంలో గుణపాఠం తప్పదని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

# హెచ్ఎంసీ సమావేశంలో గందరగోళం... బీఆర్ఎస్ కార్పొరేటర్ల అరెస్ట్

**హైదరాబాద్:** జీహెచ్ఎంసీ సర్వసభ్య సమావేశంలో గందరగోళం చోటు చేసుకుంది. ఈరోజు బడ్జెట్ ఆమోదం అనంతరం ప్రజా సమస్యలపై చర్చించాలని బీఆర్ఎస్ పట్టుబట్టడంతో సభలో వాగ్వాదం చోటు చేసుకుంది. ఈ క్రమంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ కార్పొరేటర్ల మధ్య వాగ్వాదం జరిగి తోపులాటకు దారితీసింది. మేయర్ గద్వాల విజయలక్ష్మి సమక్షంలోనే కార్పొరేటర్లు పరస్పరం తోసుకున్నారు. ఈ క్రమంలో బీఆర్ఎస్‌కు చెందిన నలుగురు కార్పొరేటర్లను మార్షల్స్ బయటకు తీసుకెళ్ళారు. అనంతరం వారిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.దీంతో ఆగ్రహించిన బీఆర్ఎస్ కార్పొరేటర్లు మేయర్ పోడియాన్ని చుట్టుముట్టి, క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. అదుపులోకి తీసుకున్న తమ కార్పొరేటర్లను తిరిగి సభకు తీసుకువచ్చాకే సభను కొనసాగించాలని నినాదాలు చేశారు. మరోవైపు, బీఆర్ఎస్ సభ్యులు మేయర్ పైకి పేపర్లు విసిరారని, అందుకు వారు క్షమాపణ చెప్పాలని కాంగ్రెస్ కార్పొరేటర్లు డిమాండ్ చేశారు. ప్రశ్నోత్తరాల అనంతరం ప్రజా సమస్యలపై చర్చించాలని కాంగ్రెస్ కార్పొరేటర్లు కోరారు. ఈ పరిణామాల నేపథ్యంలో సభలో గందరగోళం ఏర్పడింది. ఈ క్రమంలో మేయర్ బీఆర్ఎస్ కార్పొరేటర్లను సస్పెండ్ చేశారు. వారిని మార్షల్స్ సభ నుంచి బయటకు పంపించగా, వారు జీహెచ్ఎంసీ కార్యాలయం వద్ద బైఠాయించి నిరసన తెలిపారు. అనంతరం పోలీసులు వారిని అరెస్ట్ చేశారు.

# ఊబకాయంపై యుద్ధం..

దృష్టిపెట్టాలి. ప్రతిరోజూ కొంత సమయం వ్యాయామం కోసం కేటాయించాలి. అలాగే సమతుల్యమైన పౌష్టికాహారం తీసుకోవడం కూడా ఆరోగ్యానికి ఎంతో ముఖ్యం. అలాగే మనం తీసుకునే ఆహారంలో చెడు కొలెస్ట్రాల్, నూనె కంటెంట్ తక్కువ ఉండేలా చూసుకోవాలని ప్రధాని అన్నారు. ప్రతీ నెలా రెండు లీటర్ల వంట నూనెను వాడుతున్నట్లయితే.. అందులో 10 శాతం మేరకు తగ్గించండి.. తద్వారా ఊబకాయాన్ని నివారించే మార్గాన్ని మీరే కనుగొనవచ్చు. ఇలాంటి చిన్నా చితకా హోం రెమిడీస్ ద్వారా మీ శరీరంలో పెద్ద మార్పును తీసుకురావచ్చు. ఆరోగ్యకరమైన శరీరం మాత్రమే ఆరోగ్యకరమైన మనస్సును, ఆరోగ్యకరమైన దేశాన్ని సృష్టించగలదు. రాష్ట్ర ప్రభుత్వాలు, పాఠశాలలు, కార్యాలయాలు, రాజకీయ నాయకులు దీని గురించి అవగాహన కల్పించాలి. సరైన పోషకాహారం గురించి ప్రజల్లో అవగాహన తీసుకురావాలి. మనమందరం కలిసికట్టుగా 'ఫిట్ ఇండియా'ని నిర్మిద్దామంటూ ప్రధాని మోదీ ఉద్ఘాటించారు.

# తెలంగాణ సచివాలయంలో బయటపడిన భద్రతా లోపం

తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో నకిలీ ఉద్యోగులు దర్జాగా తిరగడం కలకలం రేపింది. ఫేక్ ఐడీ కార్డు మెడలో వేసుకుని అన్ని సెక్షన్లు తిరుగుతూ హల్చల్ చేస్తున్న ఇద్దరు వ్యక్తులను భద్రతా సిబ్బంది అదుపులోకి తీసుకుని ప్రశ్నిస్తున్నారు. ఉన్నతాధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. సెక్రటేరియట్‌లో ఇటీవల నకిలీ ఉద్యోగులు తిరుగుతున్నారని భద్రతా సిబ్బందిని అప్రమత్తం చేశామన్నారు. దీంతో నిఘా పెట్టిన ఇంటెలిజెన్స్ శాఖ.. మంగళవారం ఇద్దరు నకిలీ ఉద్యోగులను అదుపులోకి తీసుకుంది. ఖమ్మం జిల్లాకు చెందిన భాస్కర్ రావు, డ్రైవర్ రవి ఫేక్ ఐడీ కార్డులు తయారుచేసి సెక్రటేరియట్‌లో దందా చేస్తున్నారు. సెక్షన్ ఆఫీసుల్లో తిరుగుతూ అక్కడికి వచ్చిన వారిని మాటల్లో పెట్టి వివరాలు రాబడుతున్నారు. వారి పని పూర్తిచేయిస్తామని నమ్మించి డబ్బులు వసూలు చేస్తున్నారు. నకిలీ ఉద్యోగుల సమాచారంతో అప్రమత్తమైన సచివాలయ భద్రతా సిబ్బంది, ఇంటెలిజెన్స్ శాఖ అధికారులు నిఘా పెట్టారు. ఎస్పీఎఫ్ ఇంటెలిజెన్స్ ఏఎస్ఐ యూసుఫ్, హెడ్ కానిస్టేబుల్ ఆంజనేయులు చాకచాక్యంగా వ్యవహరించి నకిలీ ఉద్యోగులు ఇద్దరినీ రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ఇద్దరినీ సైఫాబాద్ పోలీసులకు అప్పగించారు. రెవెన్యూ శాఖ జూనియర్ అసిస్టెంట్‌గా చలామణి అవుతున్న భాస్కర్ రావుతో పాటు డ్రైవర్ రవిని పోలీసులు విచారిస్తున్నారు.

## పి ఆర్ టి యు నాగలిగిద్ద ఆధ్వర్యంలో డైరీ ఆవిష్కరణ



**సత్యమేవజయతే నాగల్ గిద్ద** పిఆర్టియు టీఎస్ నాగల్గిద్ద శాఖ ఆధ్వర్యంలో తహసీల్దార్ శ్రీ శివరామకృష్ణకి పిఆర్టియు టిఎస్ డైరీ అందజేత నేడు తహసీల్దార్ ఆఫీసు లో నాగాల్గిద్ధ తహసీల్దార్ శివరామకృష్ణ కి పిఆర్టియు టిఎస్ మండల అధ్యక్షులు శేరీకర్ రమేష్ ఆధ్వర్యంలో పిఆర్టియు టిఎస్ 2025 నూతన సంవత్సర డైరీ అందజేయనైనది ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి నాగ్ నాథ్ జిల్లా అసోసియేట్ ప్రెసిడెంట్ శివరాజ్ జిల్లా ఉపాధ్యక్షులు శేరి విజేందర్ రెడ్డి కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు శంకర్ ఉపాధ్యాయులు రాఘవేందర్ శివశంకర్ సంతోష్ పాల్గొన్నారు.

## జాతీయ రోడ్డు మాసోత్సవాల్లో పాల్గొన్న ఖేడ్ ఎమ్మెల్యే



**సత్యమేవజయతే నారాయణఖేడ్** నారాయణఖేడ్ మున్సిపల్ పట్టణం లోని మంగళ్ పెట్ లో గల బస్ డిపో లో ఈరోజు జాతీయ రోడ్డు మాసోత్సవాల్లో పాల్గొన్న నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవ రెడ్డిఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆర్టీసీ కార్మికులకు మా ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటామని తెలపడం జరిగింది మరియు ఆర్టీసీ లో పనిచేసే డ్రైవర్లు బస్సులను జాగ్రత్తగా నడపాలన్నారు,ప్రజలు కూడా ఆర్టీసీ కార్మికులకు సహకరించాలన్నారు ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణం ప్రజలకు సురక్షితంగా సౌకర్యవంతంగా ఉంటుందని ఎమ్మెల్యే తెలిపారు

ఈ కార్యక్రమంలో వారితో పాటు మున్సిపల్ తాజా మాజీ వైస్ చైర్మన్ దారం శంకర్ సెట్,రమేష్ చౌహాన్,డిపో మేనేజర్, ఆర్టీసీ సిబ్బంది, కండక్టర్లు, డ్రైవర్లు,తదితరులు పాల్గొన్నారు

## జనవరి 31, 1930 - భారతదేశ చరిత్రలో ఒక ముఖ్యమైన రోజు




ఈ రోజున మహాత్మా గాంధీ గారు బ్రిటిష్ ప్రభుత్వానికి 11 ముఖ్యమైన డిమాండ్లను సమర్పించారు. ఈ డిమాండ్లు నెరవేరకపోతే ఉప్పు సత్యాగ్రహం (సాల్ట్ సత్యగ్రహ) ప్రారంభిస్తామని హెచ్చరించారు.

ఎందుకు 11 డిమాండ్లు?

గాంధీ గారు స్వరాజ్యం (స్వాతంత్ర్యం) కోసం న్యాయమైన డిమాండ్లను ముందుకు తెచ్చారు. వాటిలో కొన్ని:

1. ఉప్పుపై నిషేధం ఎత్తివేయాలి %-% ప్రజలకు ఉచితంగా ఉప్పు తయారు చేసుకునే హక్కు ఇవ్వాలి.
2. మద్యం, డ్రగ్స్, విదేశీ వస్త్రాలపై నిర్బంధం విధించాలి %-% స్వదేశీ ఉద్యమాన్ని బలపరిచేందుకు.
3. గోధుమల ఎగుమతిపై బ్రిటిష్ నియంత్రణను తొలగించాలి %-% రైతుల అభివృద్ధికి.
4. టెక్స్టైల్ పరిశ్రమను స్థానికంగా ప్రోత్సహించాలి %-% విదేశీ వస్త్రాలపై ఆధారపడకుండా ఉండటానికి.
5. రెవిన్యూ పన్నులను తగ్గించాలి %-% రైతుల భారం తగ్గించడానికి.

ఫలితంగా ఏమైంది?బ్రిటిష్ ప్రభుత్వం ఈ డిమాండ్లను అంగీకరించలేదు.దీంతో మార్చి 12, 1930 న గాంధీ గారు డాండీ ఉప్పు సత్యాగ్రహాన్ని ప్రారంభించారు.ఇది భారత స్వాతంత్ర్య ఉద్యమంలో కీలక ఘట్టంగా మారింది.ఈ రోజు భారత స్వాతంత్ర్య పోరాట చరిత్రలో గాంధీ గారి ధైర్యసాహసాలకు చిహ్నంగా నిలిచింది.


**రైటర్ భవాని**

## బోరంచ ఆలయ కమిటీ చైర్మన్ మాజీ ఎమ్మెల్యే పరామర్శ



**సత్య మేవ జయతే బిమనూర్ నారాయణ ఖేడ్** మనూర్ మండలం బోరంచ గ్రామానికి చెందిన పోచమ్మ తల్లి ఆలయ కమిటీ చైర్మన్ శమ్మయ్య అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొంది ఇంటికి వచ్చిన విషయం తెలుసుకొని వారిని పరామర్శించి ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకున్న లిగౌరవ నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి లివారితోపాటు మండల పార్టీ అధ్యక్షులు విఠల్ రావు పటేల్, మాజీ సర్పంచ్ పండరి ఉప సర్పంచ్ సునీల్, అశోక్,ఆంజనేయులు, రజాక్,ప్రభాకర్, తరుణ్, నరసింహులు యాదవ్, ప్రశాంత్ సాగర్ తదితరులు ఉన్నారు.

## ఈ అసమర్థ ప్రభుత్వం కళ్లు తెరవాలని మహాత్ముడికి విన్నవించుకున్న ఖేడ్ మాజీ శాసనసభ్యులు





**సత్యమేవజయతే నారాయణఖేడ్**భారత జాతి పిత మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా నారాయణఖేడ్ పట్టణంలోని మహాత్మా గాంధీ విగ్రహానికి పూల మాల వేసి నివాళులు అర్పించిన మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి మరియు గులాబీ శ్రేణులు. అనంతరం తెలంగాణా రాష్టంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఈ రోజుకి 420 రోజులు పూర్తి అయినా ఇచ్చిన 420 హామీలలో విఫలం అయినా చేతగాని కాంగ్రెస్ ప్రభుత్వానికి సద్బుద్ధి ఇవ్వాలని మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ శ్రేణులు మహాత్మా గాంధీ విగ్రహానికి వినతిపత్రం ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పరమేష్, రామ్ సింగ్, విట్టల్ రావు పటేల్, మాజీ ఎంపీపీ జంగం శ్రీనివాస్, మాజీ మున్సిపల్ చైర్మన్ నజీబ్, కౌన్సిలర్ అభిషేక్ శెట్కర్, ముజమ్మిల్,కో ఆప్షన్ సభ్యులు లాయక్, ఉబెద్, గోపాల్, మాజీ మండల మాజీ కో ఆప్షన్ సభ్యులు యాదులా,గని, మండల పార్టీ ఉపాధ్యక్షులు నరసింహులు యాదవ్,మాజీ సర్పంచులు వెంకన్న, సంగప్ప,యాకూబ్, శ్యామ్,రాజు నాయక్, రాములు నాయక్, దత్తు, రాజు, సల్మాన్,సిద్దు,గోపి, నాయకులు కోణం అంజయ్య, నారాయణ, నరసింహ గౌడ్, గంగారెడ్డి, శ్రీధర్ పటేల్, మచ్చేందర్, బాలరాజ్ సాగర్, ప్రశాంత్ సాగర్, శంకర్ నాయక్, సర్దార్ నాయక్, శ్రీకాంత్, సాయి యాదవ్, సలీం, సురేష్, మల్లేష్, చింటూ, కర్ణం రాజు, వెంకటేశం తదితరులు ఉన్నారు.

## మహాత్మాగాంధీ వర్ధంతి సందర్బంగా టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి ఘన నివాళులు అర్పించారు...








**సత్యమేవ జయతే -సంగారెడ్డి**జాతిపిత మహాత్మాగాంధీ 77వర్ధంతి పురస్కరించుకొని సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని గంజిమైదాన్ లోని మహాత్ముని విగ్రహానికి కాంగ్రెస్ శ్రేణులతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు..ఈకార్యక్రమంలో టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శులు తోపాజి అనంతకిషన్,, ఆంజనేయులు, ఆత్మకమిటీ చైర్మన్ ప్రభు యూత్ కాంగ్రెస్ కార్యదర్శి కూన సంతోష్, పట్టణ అధ్యక్షులు జార్జ్ కంది మండల అధ్యక్షులు మోతిలాల్ నాయక్ మరియు కాంగ్రెస్ నాయకులు నాగరాజు, ఉదయభాస్కర్, శ్రీనివాస్, కసిని రాజు, మహేష్, శ్రీకాంత్ గౌడ్, కుతుబ్, బబ్బు, అన్వర్ బాబా, బాలు యాదవ్ తదితరులు పాల్గొన్నారు

## సమాచార హక్కు చట్టం సాధన కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా గాంధీజి వర్ధంతి





**సత్యమేవజయతేహైదరాబాద్**హైదరాబాద్ లో సమాచార హక్కు చట్టం సాధన కమిటీ ఆధ్వర్యంలో గురువారం మహాత్మా గాంధీ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. హైదరాబాద్ లోని వనస్థలిపురం లో గల మహాత్మా గాంధీ విగ్రహానికి సమాచార హక్కు చట్టం సాధన కమిటీ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్.చంటి ముదిరాజ్ మరియు రాష్ట్ర అధ్యక్షురాలు సూర స్రవంతి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా డాక్టర్.చంటి ముదిరాజ్ మాట్లాడుతూ జాతిపితగా మహాత్మా గాంధీ చూపించిన అహింసా మార్గంలో ప్రతి ఒక్కరు ముందుకు సాగాలని అన్నారు. దేశాభివృద్ధిలో మహాత్మా గాంధీ సూచనలను అనుసరిస్తూ యువత అడుగులు వేయాలని అన్నారు.సమాచార హక్కు చట్టం సాధన కమిటీ అన్నివేళలా ప్రజలకు సేవ చేసేందుకు ముందుంటుందని డాక్టర్.చంటి ముదిరాజ్ అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లం వెంకటేశం గౌడ్, రాష్ట్ర మహిళా కార్యనిర్వాహక అధ్యక్షురాలు జి.ప్రియా రెడ్డి, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి బత్తుల మహేష్ గౌడ్, రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి అంతటి అజయ్ కుమార్, రంగారెడ్డి జిల్లా సంయుక్త కార్యదర్శి దీపక్ కులకర్ణి తదితరులు పాల్గొన్నారు.

## నామకరణ మహొత్సవంలో పాల్గొన్న మాజీ శాసనసభ్యులు



**సత్యమేవజయతేనారాయణఖేడ్**కంగ్టి మండలం బాన్సువాడ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు జార సురేందర్ రెడ్డి మనుమని నామకరణ మహొత్సవానికి హాజరై చిన్నారిని ఆశీర్వదించిన నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్ రెడ్డి వారితోపాటు తాజా మాజీ జడ్పిటిసి ఆంజనేయులు సెట్, మాజీ మండల పార్టీ అధ్యక్షులు సంతోష్ రావు పటేల్, ఉపాధ్యక్షులు సాయ గౌడ్, మాజీ సర్పంచ్ యాదు నాయకులు మాణిక్ రెడ్డి, ప్రశాంత్ సాగర్ తదితరులు ఉన్నారు.

## నాగోబ జాతరకు పోటెత్తిన జనం



**సత్యమేవ జయతే - ఆదిలాబాద్** ఆదిలాబాద్ : ఆదిలాబాద్ జిల్లా ఇంద్రవెల్లి మండలం కేస్లాపూర్‌లో జరుగుతున్న నాగోబ జాతరకు గురువారం భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. తెలుగు రాష్ట్రాలతో పాటు మహారాష్ట్ర, ఒడిశా, మధ్యప్రదేశ్ రాష్ట్రాల నుంచి గిరిజనులు నాగోబాను దర్శించుకున్నారు. మిశ్రమం వంశానికి చెందిన గిరిజనులు పెద్దదేవునికీ, మహిళలు బాన్ దేవత పూజలు నిర్వహించారు. జాతర ప్రారంభమైన రెండో రోజు భారీగా భక్తులు తరలిరావడంతో అధికారులు ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేశారు. శుక్రవారం జరిగే గిరిజన దర్బార్ కు రాష్ట్ర మంత్రులు సీతక్క, కొండా సురేఖ హాజరుకానున్నట్లు అధికారులు తెలిపారు.

# గద్దర్ జయంతి వేడుకలను విజయవంతం చేయండి



## దళిత ప్రజా సంఘాల విజ్ఞప్తి

**సత్యమేవ జయతే - హైదరాబాద్** హైదరాబాద్ : హైదరాబాద్ రవీంద్రభారతిలో శుక్రవారం ప్రజాయుద్ధనౌక గద్దర్ 77వ జయంతి వేడుకలను విజయవంతం చేయాలని దళిత సంఘాల ప్రతినిధులు విజ్ఞప్తి చేశారు. గురువారం ట్యాంక్ బండ్ అంబేద్కర్ విగ్రహం వద్ద గోడపత్రికను విడుదల చేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ ఆత్మలో ప్రతి ఒక్కరితో గద్దర్ ఉన్నారని వారి అభిప్రాయపడ్డారు . 50 సంవత్సరాలుగా అణగారిన వర్గాల హక్కుల కోసం నిరంతరము పోరాడిన యోధుడని కొనియాడా గద్దరే ఒక ఐకాన్ లెజెండ్రీ అని ఆయనే అందరికీ అవార్డుతో సమానమని లేనిపోని అవార్డు కోసం గద్దర్ ఎన్నడు ఎదురు చూడలేదని వారు చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం తనకు నంది అవార్డు ఇస్తేనే తిరస్కరించిన మహోన్నతమైన వ్యక్తి గద్దరని వారు చెప్పారు కార్యక్రమంలో జాతీయ మల మాల మహానాడు నాయకులు కరణం కిషన్ , డాక్టర్ గడ్డం శ్రీనివాస్ , ఆవుల సుధీర్ , బలవంతరావు , మాతా రమాబాయి సంఘం నాయకులు గుడిమల్ల వినోద్ కుమార్, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు కడారం వినయ్ కుమార్ రాష్ట్ర కోశాధికారి బాపనపల్లి ప్రమోద్ కుమార్, ఆస శ్రవణ్ కుమార్, సీనియర్ జర్నలిస్ట్ లు ఆస శ్రీరాములు , హంసరాజ్ , డెక్క శ్రీనివాస్, శ్రీకాంత్ గౌడ్ లు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ 420 హామీలు ఇచ్చి 420 రోజులు అవుతుంది ఇచ్చిన హామీలు జరగలేదు

## ప్రజల కు అండగా టిఆర్ఎస్ పార్టీ ఉంటుంది 420 హామీలు - 42 రోజులు

**సత్యమేవ జయతే - సిర్పూర్ కాగజ్ నగర్** సిర్పూర్ కాగజ్ నగర్ : 2023 అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి రావడానికి కాంగ్రెస్ పార్టీ ఎన్నో అలవిగాని హామీలను ఇచ్చి తెలంగాణ ప్రజలను మోసం చేసింది.డిక్లరేషన్ల పేరుతో, హామీల పేరుతో, గ్యారంటీల పేరుతో 420 బూటకపు హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చింది. వంద రోజుల్లో ఇచ్చిన హామీలను అమలు చేస్తామని చెప్పి.. 420 రోజులైనా హామీలు అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైంది.ఎన్నికల్లో విజయం సాధించి, అధికారంలోకి వచ్చిన రోజు నుండే హామీలపై రకరకాల సాకులతో కాలం వెళ్లదీస్తూ, కొన్ని పథకాలకు ఏవేవో కొర్రీలు పెట్టి లబ్ధిదారులను తగ్గించే ప్రక్రియ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రారంభించింది. రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి తో పాటు కాంగ్రెస్ నేతలంతా అబద్ధాలు చెప్పి ప్రజలను మోసం చేసే ప్రయత్నం చేస్తున్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదంటూ అబద్ధాలు చెబుతున్నారు. 2021 లోనే మా కెసిఆర్ ప్రభుత్వం ఇచ్చిన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో మీ బట్టి విక్రమార్క గారు పాల్గొన్నారు.

కేసీఆర్ గారు మానవతా దృక్పథంతో ఆలోచించి. ప్రతి నిరుపేదకు రేషన్ కార్డులు రావాలనే ఆలోచనతో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ఉన్న ఆదాయ పరిమితిని సడలించారు.

గ్రామీణంలో 60 వేలు నుంచి 1.50 లక్షలకు,

పట్టణంలో 75 వేలు నుంచి 2.50 లక్షలకు పెంచారు.

మేనిఫెస్టోలో మేము పెట్టక పోయినప్పటికీ రేషన్ కార్డు ద్వారా కుటుంబంలోని ఒక్కో వ్యక్తికి ఇచ్చే బియ్యంను 4కేజీల నుంచి 6కేజీలకు పెంచడం జరిగింది.

కుటుంబానికి 20 కేజీలు ఉన్న పరిమితిని ఎత్తివేసి, ఎంతమంది ఉంటే అంత మందికి ఒక్కొక్కరికి 6 కేజీలు ఇచ్చాము.

2.5 ఎకరాలు ఉన్న మాగాణి భూమిని 3.5 ఎకరాలకు పెంచాము.

5 ఎకరాలు ఉన్న చెలక భూమిని 7.5 ఎకరాలకు పెంచాము.

మా కెసిఆర్ ప్రభుత్వంలో 6,47,479 నూతన రేషన్ కార్డులు జారీ చేశాము.రేషన్ కార్డులు జారీ కూడా ఏదో చారిత్రాత్మక కార్యక్రమమని ఎన్నడూ చెప్పుకోలేదు. కానీ రేషన్ కార్డులు ఇచ్చే కార్యక్రమాన్ని కూడా చారిత్రాత్మకమైన కార్యక్రమం అంటున్న ముఖ్యమంత్రి భావదారిద్ర్యం తెలంగాణ ప్రజలు గమనిస్తున్నారు.

బాండ్ పేపర్లు, అఫిడవిట్లు ఇచ్చి మరి ప్రజలను మోసగించారు.. గోబెల్ సిగ్గుపడేలా అబద్దాలను ప్రచారం చేశారు.

అశోక్ నగర్ లో తెలంగాణ యువతకు రెండు లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు ఇప్పిస్తామని చెప్పి రాహుల్ గాంధీ మొహం చాటేసారు.

ఇక్కడున్న రేవంత్ ప్రభుత్వం మాత్రం ఉద్యోగాలు ఇవ్వండని అడిగిన నిరుద్యోగులను తీవ్రంగా కొట్టి జైల్లో వేస్తున్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకొచ్చి 420 రోజులు దాటుతున్న నాలుగో వంతు ఉద్యోగాలు కూడా ఇవ్వలేదు.



మా ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు 2 లక్షలకు పైగా ఉద్యోగాలు ఇచ్చాము.

కెసిఆర్ ప్రభుత్వంలో ఇచ్చిన నోటిఫికెషన్స్ ని, కోట్ల ప్రజా ధనంతో సభలు పెట్టి తామే ఇచ్చినట్టు అబద్దాలు పలికి ఇప్పటి వరకు వారికీ జాయినింగ్ ఆర్డర్స్ కూడా ఇవ్వలేదు.

కాంగ్రెస్ అధికారంలోకొచ్చిన వంద రోజుల్లో రైతులకు 2 లక్షల రుణమాఫీ చేస్తామని చేయలేదు, మోసపోయిన ప్రజల తరుపున మా బీఆర్ఎస్ పోరాటం చేస్తే 8 నెలలకు కొందరికి మాత్రమే రుణ మాఫీ చేశావు.మేము అధికారంలో ఉన్నప్పుడు కరోనా %ాశీషఎ ఇశీషఅ%, నోట్ల రద్దు లాంటి ఆర్థిక సంక్షోభ పరిస్థితులను ఎదుర్కొని మా కెసిఆర్ గారు 28,275 కోట్ల రుణమాఫీ చేసిండు.

రైతు భరోసాకు 15 వేలు, రైతు కూలీలకు 12 వేలు అని ఇప్పుడు రైతు భరోసా 12 వేలు అంటూ ఒకసారి సంక్రాంతి, మరోసారి జనవరి 26 కు ఇస్తామని ఇప్పుడు మళ్ళీ మార్చి 31 కి అంటున్నావు. రైతు కూలీలకు 12 వేలు అన్నది భూటకం.అప్పుడు రైతు బంధు 10 వేలు బిక్షం అన్న రేవంత్ రెడ్డి 420 రోజులు గడుస్తున్నా రైతు భరోసా ఇవ్వలేదు.రైతు బందు సంవత్సరానికి రెండు విడుతలుగా క్రమం తప్పకుండ ఎకరాకు 10 వేల చొప్పున మొత్తం 73,162 కోట్లు నేరుగా రైతుల అకౌంట్లలో జమ చేసిన ఘనత మా కెసిఆర్ ప్రభుత్వానిది.మీ అబద్ధపు హామీలను నమ్మినా ప్రజలు మీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకొచ్చిన 420 రోజుల్లో రోజుకో రైతు చొప్పున 412 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు.

మీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకొచ్చిన 420 రోజుల్లో దాదాపు 100 మందికి పైగా ఆటో డ్రైవర్లు ఆత్మహత్యలు చేసుకున్నారు.

గురుకులాల్లో మీ కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల, కల్తీ ఆహారం తిని 55 మందికి పైగా విద్యార్థులు దుర్మరణం పాలయ్యారు.

మా కెసిఆర్ ప్రభుత్వంలో ఆడపడుచులకు బతుకమ్మ చీరలు అందిస్తూ... చెనేతలకు ఉపాధి కల్పించి వారికీ ఆర్థిక సహాయం అందించేవారు.ఇప్పుడు ఆడపడుచులకు బతుకమ్మ చీరలు లేవు, చేనేతలకు ఉపాధి కూడా లేదు.మీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకొచ్చిన 420 రోజుల్లో 30 మందికి పైగా చేనేతలు ఆత్మహత్యలు చేసుకున్నారు .గ్రామ సభలల్లో మీరు ఇచ్చిన హామీల గురించి మిమ్మల్ని ప్రశ్నించిన రైతులను పోలీసులతో, కాంగ్రెస్ గుండాలతో కొట్టిస్తున్నారు.

ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఏరు దాటాక తెప్ప తగలేసే రకం.

ఈ కాంగ్రెస్ ప్రభుత్వం హామీలు నెరవేర్చలేక బీఆర్ఎస్ పార్టీ పై నిందలు వేస్తున్నారు.అసలు మహాత్మా గాంధీ పేరుతో గద్దెనెక్కిన డూప్లికేట్ గాంధీలు ఇచ్చిన దొంగ హామీలు, వైఫల్యాలను ఎండగట్టాలి.రాహుల్ గాంధీ తెలంగాణ యువతకు హామీ ఇచ్చి 420 రోజులు గడిచినఈ సందర్భంగా ఈ రోజు బీఆర్ఎస్ పార్టీ పిలుపు మేరకు కాగజ్ నగర్ పట్టణంలోని జరిగిన మహాత్మా గాంధీ విగ్రహానికి నివాళులు అర్పించి, ఇచ్చిన హామీలను అమలు చేసే బుద్ధి ఇవ్వాలని మహాత్మా గాంధీకి విజ్ఞప్తి చేయడం జరిగింది.ఈ కార్యక్రమం లో బీఆర్ఎస్ పార్టీ సిర్పూర్ నియోజకవర్గ కన్వీనర్ లేండుగురే శ్యామ్ రావ్ గారు బీఆర్ఎస్ పార్టీ కాగజ్ నగర్ పట్టణ అధ్యక్షులు ముస్తాఫిజ్ గారు పార్టీ సీనియర్ నాయకులు పార్టీ ముఖ్యనాయకులు, %ు% మహిళ నాయకురాళ్లు కార్యకర్తలు, ఆర్ఎస్పి అభిమానులు పాల్గొన్నారు....

# బుధవారం ఖమ్మం జిల్లా మాంట్ ఫోర్ట్ హై స్కూల్ డైమండ్ జూబ్లీ లో జరిగిన సెలబ్రేషన్









**సత్యమేవ జయతేం- ఖమ్మం** బుధవారం మాంట్ ఫోర్ట్ హై స్కూల్ డైమండ్ జూబ్లీ సెలబ్రేషన్ నేడు జరగబోవు సందర్భంగా ఈరోజు మాంట్ ఫోర్ట్ స్కూల్ ఆవరణలో పెద్ద ఎత్తున పూర్వ విద్యార్థులు ఆటలతో ఆనందోత్సవా లతో బాల్యాన్ని గుర్తు చేసుకున్నారు. ఈ ఆటల పోటీలను తమ గురువుగారైన రిటైర్డ్ ఇంగ్లీష్ టీచర్ (84 సంవత్సరములు) గారైనతలమల రాయప్ప ప్రారంభించినారు. వారిని ఘనంగా పూర్వ విద్యార్థుల సంఘ అధ్యక్షులు ఆర్ జె సి కృష్ణ గారు శాలువతో సత్కరించినారు. రాయప్ప గారు మాట్లాడుతూ ఈ స్కూలు గత 60 సంవత్సరాల్లో వేలాది మంది పేద ప్రజలకు విద్యాదానం చేసిందని వారు నేడు చాలా ఉన్నత స్థాయిలో కలెక్టర్లు, సైంటిస్టులు , డాక్టర్లు, మేధావులను అందించిందని అన్నారు ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి వంజాకు లక్ష్మీనారాయణ రావు కోశాధికారి రమేష్ బాబు, హైదరాబాద్ నుండి వచ్చిన ఎన్ఐఎన్ సైంటిస్టు అ ర్లప్ప, బడే మురళి, పెద్ది హైగ్రీవ, మానుకొండ శివకుమార్, ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు. వాలీబాల్, డిస్క్ త్రో, షాట్ పుట్ గెలుపొందిన వారికి రేపు బహుమతి ప్రధానం చేయబడును

## అతడికి 20..ఆమెకి 17..ప్రేమంటూ వెంటబడ్డాడు ..

### నువ్వులేకపోతే నేను లేనంటూ కబుర్లు చెప్పాడు..

### పెళ్లిచేసుకోకపోతే చచ్చిపోతానని బెదిరించాడు..

### ఇదంతా నిజమేనని నమ్మింది ఆ బాధితురాలు..




ప్రేమించినవాడి మాటలు నమ్మి..తల్లిదండ్రులను సైతం కాదని గడప దాటింది.. అయితే ఆ తర్వాతే అసలు కథ మొదలయింది..పోలీసుల దర్యాప్తు లో బయట పడ్డాయి అసలు విషయాలుఆంధ్రప్రదేశ్అనకాపల్లి జిల్లాపెద్దాపురం పెద్దాపురం పట్టణానికి చెందిన నీలిమ..స్థానికంగా వ్యభిచార గృహం నిర్వహిస్తోంది. ఆమెకు చందు అనే కుమారుడు ఉన్నాడు. ప్రేమ పేరుతో అమ్మాయిలను ముగ్గులోకి దింపడం..తర్వాత వారిని తన తల్లికి అప్పగించడమే పనిగా పెట్టుకున్నాడు..ఆ కిరాతకుడు.17 ఏళ్ల బాలికను..ప్రేమపేరుతో మాయమాటలు చెప్పి పెద్దాపురం తీసుకువచ్చాడు. వాడి ప్రేమ నిజమేనని నమ్మిన బాలిక. .తల్లిదండ్రులను సైతం కాదని వాడితో వచ్చేసింది. బాలికను నమ్మించేందుకు పెళ్లికూడా చేసుకున్నాడు చందు. అయితే అత్తింటికి వచ్చిన తర్వాతే ఆ బాలికకు అసలు విషయం తెలిసింది.వ్యభిచార కూపంలోకి దిగాలంటూ బాలికను బలవంతం చేసింది..చందు తల్లి నీలిమ. ఈ క్రమంలో బాలిక అనారోగ్యానికి గురవడంతో.. స్థానిక ఆర్ఎంపీతో వైద్యం చేయించింది. దీంతో బాధితురాలు మరింత అనారోగ్యానికి గురయింది. శారీరక బాధలతోపాటు తల్లి, కొడుకులు పెట్టే చిత్రహింసలు భరించలేక..గత నెల 28న చీమల మందు తాగి ఆత్మహత్యయత్నం చేసింది. దీంతో చికిత్స కోసం బాధితురాలిని కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం ఆ బాలిక..కాళ్లు, చేతులు వంకర్లు పోయి కదలలేని స్థితికి చేరుకుంది. విషయం తెలుసుకున్న బాధితురాలి తల్లిదండ్రులు..ఆమెను ప్రస్తుతం విశాఖలోని విమ్స్‌లో చేర్పించి చికిత్స అందిస్తున్నారు. బాలిక మానసిక స్థితి కూడా క్షీణించడంతో ఆమె పరిస్థితి ప్రస్తుతం విషమంగా ఉన్నట్టు తెలుస్తోంది. బాలిక తల్లిదండ్రులు ఇచ్చిన ఫిర్యాదుపై పెద్దాపురం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.తరచూ ఇలాంటి ఘటనలు జరుగుతున్నా స్థానికంగా ఉన్న వ్యభిచార గృహాలపై పోలీసులు నిఘా పెట్టడం లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. పోలీసులు మామూళ్ల మత్తులో జోగడం వలనే అమాయకుల జీవితాలు నాశనం అవుతున్నాయని మండిపడుతున్నారు స్థానికులు. మరోవైపు వ్యభిచార గృహాలపై రెయిడ్స్ చేసే అధికారం కేవలం ఇన్స్‌పెక్టర్ స్థాయి అధికారికే ఉందన్న విషయం తెలిసీ..నిర్వాహకులు కిందిస్థాయి పోలీసులను పట్టించుకోవడం లేదన్న వాదన కూడా వినిపిస్తోంది. ఇప్పటికైనా పెద్దాపురంలో వ్యభిచార వృత్తిని కూకటివేళ్లతో పెకలించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

## బోరంచ పోచమ్మ తల్లిని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే



**సత్యమేవ జయతే మనూర్ నారాయణ ఖేడ్** మనూర్ మండలం బోరంచ నల్ల పోచమ్మ దేవాలయంలో అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి అదే గ్రామానికి చెందిన కోడూర్ పోచయ్య కుమారుడు రమేష్ గారికి శుభాకాంక్షలు తెలియజేసిన లిగౌరవ నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి గారులివారితోపాటు మండల పార్టీ అధ్యక్షులు విఠల్ రావు పటేల్, మాజీ సర్పంచ్ పండరి ఉప సర్పంచ్ సునీల్, అశోక్,ఆంజనేయులు, రజాక్,ప్రభాకర్, తరుణ్, నరసింహులు యాదవ్, ప్రశాంత్ సాగర్ తదితరులు ఉన్నారు.

## సూర్యాపేట జిల్లాలోని ఈ నెల 26 తారీకు నాడు జరిగినటువంటి దారుణ హత్యను తెలంగాణ దళిత పరిరక్షణ సమితి తీవ్రంగా ఖండిస్తుంది



**సత్యమేవ జయతే సూర్యాపేట** టిడిపిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు దబ్బేట శ్రీనివాస్ గారు రాష్ట్ర అధ్యక్షులు బక్రీచెప్యాల అశోక్ మాట్లాడుతూ వడ్లకొండ కృష్ణ అలియాస్ మాలబంటి మరియు భార్గవి అనే యువతీ యువకులు ప్రేమించి పెళ్లి చేసుకోవడం జరిగింది. ఆ కులాంతర వివాహాన్ని జీర్ణించుకోలేని భార్గవి కుటుంబ సభ్యులు నవీన్ వంశీ వాళ్ళ నానమ్మ తాత వారికి సహకరించినటువంటి మహేష్ కలిసి గొంతు నులిమి బండరాళ్లతో కొట్టి దారుణంగా హత్య చేయడం జరిగింది వీరిని కఠినంగా శిక్షించాలని మరియు హైకోర్టు సుమోటోగా తీసుకొని విచారణ జరిపి శిక్షించాలని మరియు వారిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని మరియు కృష్ణ కుటుంబానికి తగు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తుంది ఈ కార్యక్రమంలో టిడిపిఎస్ రాష్ట్ర సలహాదారుడు అందేలి బాలరాజు గారు మరియు పెరిక శ్రీనివాస్ గారు నాయకులు మల్లమారి రాజు గారు రంగధాం భాను గారు తదితరులు పాల్గొనడం జరిగింది

సత్యమేవ జయతే



## వేములవాడ అర్బన్ మండలం చిర్లవంచ గ్రామంలో జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ వారి విగ్రహానికి నివాళులు అర్పించారు..

**సత్యమేవ జయతే - రాజన్న సిరిసిల్ల** రాజన్న సిరిసిల్ల : ప్రభుత్వ విప్ కామెంట్స్మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా ఆ మహనీయునికి ఘన నివాళులు అర్పిస్తున్నాను..మహాత్మా గాంధీ ఆలోచన విధానం ముందుకు తీసుకెళ్లాం...

అనాడు బ్రిటిష్ పాలనలో వివక్షకు,వారి అరాచక పాలనకు వ్యతిరేకంగా ఎన్నో పోరాటాలు చేశారు..

అనేక మంది స్వాతంత్ర సమరయోధులను ఏకం చేసి స్వతంత్ర పోరాటాన్ని ముందుకు తీసుకెళ్లారు..

ముంపు గ్రామాల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నాం..

గతంలో పెండింగ్లో ఉన్న 3000 పై చీలుకు దరఖాస్తులకు శాశ్వత పరిష్కారానికి కృషి..

ప్రజలు విడివిగా ఉత్తరాలు రాస్తే మళ్లీ ఎందుకు రాయడం అని దాన్ని కూడా రాజకీయం చేస్తున్నారు..

ప్రజలు గ్రామపంచాయతీలో కూర్చొని నాకు వారి సమస్యలను పరిష్కరించవలసిందిగా ఉత్తరాలు రాస్తే దానిని కూడా కొందరు తప్పుగా చిత్రీకరించారు...

గ్రామ ప్రజలు ఊరి సమస్య పరిష్కారానికి గ్రామపంచాయతీలో కూర్చుంటే దాని పై కూడా విమర్శ చేస్తున్నారు..

ముంపు గ్రామాల ప్రజలను పది సంవత్సరాలుగా పట్టించుకోని వారు వారి పత్రికల్లో మమ్మల్ని విమర్శించే కార్యక్రమం చేపట్టారు..వాళ్ళ ఇంటి పత్రికలో సమాధానం చెప్పాలని పెద్ద పెద్దగా రాస్తే దానికి సూటిగా సమాధానం చెప్పాను...

ఇటీవల అర్బన్ మండల పరిధిలో పలు సిసి రోడ్ల నిర్మాణానికి ఇంచుమించు రెండు కోట్ల రూపాయల నిధులు ఇవ్వడం జరిగింది..చీర్లవంచ గ్రామంలో మంచినీటి ఇబ్బంది ఉంటే బోర్లు



వేపియడం, తెట్టకుంట గ్రామంలో సి సి రోడ్డు నిర్మాణం చేపట్టడం జరిగింది.్శాబ్ద కాలంగా వెనుకబడిన వేములవాడను ముందుకు తీసుకెళ్లడానికి ప్రయత్నిస్తున్న.

మారుపాక కామన్ నుండి సుద్దాల పల్లీమక్త మర్తన్నపేట రోడ్డు గత పాలకులు పట్టించుకోక పోతే 1 కోటి 50 లక్షలతో రోడ్డు నిర్మాణానికి మంజూరు చేయడం జరిగింది..మేడిపల్లి మండలం కొండాపూర్ గ్రామంలో బ్రిడ్జి నిర్మాణానికి 10 సంవత్సరాలుగా ప్రజలు ఎంతగానో ఎదురు చూస్తే గత పాలకులు చేయకపోవడంతో ఏడు కోట్ల నిధులు కేటాయించడం జరిగింది..

మోత్కరావుపేట చందుర్తి రోడ్డు నిర్మాణానికి అటవీశాఖ అనుమతులు తేవడం జరిగింది...వేములవాడ పట్టణంలో అర్ధాంతరంగా ఆగిపోయిన బ్రిడ్జి నిర్మాణం చేపట్టడం జరుగుతుంది.. ముంపు గ్రామాల ప్రజలకు 238 కోట్లతో 4696 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయడం జరిగింది..రెండవ దశలో మిగిలిపోయిన వారికి కూడా ఇవ్వడం జరుగుతుంది..

ప్రధాన సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న ..

రానున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థుల విజయానికి కృషి చేయాలి...

## ఖమ్మంలో జాతీయ రోడ్డు భద్రత వారోత్సవాలు












**సత్యమేవ జయతే -ఖమ్మం** జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలలో భాగంగా, ఈరోజు రీజనల్ ముగింపు కార్యక్రమం, ఖమ్మం నూతన బస్టాండ్ లో గల కాన్ఫరెన్స్ హాల్ లో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డి టి ఓ ఖమ్మం ,శ్రీ. వెంకట రమణ గారు మరియు ట్రాఫిక్ ఏ.సి.పి. శ్రీనివాసులు గారు పాల్గొన్నారు.

రీజియన్ స్థాయిలో ముగ్గురు ప్రమాద రహిత డ్రైవర్లను ఘనంగా సన్మానించడం జరిగినది.

ప్రదమ స్థానంలో ఖమ్మం డిపో నుండి %దీ%. రాములు, (ప్రమాధ రహిత సర్వీస్ %-% 28సం" 04 నెలలు )ద్వితీయ స్థానంలో ఖమ్మం డిపో నుండి %ణ%.ఆంథోనీ (ప్రమాధ రహిత సర్వీస్ %-% 28 సం" 04 నెలలు ) తృతీయ స్థానం లో మణుగూరు డిపో నుండీ వి .వెంకటేశ్వర్లు (ప్రమాధ రహిత సర్వీస్ %-% 27 సం" 05 నెలలు )లి లను %ఙూ% మరియు %ూజ్రూ% గారి చేతుల మీదుగా ఘన సన్మానం చేయటం జరిగినది. డిపో స్థాయిలో ప్రతి డిపో నుండి ముగ్గురు చొప్పున, ప్రమాదరహిత డ్రైవర్లను మొత్తం 21 మంది డ్రైవర్లను %ఙూ% మరియు %ూజ్రూ% చేతుల మీదుగా సన్మానం చేయటం జరిగినది. %ఙూ% గారు మాట్లాడుతూ ప్రమాదాలలో అతి తక్కువ శాతం తెలంగాణ రాష్ట్రంలో ఆర్టీసీలో మాత్రమే ఉన్నాయని అన్నారు. ఏ సీజన్ లో అయినా కష్టపడి డ్రైవర్లు బస్సులు ఆపరేట్ చేస్తున్నారని, అన్నారు. ఏసిపి శ్రీనివాసులు గారు మాట్లాడుతూ బస్సులు నడిపేటప్పుడు చాలా ఏకాగ్రతతో నడపాలని అన్నారు. గుర్తింపు పొందే స్థాయిలో ప్రమాద రహిత సర్వీస్ ను కలిగి ఉన్నందుకు పేరుపేరునా అభినందించారు. మరియు %ఛ్ఖుతీ ఖుతీశ్రీఎ - ణతీఱఙవ ూశ్రీశీషశ్రీఎ - =ఖుఎష్ట్ర ూఖుటవశ్రీఎ% అనే నినాదాన్ని, అందరూ పాటించి, సురక్షిత ప్రయాణ సౌకర్యాన్ని ప్రయాణీకులకు అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో, ఖమ్మం రీజనల్ మేనేజర్ శ్రీ. సరిరామ్, డిప్యూటీ రీజనల్ మేనేజర్ (ఆపరేషన్స్) శ్రీమతి. %+.చీ% పవిత్ర, డిపో మేనేజర్లు, అకౌంట్స్ ఆఫీసర్, పర్సనల్ ఆఫీసర్ మరియు అధికసంఖ్యలో ఆర్టీసీ సిబ్బంది పాల్గొన్నారు.

## డిసిసి కార్యాలయంలో గాంధీ వర్ధంతి వేడుకలు

## నివాళులర్పించిన డిసిసి అధ్యక్షులు దుర్గా ప్రసాద్



ఈ



**సత్యమేవ జయతే- ఖమ్మం**జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవనంలో గురువారం జాతి పిత మహాత్మా గాంధీ 77 వ వర్ధంతి ని ఘనంగా నిర్వహించారు. జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ నగర కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు మహ్మద్ జావేద్, జిల్లా ఐఎన్టియుసి అద్యక్షులు కొత్తా సీతారాములు ముందుగా జాతిపిత మహాత్మా గాంధీ గారి చిత్రపటానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించినారు. అనంతరం జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, నగర కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు మహ్మద్ జావేద్ లు మాట్లాడుతూ..గాంధీ సిద్ధాంతం నేటికీ స్ఫూర్తి దాయకం అని అన్నారు. మోహన్ దాస్ కరంచంద్ గాంధీ ఆంగ్లేయుల పాలననుండి భారతదేశానికి స్వాతంత్ర్యం సాధించిన నాయకులలో అగ్రగణ్యుడు. ప్రజలు అతన్ని మహాత్ముడని, జాతిపిత అని గౌరవిస్తారు. సత్యము, అహింసలు గాంధీ నమ్మే సిద్ధాంత మూలాలు. సహాయ నిరాకరణ, సత్యాగ్రహము అతని ఆయుధాలు. కొల్లాయి కట్టి, చేతి కర్రబట్టి, నూలు వడకి, మురికివాడలు శుభ్రం చేసి అన్ని మతాలూ, కులాలూ ఒకటే అని చాటి చెప్పింది మహాత్మ గాంధీ అని కొనియాడారు. అనంతరం ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధులు చాగంటి కృష్ణమూర్తి గారు వందేమాతర గీతం ఆలపించారు.




కార్యక్రమంలో వీరితో పాటు టిపిసిసి సభ్యులు పుచ్చకాయల వీరభద్రం, రాష్ట్ర ఓబిసి సెల్ ఉపాధ్యక్షులు వడ్డేబోయిన నరసింహరావు, రాష్ట్ర మైనారిటీ నాయకులు బి యచ్ రబ్బానీ, జిల్లా మహిళా, కిసాన్, మైనారిటీ అద్యక్షులు దొబ్బల సౌజన్య, మొక్క శేఖర్ గౌడ్, సయ్యద్ ముజాహిద్ హుస్సేన్, జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు దొడ్డా అశోక్,మద్దినేని రమేష్,నగర కాంగ్రెస్ కార్పొరేటర్లు మలీదు వేంకటేశ్వర్లు, లకావత్ సైదులు నాయక్, మాజి కౌన్సిలర్ పాలకుర్తి నాగేశ్వరరావు, నగర ఓ బి సి, మైనారిటీ అద్యక్షులు బాణాల లక్ష్మణ్, షేక్ అబ్బాస్ భేగ్, రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకులు జెర్రిపోతుల అంజనీ కుమార్, జిల్లా %వాదీజ% సెల్ ఉపాధ్యక్షులు బమ్మిడి శ్రీనివాస్ యాదవ్, గజ్జి సూర్యనారాయణ, జిల్లా ఐఎన్టియుసి వర్కింగ్ ప్రెసిడెంట్ ఎండి పాషా, వాసిం భాయ్, రజి భాయ్, మహమూద్, సంపటం నరసింహరావు, భూక్యా సురేష్ నాయక్, చల్లా ప్రతిభారెడ్డి, బలుసు లక్ష్మి,ఊరకొండ చంద్రిక, కొత్తపల్లి పుష్ప, గడ్డం వెంకటయ్య, నుకారపు వేంకటేశ్వరరావు, తూములూరి లక్ష్మీనరసింహారావు, పాషా, బచ్చలికూర నాగరాజు, బండి నాగేశ్వరరావు, పేరం యశ్వంత్, ముజాహిద్, ఇబ్రహీం, పాషా, కిలారి వెంకటరమణ, ఏలూరి రవికుమార్,సుగుణ తదితర నాయకులు పాల్గొన్నారు.

## పంజాబ్లో అంబేద్కర్ విగ్రహ ధ్వంసంపై భీమ్ ఆర్మీ తెలంగాణ చీఫ్ వనం మహేందర్ తీవ్ర ఆగ్రహం %-% నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్



**సత్యమేవ జయతే - హైదరాబాద్** హైదరాబాద్ : పంజాబ్ రాష్ట్రంలోని అమృతసర్లో డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని ధ్వంసం చేసి, రాజ్యాంగ ప్రతిని దహనం చేసిన ఘటన దేశ ప్రజాస్వామ్య విలువలకు చేసిన భయంకరమైన దాడి అని భీమ్ ఆర్మీ తెలంగాణ చీఫ్ వనం మహేందర్ తీవ్రంగా స్పందించారు.

ఈ దుర్మార్గమైన చర్యలను తీవ్రంగా ఖండిస్తూ, "ఇది కేవలం ఒక విగ్రహాన్ని ధ్వంసం చేయడం కాదు, దేశ ప్రజాస్వామ్యంపై, సమానత్వంపై, న్యాయంపై జరిగిన ఓ కుట్ర" అని భీమ్ ఆర్మీ తెలంగాణ చీఫ్ వనం మహేందర్ అన్నారు."రాజ్యాంగ నిర్మాత అయిన డాక్టర్ అంబేద్కర్కి వ్యతిరేకంగా ఇలాంటి దాడులు జరుగుతుండటం చాలా విచారకరం. ఇలాంటి ఘటనలు భారత రాజ్యాంగాన్ని అంగీకరించని, ప్రజాస్వామ్యాన్ని అస్వీకరించే మానసికతను చూపిస్తున్నాయి" అని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.

పంజాబ్ ప్రభుత్వంపై విమర్శలు

భీమ్ ఆర్మీ తెలంగాణ చీఫ్ వనం మహేందర్ పంజాబ్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి భగవంత్ మాన్ పరిపాలనను కూడా ప్రశ్నించారు. "అంతటి పవిత్రమైన స్థలమైన అమృతసర్లో ఇలాంటి చర్యలు జరగడం ప్రభుత్వం దుర్బలతను చూపుతోంది. బాబాసాహెబ్ విగ్రహాన్ని ధ్వంసం చేయడానికి ప్రయత్నించిన వారిని వెంటనే అరెస్టు చేయాలి. లేనిపక్షంలో ఈ దేశంలోని బహుజన సమాజం న్యాయం కోసం పెద్దఎత్తున ఉద్యమించాల్సి వస్తుంది" అని హెచ్చరించారు.

పోలీసుల వైఫల్యం %-% వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్

అంబేద్కర్ విగ్రహ ధ్వంసం చేసిన ఘటనపై లిలిపంజాబ్ పోలీసులు ఇప్పటికీ పూర్తి స్థాయిలో స్పందించకపోవడం బాధాకరం అని భీమ్ ఆర్మీ తెలంగాణ చీఫ్ వనం మహేందర్ అభిప్రాయపడ్డారు. "ఈ ఘటన వెనుక ఉన్న అసలు నిందితులను వెంటనే గుర్తించి కఠిన శిక్ష విధించాలి. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలి" అని డిమాండ్ చేశారు.

సామాజిక న్యాయం, రాజ్యాంగ పరిరక్షణ కోసం భీమ్ ఆర్మీ పోరాటం

భీమ్ ఆర్మీ తెలంగాణ చీఫ్ వనం మహేందర్ ఎప్పటికీ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాల కోసం నిలబడుతుందని, రాజ్యాంగ పరిరక్షణ కోసం అవసరమైతే ఉద్యమిస్తుందని స్పష్టం చేశారు."డాక్టర్ అంబేద్కర్ విగ్రహాన్ని ధ్వంసం చేయడం అంటే దేశంలోని బహుజన సమాజం గౌరవాన్ని తొక్కిసిలికించడమే. ఇది మేము ఎప్పటికీ సహించము. భీమ్ ఆర్మీ అన్ని రాష్ట్రాల్లోనూ ఈ ఘటనను తీవ్రంగా ఖండిస్తోంది. అవసరమైతే పెద్ద ఎత్తున పోరాటాలు చేస్తాం" అని హెచ్చరించారు.

దేశవ్యాప్తంగా బహుజన సమాజం అప్రమత్తంగా ఉండాలి

ఈ ఘటనకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా బహుజన సమాజం, అంబేద్కర్ అభిమానులు ఒక్కటిగా నిలబడాలని భీమ్ ఆర్మీ తెలంగాణ చీఫ్ వనం మహేందర్ పిలుపునిచ్చారు."బాబాసాహెబ్ విగ్రహాన్ని ధ్వంసం చేస్తే, అది మన హృదయాలను గాయపరిచినట్లే. ఈ దేశాన్ని సమానత్వం, న్యాయం, బంధుత్వం అనే మార్గంలో నడిపించిన అంబేద్కర్ భావజాలాన్ని హింసాత్మకంగా అణగదొక్కాలని ప్రయత్నించిన ఏ శక్తినైనా భీమ్ ఆర్మీ తగిన విధంగా ఎదుర్కొంటుంది" అని స్పష్టం చేశారు.

భీమ్ ఆర్మీ తెలంగాణ చీఫ్ వనం మహేందర్ డిమాండ్ చేసిన చర్యలు:

1. పంజాబ్ డీజీపీ ఈ ఘటనకు సంబంధించి నిందితులను వెంటనే అరెస్టు చేయాలి.
2. విగ్రహ ధ్వంసానికి పాల్పడిన వారిపై దేశద్రోహం చట్టం కింద కేసు నమోదు చేయాలి.
3. పంజాబ్ ప్రభుత్వం బాధిత బహుజన సమాజానికి క్షమాపణ చెప్పాలి, కొత్తగా అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలి.
4.రాజ్యాంగ పరిరక్షణ కోసం ప్రత్యేక భద్రతా చర్యలు చేపట్టాలి.

భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా భీమ్ ఆర్మీ మరింత శక్తివంతమైన ఉద్యమాన్ని దేశవ్యాప్తంగా సాగిస్తుందని భీమ్ ఆర్మీ తెలంగాణ చీఫ్ వనం మహేందర్ తెలిపారు. "రాజ్యాంగాన్ని కాపాడుకోవడం ప్రతీ భారతీయ పౌరుడి బాధ్యత. బాబాసాహెబ్ ఆశయాలను దెబ్బతీసేందుకు చేసిన ఈ కుట్రను అడ్డుకోవడం కోసం అందరం ఐక్యంగా ఉండాలి" అని పిలుపునిచ్చారు.

## అందోల్ ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం ముఖ్య నాయకుల సమావేశం



**సత్యమేవ జయతే - ఆందోల్** ఆందోల్ : ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా జిల్లా అధ్యక్షులు పంబల్ల దుర్గాప్రసాద్ విచ్చేసి మాట్లాడుతూ రాజ్యాంగం అమల్లోకి వచ్చి 75 సంవత్సరాలు అయినను వజోత్సవాలుగా జరుపుకోకపోవడం చూస్తుంటే రాజ్యాంగాన్ని ఎంతవరకు అమలు చేస్తున్నారు ఈ ప్రభుత్వాల చిత్తశుద్ధి ఇట్టే అర్థమవుతుంది, ప్రజలకు రాజ్యాంగం పలాలు ఏవైతే ప్రభుత్వాలు ఉచితంగా ఇవ్వాలన్నదో విద్యా, వైద్యం, ఉపాధి, సామాజిక న్యాయాన్ని, సంక్షేమాన్ని విస్మరించి అమలు కానీ ప్రయోజనము లేని ఉచిత పథకాలను ప్రకటించి వారి పగ్గాలు గడుక్కుంటున్నారు తప్ప రాజ్యాంగం కల్పించిన లక్ష్యాలను,ఆశయాలను సాధించలేకపోవడం ఈ ప్రభుత్వాల అసమర్ధతగా అంబేద్కర్ యువజన సంఘం భావిస్తుంది, కావున ఇకనైనా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారు చూపించిన బాటలో నడుస్తూ రాజ్యాంగం ద్వారా కల్పించిన హక్కులను, అవకాశాల పొందేటట్టు ప్రజలను చైతన్యం చేయాల్సిన ఆవశ్యకత ఉందని, రాజ్యాంగ పలాల కోసం, హక్కుల కోసం పోరాడి సాధించుకోవాలి తప్ప రాజకీయ పార్టీలు వారి పంబ్బాలు గడుపుకోవడానికి ప్రకటించే ఉచిత పథకాలకు ఆశ పడొద్దు అని ఈ సందర్భంగా తెలపడం జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న వారు జిల్లా కార్యదర్శి జోగ్యల్ల రాజు, పట్టణ అధ్యక్షులు భుజంగరావు,నాయకులు సంజీవయ్య, ఎం.మల్లేశం,ఆంజనేయులు, జి.మలేష్,నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రత నియమాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి

## సంగారెడ్డి పట్టణ ట్రాఫిక్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కుమార్

**సత్యమేవ జయతే- సంగారెడ్డి**జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా గురువారం రోజున సంగారెడ్డి పట్టణం పోతిరెడ్డిపల్లి చౌరస్తాలో మహీంద్రా లాజిస్టిక్ కంపెనీ మరియు సంగారెడ్డి పట్టణ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ సుమన్ కుమార్ ఆధ్వర్యంలో ట్రాఫిక్ పోలీసులకు హెల్మెట్లు అందజేయడం జరిగింది.

ఈ సందర్భంగా సంగారెడ్డి పట్టణ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ సుమన్ కుమార్ మీడియాతో మాట్లాడుతూ ప్రమాదాలు నివారించడానికి రోడ్డు భద్రతపై ప్రతి ఒక్క వాహనదారుడు అవగాహన పెంచుకోవాలన్నారు. ట్రాఫిక్ పోలీసులు హెల్మెట్లు ధరించి వాహనాలు నడపడం ద్వారా ద్విచక్ర వాహనాలు నడిపే వాహనదారులకు ఒక మంచి సందేశం వెళుతుందని అన్నారు. అలాగే ఆటో డ్రైవర్లను ఉద్దేశించి మాట్లాడుతూ ఆటో డ్రైవర్లు వారి ఆటోలను ఎక్కడపడితే ఇక్కడ ఆపకుండా మరియు వాహనదారులకు ఇబ్బంది కలిగించకుండా ట్రాఫిక్ పోలీసులు సూచించిన ప్రదేశంలోనే పార్కింగ్ చేసుకోవాలని ఆటో డ్రైవర్లకు సూచించారు. ఈ అవగాహన కార్యక్రమంలో భాగంగా సంగారెడ్డి పట్టణ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ సుమన్ కుమార్, ఎస్.ఐ రాములు,ఏ.ఎస్.ఐ లు అజీముద్దీన్,లక్ష్మి నారాయణ, మహమూద్ ఖాన్,హెూంగార్డ్ ప్రభు, ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది మరియు మహీంద్రా లాజిస్టిక్ కంపెనీ వారు పాల్గొన్నారు.



# మహాత్మా... కాంగ్రెస్ పాలకులకు సద్బుద్ధిని ప్రసాదించాలన్న ఎమ్మెల్యే,ఎమ్మెల్సీ

**సత్యమేవ జయతే కుత్బుల్లాపూర్**

తెలంగాణలోని అమాయక ప్రజలను బూటకపు హామీలతో మోసం చేసి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి నేటికీ 420 రోజులు పూర్తయినందున ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేసేలా ఈ పాలకులకు బుద్ధిని ప్రసాదించు మహాత్మ అంటూ.... బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు బిఆర్ఎస్ విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో గురువారం జీడిమెట్ల గ్రామ చౌరస్తా వద్ద నిర్వహించిన మహాత్మా గాంధీ విగ్రహానికి వినతిపత్రం అందజేత కార్యక్రమానికి ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు , ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ , నాయకులు, కార్యకర్తలతో కలిసి వినతి పత్రం అందజేశారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... అధికారమే లక్ష్యంగా, ప్రజలు ఏమైపోతే మాకేంటి అనే రీతిలో అమలుకు సాధ్యం కానీ హామీలతో తెలంగాణ ప్రజలను మోసం చేసి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది.

అభయహస్తం అంటూ అధికారంలోకి వచ్చిన మొదటి రోజు నుంచే తెలంగాణ ప్రజల పాలిట బస్మాసుర హస్తంగా కాంగ్రెస్ పాలన తయారయింది.

బతుకమ్మ చీరలతో తెలంగాణ ఆడపడుచులకు గౌరవం కల్పిస్తూనే, మరోపక్క చేనేత కార్మికుల సంక్షేమ నాయకుడిగా కెసిఆర్ నిలిస్తే.... ఈ పాలకులు మాత్రం బతుకమ్మ చీరల పంపిణీని బంద్ చేసి 30 మంది చేనేత కార్మికుల ఆత్మహత్యలతో నేతన్నల పాలిట యమకింకరులుగా మారారు.

మూసీ ప్రక్షాళన అంటూ పేద ప్రజలు ఎంతో ఇష్టంగా కట్టుకున్న ఇండ్లను కూల్చివేస్తూనే అభివృద్ధి పేరుతో తెలంగాణ ప్రజలను సంక్షోభంలోకి నెట్టిన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజలు అదే మూసీలో కలపడం ఖాయమన్నారు.

మార్పు పేరుతో అమాయక ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పాలకుల్లారా.... మీ అనాలోచిత నిర్ణయాలతో గత 420 రోజుల మీ పాలనలో వందమంది ఆటోడ్రైవర్లు ఆత్మహత్యలు చేసుకోవడమేనా మీరు కోరుకున్న ఈ మార్పు. ఇదేనా మీరు చూపిస్తామన్న అసలైన మార్పు.

గురుకులాలలో పౌష్టికాహారాన్ని అందిస్తూ ఉన్నత చదువులు అభ్యసించాలన్న నిరుపేద విద్యార్థుల కలను నెరవేర్చిన ఘనత మా అధినేత కేసీఆర్ అయితే, పురుగులన్నంతో 55 మంది విద్యార్థులను పొట్టన పెట్టుకున్న ఘనకీర్తి ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు.

రైతే దేశానికి వెన్నుముక అని నమ్మి గత పాలకుల పాలనలో దండగగా మారిన వ్యవసాయాన్ని మిషన్ కాకతీయ, మిషన్ భగీరథ వంటి పథకాలతో పండగగా మార్చిన గొప్ప దార్శనికులు, తెలంగాణ రాష్ట్ర సాధకులు కెసిఆర్ అన్నారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం అధికారమే లక్ష్యంగా



మేము అధికారంలోకి వస్తే రైతు భరోసా కు 15 వేలు, రైతు కూలీలకు 12 వేలు ఇస్తామని రైతులను నమ్మించి గొంతు కోసిందన్నారు.

రైతు భరోసాను పెంచే విషయం పక్కకు పెడితే ఉన్న 12 వేలకు కూడా అర్హతల పేరిట అడ్డగోలు కొర్రీలను పెడుతూ ఒకసారి సంక్రాంతి, మరోసారి జనవరి 26, ఇంకొకసారి మార్చి 31 అంటూ రైతులను బూటకపు మాటలతో మోసం చేస్తున్నారే తప్ప రైతు పక్షపాతిగా కాంగ్రెస్ ప్రభుత్వం నిలుస్తుంది అన్న నమ్మకం రైతన్నకు ఇసుమంతైనా లేదన్నారు.

ఇప్పుడు రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల పేరుతో మరో కొత్త నాటకానికి తెర లేపుతూ ఇదొక చారిత్రాత్మక కార్యక్రమం, గతంలో ఎప్పుడూ లేదు అనే విధంగా చెబుతున్న ముఖ్యమంత్రి భావదారిద్రాన్నీ తెలంగాణ ప్రజలు గమనిస్తూనే ఉన్నారన్నారు. 2021 లోనే మా కేసీఆర్ ప్రభుత్వంలోనే ఆన్లైన్ విధానం ద్వారా సుమారు 6,47,479 నూతన రేషన్ కార్డులను పంపిణీ చేశారు. దానికి సాక్ష్యం మీ నాయకులు భట్టి కూడా ఈ పంపిణీలో పాల్గొనడం. గరిష్టంగా కుటుంబానికి 20 కిలోలు అన్న పరిమితిని ఎత్తివేసి ఒక్కొక్కరికి ఆరు కిలోల లెక్కన ఇంట్లో ఎంతమంది ఉంటే అంతమందికి రేషన్ ను అందజేశామన్నారు.

కానీ నేడు ఈ కాంగ్రెస్ పాలకులు మాత్రం గ్రామసభలు, వార్డు సభల పేరుతో నానా హైరాన చేస్తూ జాబితాలను ప్రకటిస్తూ మరోసారి తెలంగాణ ప్రజలను మోసం చేసేందుకు ప్రయత్నిస్తున్నారని, అసలు వాళ్లు వెల్లడించే జాబితా అర్హుల జాబితానా...? దరఖాస్తుదారుల జాబితానా...? అనేది వారికే స్పష్టం లేదు. సంక్షేమ పథకాల విషయంలో మంత్రుల మాట ఎవరికి వారే... యమునా తీరే అన్నట్టుగా తయారైంది.

ప్రభుత్వం సంక్షేమం విషయంలో తెలంగాణ ప్రజలను మోసం చేయకుండా ఎన్నికల్లో ఇచ్చిన అన్ని హామీలను నెరవేర్చే వరకు ప్రజల పక్షాన బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వాన్ని వదిలిపెట్టే ప్రసక్తే లేదు. ఆడలేక గజ్జలు బాలేవు అన్నట్టుగా మీకు పాలన చేతకాక బిఆర్ఎస్ పార్టీపై నిందలు వేయడం సరికాదు.

మహాత్మా గాంధీ పేరుతో గద్దెనెక్కిన ఈ డూప్లికేట్ గాంధీలకు, దద్దమ్మ కాంగ్రెస్ సర్కారుకు 420 హామీలు అమలు చేసే విధంగా ఆ మహాత్ముడు మంచి బుద్ధిని ప్రసాదించాలని కోరుకుంటున్నాం.

ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు జగన్,మంత్రి సత్యనారాయణ, నియోజకవర్గ యువజన విభాగం అధ్యక్షులు దూదిమెట్ల సోమేశ్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు విజయ్ రాంరెడ్డి, రుద్ర అశోక్ , పుప్పాల భాస్కర్, పోలే శ్రీకాంత్, బిఆర్ఎస్వి ప్రెసిడెంట్ దండుగుల అఖిల్, ఉపాధ్యక్షులు కొర్ర ప్రవీణ్ నాయక్, మహేష్, రతన్, రవి కిరణ్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి రావడానికి కాంగ్రెస్ పార్టీ ఎన్నో అలవిగాని హామీలను ఇచ్చి తెలంగాణ ప్రజలను మోసం చేసింది...



**సత్యమేవ జయతే - జోగులాంబ గద్వాల**

జోగులాంబ గద్వాల : రేవంత్ రెడ్డి ప్రభుత్వం 420 హామీలను అమలు చేసే వరకు బిఆర్ఎస్ పార్టీ పోరాటం ఆగదు.... జిల్లా కేంద్రంలో గాంధీ విగ్రహానికి వినతిపత్ర సమర్పణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జోగులాంబ గద్వాల జిల్లా బిఆర్ఎస్ పార్టీ నాయకులు బాసు హనుమంతు నాయుడు గారు

బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కురువ విజయకుమార్ డిక్లరేషన్ల పేరుతో,హామీల పేరుతో, గ్యారంటీల పేరుతో 420 బూటకపు హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చింది అని బాసు హనుమంతు నాయుడు అన్నారు...బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గారి ఆదేశాల మేరకు గురువారం గద్వాల జిల్లా కేంద్రంలో %దీ=హాం% నియోజకవర్గ అధ్యక్షుడు ఎండి.మాజ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గాంధీ విగ్రహానికి వినతిపత్రం సమర్పణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు....కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన 420 హామీలను అమలు చేయాలని గాంధీ విగ్రహానికి పార్టీ నాయకులతో కలిసి,వినతిపత్రం సమర్పించారు.....

- ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...

వంద రోజుల్లో ఇచ్చిన హామీలను అమలు చేస్తామని చెప్పి..420 రోజులైనా హామీలు అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైంది అని అన్నారు... ఇచ్చిన హామీలను అమలు చేయమంటే రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి తో పాటు కాంగ్రెస్ నేతలంతా అబద్ధాలు చెప్పి ప్రజలను మోసం చేసే ప్రయత్నం చేస్తున్నారు అని అన్నారు .. బీఆర్ఎస్ ప్రభుత్వం ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదంటూ అబద్ధాలు చెబుతున్నారు అని మండిపడ్డారు...మా కెసిఆర్ ప్రభుత్వంలో 6,47,479 నూతన రేషన్ కార్డులు జారీ చేశాము అని అన్నారు...అసలు మహాత్మా గాంధీ పేరుతో గద్దెనెక్కిన డూప్లికేట్ గాంధీలు ఇచ్చిన దొంగ హామీలు,వైఫల్యాలను ఎండగట్టాలి అని అన్నారు.రాహుల్ గాంధీ తెలంగాణ యువతకు హామీ ఇచ్చి 420 రోజులు గడిచిన విషయానీ బాసు హనుమంతు నాయుడు గుర్తు చేశారు.... ఇప్పటికైనా ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేసేలా కార్యాచరణ ప్రారంభించాలని డిమాండ్ చేశారు....తెలంగాణ ప్రజలను మోసం చేస్తామంటే ఊరుకోబోమని స్పష్టం చేశారు... అధికార పార్టీపై ఒత్తిడి తీసుకొస్తామని, ఆ పార్టీ మోసాలను ఎప్పటికప్పుడు ప్రజలకు గుర్తు చేస్తామని వెల్లడించారు....కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన 420 హామీలను అమలు చేసేవరకు బిఆర్ఎస్ పార్టీ పోరాటం ఆగదని బాసు హనుమంతు నాయుడు పేర్కొన్నారు...

ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు మోనేష్,మల్దకల్ మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు డి.శేఖర్ నాయుడు,గంజిపేట రాజు,శ్రీరాములు, పచ్చర్ల శ్రీనివాసులు,బీచుపల్లి,పరశు రాముడు,తిమ్మప్ప గౌడ్,ముని మౌర్య,శ్రీనివాస్,ఆటో ముక్బాల్,నక్క రవి,కురువ బజారి,వీరేష్ గౌడ్,గంగాధర్,ఆంజనేయులు,హనుమన్న,అఫ్రిద్,బషీర్,కామేష్,పార్టీ నాయకులు,కార్యకర్తలు,యూత్ సభ్యులు,బీఆర్ఎస్వి నాయకులు మరియు తదితరులు పాల్గొన్నారు.....

# చలో "విజయవాడకు" తరలిరండి



**సత్యమేవ జయతే - విజయవాడ** విజయవాడ : హలో"మహాజన" చలో విజయవాడ అన్న పిలుపుతో వచ్చే నెల 09 ఫిబ్రవరి 2025 న ఆదివారం చలో విజయవాడ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలియజేయుటకు ఎంతగానో సంతోషిస్తున్నాం మరియు ఆనందిస్తున్నాం, ఈ మహత్తర, మహెూన్నత స్ఫూర్తిదాయక కార్యక్రమం ద్వారా, మన జాతి ప్రయోజనాలు సహా తెలుగు రాష్ట్రల మరియు దేశ విశాల ప్రయోజనాలకు పాటుపడండని యావన్మందికి పిలుపునిస్తున్నాం మరియు తెలియజేస్తున్నాం. ఈ కార్యక్రమంలో ప్రధానంగా....

1. ప్రపంచ మేధావి, భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న, భారత జాతి ముద్దుబిడ్డ, బాబాసాహెబ్ డా.బీ.ఆర్.అంబేద్కర్ గారు సూచించిన మూడవ ప్రత్యామ్నాయ రాజకీయ సిద్ధాంతంపైన.
2. ఎస్సి , ఎస్టి వర్గీకరణ, క్రిమిలేయర్ మరియు ఇతర సంబంధంలేని అంశాలపై సుప్రీంకోర్టు వెలువరించిన తీర్పుపైన.
3. మన బీసి సహా మైనారిటీలు మరియు మహిళల అవకాశాలను ఇతరులు అడ్డగోలుగా, అడ్డదిడ్డంగా తింటున్న అంశాలపైన.
4. భవిష్యత్ కార్యాచరణపై కూడా చర్చించడం, సంభాషించడం మరియు విశ్లేషించడం జరుగుతుంది.

అదేసమయం, సందర్భంలో అందరినీకలుపుకొని ముందుకెళ్ళే బృహత్తర, మహత్తర మరియు మహెూన్నత రోడ్ మ్యాప్ కార్యక్రమాన్ని కూడా రూపొందించడం జరుగుతుందని.. ఈ మంచి అర్థవంతమైన, నిర్మాణాత్మకమైన మరియు ఆచరణాత్మకమైన కార్యక్రమానికి.. ఆయా సమూహాలు, సమాజాలు, తెగలు, తరగతులు, వర్గాలు మరియు కులాలు పెద్దఎత్తున, భారీఎత్తున హాజరై.. విజయవంతం చేయమని ఈ సందర్భంగా పిలుపునిస్తున్నాం మరియు విజ్ఞప్తికూడా చేస్తున్నాం. ఇటువంటి అత్యంత కీలకమైన, ముఖ్యమైన, విలువైన, ప్రాధాన్యత మరియు ప్రాముఖ్యతగల సందేశం.. అనేకమంది మన జాతి బిడ్డలకు చేరేలా, తెలిసేలా దయచేసి అందరికి పంపగలరు . నూతన ప్రజాస్వామిక విప్లవ జైభీములు మరియు బుద్ధవందనాలతో.....

# జాతిపిత మహాత్మగాంధీకి, ఆయన వర్ధంతి సందర్భంగా నివాళులు అర్పించిన ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ



మహాత్ముడు చూపిన సత్యం, అహింస, శాంతి మార్గాలను అందరూ ఆదర్శంగా తీసుకోవాలని ఈ సందర్భంగా మంత్రి సూచించారు."ఆరోగ్యమే మహాభాగ్యం" అని గాంధీ చెప్పిన మాటలను మంత్రి గుర్తు చేశారు. ప్రతి ఒక్కరూ ఆరోగ్యమైన జీవనశైలి అలవర్చుకోవాలన్నారు.

ప్రజల ఆరోగ్య పరిరక్షణకు ప్రభుత్వం తరపున అన్ని చర్యలు తీసుకుంటున్నామని మంత్రి గుర్తు చేశారు.దేశ చరిత్రలో అత్యంత ప్రముఖమైన ఆస్పత్రుల్లో ఒకటిగా ఉన్న ఉస్మానియా హాస్పిటల్ కోసం కొత్త భవనాలను అందుబాటులోకి తీసుకొస్తున్నామన్నారు.ఈ నెల 31న(రేపు) కొత్త ఉస్మానియాకు శంకుస్థాపన చేసుకోబోతున్నామని తెలిపారు.

# కాంగ్రెస్ పార్టీ ఏ ఒక్క హామీని అమలు చేయలేదు : వినయ్ సన్నీ గౌడ్




**సత్యమేవ జయతే - హైదరాబాద్** హైదరాబాద్ : రేవంత్ రెడ్డి ప్రభుత్వం420 రోజులు పూర్తి చేసుకున్నప్పటికి ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చకపోవడంతో ఆస్ట్రేలియాలో బీఆర్ఎస్ ఆస్ట్రేలియా నాయకులు విభిన్న తరహాలో నిరసన వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు బ్రిస్బేన్, సిడ్నీ, మెల్బోర్న్, కాంబెర్ర, అడిలైడ్ లాంటి నగరాలల్లో ప్లకార్డులు పట్టుకుని బీఆర్ఎస్ ఆస్ట్రేలియా అధ్యక్షుడు నాగేందర్ రెడ్డి ఆధ్వర్యంలో నిరసన వ్యక్తంచేశారు. ఈ సందర్భంగా యూత్ వింగ్ కన్వీనర్ వినయ్ సన్నీ గౌడ్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 420 రోజులు అయ్యినప్పటికి ఎన్నికలలో ఇచ్చిన ఏ ఒక్క హామీని కూడా నెరవేర్చ లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాలను మోసం చేసిందని మండిపడ్డారు. రాష్ట్రంలో అరాచక పాలన కొనసాగుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. విన్నీ తూముకుంట మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో హామీలిచ్చి కాంగ్రెస్ పార్టీ ప్రజల్ని మోసం చేసిందని, ఇప్పటికైనా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు.

సత్యమేవ జయతే



## రుణమాఫీ కాని రైతులకు బ్యాంకు నోటీసులు




**సత్య మేవ జయతే –మనూర్** రుణమాఫీ జరగని తమకు బ్యాంకు నుంచి నోటీసులు వస్తున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత ప్రభుత్వం రుణ మాఫీ చేస్తుందని ఆశపడితే నిరాశే మిగిలిందని వాపోతు న్నారు. ఎన్నికల సమయంలో రెండు లక్షల వరకు రుణమాఫీ చేస్తామని చెప్పారని.. కానీ ఆ మేరకు అమలు జరగలేదని ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రుణమాఫీ జరగని తమకు తెలంగాణ వికాస బ్యాంకు మనూర్ అధికారులు నోటీసులు మీద నోటీసులు పంపిస్తున్నారని తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మాఫీ కోసం ఎదురుచూస్తే అప్పు పెరుగు తుంది తప్పా.. మాఫీ పైన ప్రభుత్వం ఎలాంటి నిర్ణయం చెప్పడం లేదని మండి డుతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీ ప్రకారం రుణ మాఫీ చేసి రైతులకు ఆదుకోవాలని కోరుతున్నారు.

### కొల్లపుర్లో భారీ జన సందోహం ఈదమ్మ తల్లి అమ్మవారి ఊరేగింపు..

### పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే బీరం



**సత్యమేవ జయతే – కొల్లాపూర్** కొల్లాపూర్ : సురభి రాజుల సంస్థానంలో ప్రజలను ప్లేగు వ్యాధి నుండి కాపాడితే ఈదమ్మ తల్లికి గుడి నిర్మాణం చేపడతానని సురభి సంస్థానాధీశులు ముడుపు కట్టారు. దీంతో సంస్థానంలో ప్లేగు వ్యాధులు తగ్గడంతో సున్నపు గచ్చుతో అమ్మవారి విగ్రహం చేయించి ప్రతిష్టించారు. వందల సంవత్సరాల క్రితం ఈదమ్మ తల్లి కొల్లాపూర్ ప్రజలకే కాక సమీప గ్రామాల ప్రజలకు ఇలవేల్పుగా ఉన్నది. గత కొన్ని దశాబ్దాలుగా ఆలయం శిథిల వ్యవస్థకు చేరడంతో పాటు అమ్మవారి విగ్రహం కండనం జరిగింది. కండనం జరిగిన విగ్రహానికి పూజలు జరగడం ఆగమ శాస్త్రానికి విరుద్ధమని కొల్లాపూర్ ప్రజలు, రైతులు ఆలయ పునర్ నిర్మాణం చేపట్టడం కోసం ఎంతో ప్రయత్నించారు. ఎంతోమంది నాయకులు చుట్టు తిరిగిన ఆలయం పునర్నిర్మాణం కోసం ఎవరు ముందుకు రాలేదు. మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి దృష్టికి రావడంతో విగ్రహంతో పాటు నా సొంత నిధులతో ఆలయ పున:నిర్మాణం చేపడతానని ముందుకొచ్చి పనులు ప్రారంభించారు. మహాబలిపురంలో కృష్ణశిల రాయితో అమ్మవారి విగ్రహాన్ని తయారు చేయించారు. ఆలయ నిర్మాణ పనులు పూర్తి కావడంతో ఈ నెల 29న గణపతి పూజతో ఆలయ ప్రతిష్ట కార్యక్రమం ప్రారంభమైంది. రెండో రోజైన గురువారం నాడు వేలాది భక్త జన సందోహం మధ్యలో కొల్లాపూర్ పట్టణంలోని మాధవస్వామి ఆలయం నుంచి ఈదమ్మ తల్లి ఆలయం వరకు అమ్మవారి విగ్రహం ఊరేగింపు కన్నుల పండువగా కొనసాగింది. అమ్మవారి కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు దూరెడ్డి రఘువర్ధన్ రెడ్డిలు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. సందర్భంగా చిన్నారుల కోలాటంతో పాటు పోతురాజుల వేషాలు, డప్పు వాయిద్యాలు ప్రదర్శన అలరింపజేశాయి.

## జీతాల కోసం నల్లగొండలో మున్సిపల్ వర్కర్స్ ధర్నా



**సత్యమేవ జయతే : నల్గొండనల్గొండ :** కాంగ్రెస్ పాలనలో ఏ ఒక్కరు కూడా సంతోషంగా ఉండటం లేదు. ఇచ్చిన హామీలు నెరవేర్చ కుండా ప్రజలను మోసం చేయడంతో అన్ని వర్గాల ప్రజలు రోడ్ల మీదకు వచ్చి ఆందోళనలు చేపడుతున్నారు. తాజాగా నల్లగొండ మున్సిపాలిటీ వర్కర్స్ ఉద్యమబాట పట్టారు. మున్సిపాలిటీలో వర్కర్లకు రెండు నెలలకు సంబంధించిన జీతాలు ఇవ్వడం లేదు. అదేవిధంగా 9 నెలల ఏరియల్స్ ఇవ్వకపోవడంతో నేడు ఆందోళన చేపట్టారు. సిఐటియు, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. చాలిచాలని జీతాలతో అనేక ఇబ్బందులు పడుతున్నామన్నారు. నెలల తరబడి సాలరీ అందకపోవడంతో కుటుంబం గడువని పరిస్థితులు నెలకొన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారుల వెంటనే స్పందించి జీతాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేదంటే పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు.

### సలహాలు ఇవ్వాలి గాని బురద జల్లడం మానుకోవాలి

### ఖేడ్ శాసనసభ్యులుఘాటు హెచ్చరిక



**సత్యమేవజయతే నారాయణఖేడ్**నారాయణఖేడ్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గురువారం రోజు జరిగిన పత్రిక గోష్టిలో ఎమ్మెల్యే మాట్లాడుతూ బిఆర్ఎస్ నాయకులు వ్యక్తిగత విమర్శలు మానుకోవాలని లేనిపక్షంలో ఊరుకునే ప్రసక్తే లేదని హెచ్చరించారు గతంలో రాష్ట్రాన్ని దివాలా తీసిన బిఆర్ఎస్ నాయకులు ప్రభుత్వంపై కేవలం బురదజల్లేందుకే పని కట్టుకున్నారని విమర్శించారు ప్రతిపక్షాలు, ప్రతిపక్ష నాయకులు గానీ ప్రభుత్వానికి ప్రజలకు ఉపయోగకరమైన సలహాలు సూచనలు చేయాలని వ్యక్తిగత విమర్శలు మానుకోవాలని హెచ్చరిక జారీ చేశారు ఈ పత్రికా కార్యక్రమంలో ఖేడ్ పట్టణ మాజీ వైస్ చైర్మన్ శంకర్ సెట్, ఇతర నాయకులు మరియు పత్రిక విలేకరులు తదితరులు పాల్గొన్నారు

# రండి బాబూ రండీ.. సర్కారు కాలేజీల్లో చేరండి

**- సరికొత్త ప్రచారాన్ని ప్రారంభించిన ఇంటర్ బోర్డు**

**- రాష్ట్రంలోని అన్ని స్కూళ్లల్లో ప్రత్యేక క్యాంపెయిన్**

**- 50వేల అడ్మిషన్ల పెంపే టార్గెట్‌గా ప్రచారం**

**- జిల్లాకు ముగ్గురితో అకడమిక్ మానిటరింగ్ సెల్**



**సత్యమేవ జయతే – హైదరాబాద్** హైదరాబాద్ : సర్కారు జూనియర్ కాలేజీల్లో ఎన్‌రోల్‌మెంట్ పెంచేందుకు ప్రత్యేకంగా అడ్మిషన్ క్యాంపెయిన్‌ను చేపట్టాలని అధికారులు నిర్ణయించారు. జిల్లాకు ముగ్గురు చొప్పున అకడమిక్ మానిటరింగ్ ఆఫీసర్లను నియమించారు. ముగ్గురికి కొన్ని కాలేజీలు అప్పగించి ఆయా కాలేజీల్లో అడ్మిషన్లు పెంచేందుకు ప్రయత్నించాలని ఆదేశాలిచ్చారు. సర్కారు కాలేజీల్లోనే చేరండి.. ప్రయోజనాలు ఇవిగో అంటూ వారు ఇప్పటికే ప్రచారాన్ని ప్రారంభించారు. రాష్ట్రంలో 428 ప్రభుత్వ జూనియర్ కాలేజీలుండగా వీటిల్లో 3లక్షలకు పైగా సీట్లున్నాయి. అయితే ఈ విద్యాసంవత్సరం ఫస్టియర్‌లో 83వేల మంది మాత్రమే చేరారు. గతంలో లక్ష మందికి పైగా విద్యార్థులు చేరిన దాఖలాలున్నాయి. ఏటా ఎన్‌రోల్‌మెంట్ తగ్గుతున్నది. దీంతో తల్లిదండ్రులు, విద్యార్థులతో సమావేశాలు నిర్వహించి అడ్మిషన్ల పెంపుకోసం ఇప్పటి నుంచే ప్రయత్నాలు ప్రారంభించారు. మరో 50వేల అడ్మిషన్లు పెంచాలని టార్గెట్ పెట్టుకున్నారు. అంటే ఇప్పుడున్న అడ్మిషన్లకు అదనంగా 60శాతం అడ్మిషన్లు పెంచాలన్న లక్ష్యంతో పనిచేస్తున్నారు.

**ఫలితాలకు టార్గెట్..**

సర్కారు కాలేజీల్లో ఫలితాలు ఏ మాత్రం ఆశాజనకంగా లేవు. కొన్ని కాలేజీల్లో రాష్ట్ర సగటు ఉత్తీర్ణత కన్నా తక్కువగా ఉన్నది. దీంతో ఈ కాలేజీలను మూడు క్యాటగిరీలుగా విభజించారు. 20శాతం లోపు ఉత్తీర్ణత నమోదైన కాలేజీలను రెడ్‌జోన్, 40శాతంలోపు ఉత్తీర్ణత నమోదైన కాలేజీలను ఎల్లోజోన్, 40శాతం కంటే ఎక్కువ ఉత్తీర్ణత నమోదైన కాలేజీలను గ్రీన్‌జోన్‌గా విభజించారు. కాలేజీల్లో స్పెషల్ క్లాసులు నిర్వహిస్తున్నారు. మూడేండ్లల్లో సబ్జెక్టువారీగా, గ్రూపు, కాలేజీవారీగా ఫలితాలు అధ్యయనం చేస్తున్నారు. ప్రీ ఫైనల్ పరీక్షలు నిర్వహించి ఉత్తీర్ణతను బట్టి నష్టనివారణ చర్యలు చేపట్టనున్నారు.

**హాస్టల్ వసతి..**

ఇంటర్‌లో చేరిన విద్యార్థులకు హాస్టల్ వసతి సమస్యగా మారుతున్నది. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ కాలేజీ వసతి గృహాల్లో సీట్లు పరిమితంగా ఉండటం, హాస్టళ్లో సీటు రాకపోవడంతో విద్యార్థులు సర్కారు జూనియర్ కాలేజీల్లో చేరేందుకు ఇష్టపడటంలేదు. దీంతో ఇంటర్ విద్యా కమిషనరేట్ అధికారులు ఈ విషయంపై ప్రత్యేక చొరవ తీసుకుంటున్నారు. ఇంటర్ విద్యా డైరెక్టర్ కృష్ణ ఆదిత్య కలెక్టర్లతో మాట్లాడి కాలేజీ వసతిగృహాల్లో సీట్లు పెంచేందుకు ప్రయత్నిస్తున్నారు. సర్కారు కాలేజీల్లోని విద్యార్థులందరికీ హాస్టల్ సౌకర్యం కల్పించేందుకు ప్రయత్నిస్తున్నారు.

## రాహుల్ గాంధీ తన పేరు చివరన గాంధీ అనే పదాన్ని తీసేయాలి : వై సతీష్‌రెడ్డి

**వై సతీష్‌రెడ్డి**




**సత్యమేవ జయతే – మన్సూరాబాద్** మన్సూరాబాద్ : అడ్డగోలు హామీలు గుప్పిస్తూ, ప్రజలను వంచిస్తూ జాతిపిత పేరుకు అవమానం కలిగిస్తున్న రాహుల్ గాంధీ తన పేరు చివరన ఉన్న గాంధీ అనే పదాన్ని తొలగించుకోవాలని రెడ్కో మాజీ చైర్మన్, బీఆర్ఎస్ సోషల్ మీడియా కన్వీనర్ వై సతీష్‌రెడ్డి అన్నారు. సాధ్యం కానీ హామీలతో ప్రజలను కాంగ్రెస్ పార్టీ మోసం చేయడాన్ని నిరసిస్తూ గురువారం నాగోల్ చౌరస్తాలోని మహాత్మగాంధీ విగ్రహం ముందు ప్లకార్డులతో నిరసన ప్రదర్శన చేశారు.

ఈ సందర్భంగా వై సతీష్‌రెడ్డి మాట్లాడుతూ.. జాతిపిత పేరును కాంగ్రెస్ పార్టీ పాడు చేస్తున్నదని, పేరు చివరలో గాంధీ పేరు పెట్టుకుని పూర్తిగా అబద్దాలకే పరిమితమై మహాత్ముడికి చెడ్డపేరు తెస్తున్నదని విమర్శించారు. ఎన్నికలకు ముందు సాధ్యం కాని హామీలను ఇచ్చి ప్రజలను కాంగ్రెస్ పార్టీ మోసం చేసిందన్నారు. ఎన్నికల్లో 420 హామీలిచ్చి 420 రోజులు గడుస్తున్నప్పటికీ ఏ ఒక్క హామీని నెరవేర్చలేక పోయిందన్నారు. కాంగ్రెస్ పార్టీ హయంలో రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అగమ్యగోచరంగా తయారై అభివృద్ధి కుంటుపడిందని చెప్పారు.

రైతుబంధు, రైతు బీమాలు ఆగిపోవడంతో దిక్కుతోచని స్థితిలో రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కళ్యాణలక్ష్మిని నిలిపివేయడమే కాకుండా ఏటా 2 లక్షల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి యువతను కాంగ్రెస్ మోసం చేసిందన్నారు. బస్సుల సంఖ్యను పెంచకుండా ఉన్న బస్సులను తొలగించి ఉచిత ప్రయాణం పేరిట మహిళల ఆత్మ గౌరవాన్ని దెబ్బ తీశారన్నారు. ఇచ్చిన హామీలను నెరవేర్చలేని స్థితిలో ఉన్న కాంగ్రెస్ పార్టీకి ప్రజలు బుద్ధి చెప్పే సమయం ఆసన్నమైందని చెప్పారు. ఈ కార్యక్రమంలో నాగోల్ డివిజన్ బీఆర్ఎస్ మాజీ అధ్యక్షుడు సతీష్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఫ్రీ బస్సు వల్ల టీజీఎస్ఆర్టీసికి 2500 కోట్ల నష్టం.. రేవంత్ సర్కార్ ఒక్క పైసా ఇవ్వలేదు

**- ఒక సంవత్సరంలోనే లో 2500 కోట్లు నష్టం వచ్చిందని ఆరోపణలు**

**- కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్క రూపాయి ఇవ్వలేదని ఆగ్రహం**



**సత్యమేవ జయతే – తెలంగాణ రాష్ట్రం** తెలంగాణ రాష్ట్రం : కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండో రోజే.. మహాలక్ష్మి పథకం కింద మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం సౌకర్యాన్ని అమల్లోకి తీసుకొచ్చిన విషయం తెలిసిందే. కాగా.. ఈ పథకం మొదటి రోజు నుంచి ఇప్పటివరకు ఏదో ఓ రకంగా వార్తల్లో నిలుస్తూనే ఉంది. మొదట్లో ఆర్టీసీ సిబ్బందిపై దాడులు జరగ్గా.. ఆ తర్వాత సీట్ల కోసం మహిళా ప్రయాణికులే తమలో తాము దాడులు చేసుకున్న వీడియోలు తెగ వైరల్ అయ్యాయి. కాగా.. ఇప్పుడు పరిమితికి మించి ఎక్కుతుండటంతో డ్రైవర్లు, కండక్టర్లు.. తీవ్ర అసహనానికి లోనవుతున్న సంఘటనలు వెలుగు చూస్తున్నాయి. ఇదంతా ఒక ఎత్తయితే.. ఈ పథకంపై టీజీఎస్ ఆర్టీసీ డిపార్ట్ మెంట్‌కు చెందిన వాళ్లే.. విమర్శలు గుప్పిస్తుండటం ఇప్పుడు సర్వత్రా చర్చనీయాంశంగా మారింది. కాంగ్రెస్ ప్రభుత్వం విజయవంతంగా అమలు చేస్తున్న ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం వల్ల.. ఆర్టీసీ బస్సుల్లో ఆక్యుపెన్సీ 100 శాతానికి పెరిగిందని.. కొన్ని బస్సుల్లో 120 శాతం కూడా ఉంటుందని సంస్థ అధికారులు చెప్తున్నారు. రికార్డు స్థాయిలో రోజుకు 20 లక్షల మంది ప్రయాణికులు ఆర్టీసీ ద్వారా ప్రయాణాలు సాగిస్తున్నట్టుగా చెప్తున్నారు. కాగా.. ఇందులో 70 శాతం మంత్రి మహిళలే కావటం గమనార్హం. అయితే.. ఈ ఉతిత బస్సు పథకం కింద.. మహిళలకు జీరో టికెట్ ఇస్తుండగా.. వాటికి డబ్బులను ప్రభుత్వం చెల్లిస్తుంది.

అయితే.. బస్సుల్లో మహిళల ఉచిత ప్రయాణానికి సంబంధించి దాదాపు రూ. 2500 కోట్ల నిధులను సంస్థకు రేవంత్ రెడ్డి సర్కారు తక్షణం చెల్లించాలని టీజీఎస్ ఆర్టీసీ స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీ. శ్రీనివాస్ రావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. హైదరాబాద్‌లో సుందరయ్య కళానిలయంలో ఫెడరేషన్ రాష్ట్ర విస్తృతస్థాయి సమావేశంలో మాట్లాడిన శ్రీనివాస్ రావు కీలక వ్యాఖ్యలు చేశారు.

ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణంతో సంస్థకు ఆరు నెలలుగా రోజుకు సుమారు రూ.15 కోట్ల చొప్పున నష్టం వాటిల్లుతోందన్నారు. ఈ ఫ్రీ బస్సు పథకం వల్ల ఆర్టీసీకి 6 నెలల్లో రూ. 2,500 కోట్ల నష్టం వాటిల్లిందని ఆరోపించారు. కాగా.. కాంగ్రెస్ ప్రభుత్వం టీజీఎస్ఆర్టీసీకి ఫ్రీ బస్సు పథకానికి సంబంధించిన డబ్బుల్లో ఒక్క రూపాయి ఇవ్వలేదని శ్రీనివాస్ రావు పేర్కొన్నారు. శ్రీనివాస్ రావు చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు సర్వత్రా చర్చనీయాంశంగా మారాయి.

## ఓ మహాత్మా ఈ అసమర్థ కాంగ్రెస్ ప్రభుత్వానికి కళ్ళు తెరిపించు -చేవెళ్ల విట్టల్



సత్యమేవ జయతే– రాయికోడుసంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండల కేంద్రంలోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద జాతి పిత మహాత్మ గాంధీ ఫోటో పెట్టి అయన వర్ధంతి సందర్భంగా మండల బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఈ కాంగ్రెస్ పార్టీ అసమర్థ పాలనను నిరసిస్తూ, వినతి పత్రాన్ని అందించారు. ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికి కళ్ళు తెరిపించు, ఈ చేతకాని, దద్దమ్మ, ప్రభుత్వానికి దారి చూపించి, మంచి బుద్దిని ప్రసాదించుమని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు చేవెళ్ల విట్టల్, బ్యాక్ చైర్మన్ వరుణ్, వరం వైస్ చైర్మన్ తుకారాం, యువత అధ్యక్షులు అంజి ముదిరాజ్, రాయికోడ్ గ్రామ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మల్లేష్, సాంసన్ రమేష్, అసిఫ్ తదితరులు పాల్గొన్నారు.

## 3నెలలుగా రాని ఉపాధి హామీ సిబ్బంది వేతనాలు



సత్యమేవ జయతే –రాయికోడ్ంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయ ఈజీఎస్ సిబ్బంది గత మూడు నెలలుగా వేతనాలు చెల్లించక పోవడంతో గురువారం నాడు స్థానిక కార్యాలయంలో ఎంపిడిఓ మాసూద్ షరీఫ్ కు వినతి పత్రాన్ని అందించారు.వారికి మూడు నెలలుగా వేతనాలు రాకపోవడంతో పిల్లల స్కూల్ ఫీజులు,ఈఎంఐలు,ఇంటి అద్దెలు,నిత్యావసర వస్తువులు ఇతరములు కట్టలేక ఇబ్బందులు పడుచున్నారు.రాత్రింభవళ్లు నిద్రలు మాని గత 20రోజుల నుండి ఇచ్చిన టార్గెట్ ను కూడా పూర్తి చేశారు.సెలవు దినాలలో కూడా వారు ఇచ్చిన పనిని పూర్తి చేశారు.ఐనప్పటికి ఇప్పటివరకు వేతనాలు విడుదల కాలేవు గత సంవత్సరం ముఖ్యమంత్రి గారు వీరికి మినిమం పే స్కేల్ అమలు చేస్తామని చెప్పారు కానీ ఇప్పటి వరకు కార్యరూపం దాల్చలేదు.పే స్కేల్ అమలు చేయకపోగా నవంబర్ నుండి 3నెలల వేతనాలను కూడా విడుదల చేయలేదు,తక్షణమే వారికి రావలిసిన పెండింగ్ వేతనాలను విడుదల చేయాలని లేని పక్షంలో విధిలేని పరిస్థితిలో సమ్మెకు వెళ్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈసి విష్ణు వర్ధన్, టెక్నీకల్ అసిస్టెంట్స్ రమేష్, తుక్కప్ప, వరప్రసాద్, మురళి, పవన్ మరియు కంప్యూటర్ ఆపరేటర్స్ శ్రీనివాస్, విట్టల్ తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయ నిధి పేద ప్రజలకు గొప్ప వరం

## నాలుగు లక్షల పది వేల రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ పత్రాన్ని పంపిణీ చేసిన పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ



**సత్యమేవ జయతే -శేరిలింగంపల్లి**

వివేకానంద నగర్ డివిజన్ పరిధిలోని వెంకటేశ్వర నగర్ కాలనీ కి చెందిన మల్లారెడ్డి గారికి అత్యవసర వైద్య చికిత్స నిమిత్తం సీఎం రిలీఫ్ ఫండ్ కు దరఖాస్తు చేసుకొనగా ముఖ్య మంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన 4,10,000/- నాలుగు లక్షల పదివేల రూపాయల ఆర్థిక సహాయానికి సంబంధించిన సీఎం రిలీఫ్ ఫండ్ మంజూరి పత్రాన్ని బాధిత కుటుంబానికి అందచేసిన పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ ఈ సందర్భంగా పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి పేద ప్రజలకు గొప్ప వరం అని

1.వివేకానంద నగర్ డివిజన్ పరిధిలోని వెంకటేశ్వర నగర్ కాలనీ కి చెందిన మల్లారెడ్డి గారికి అత్యవసర వైద్య చికిత్స నిమిత్తం సీఎం రిలీఫ్ ఫండ్ కు దరఖాస్తు చేసుకొనగా ముఖ్య మంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన 4,10,000/- నాలుగు లక్షల పదివేల రూపాయలుగా మంజూరి అయినవి అని పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ తెలియచేసారు. ప్రజాక్షేమమే ప్రభుత్వ లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందని, గౌరవ ముఖ్యమంత్రి వర్యులు శ్రీ రేవంత్ రెడ్డి గారు పేదల పక్షపాతి అని %ూాజ% చైర్మన్ గాంధీ గారు పునరుద్ఘాటించారు . అదేవిధంగా ముఖ్యమంత్రి సహాయ నిధి నిరంతరం సేవలను అందిస్తూ ఆపదలో ఉన్న వారికి ఆపన్న హస్తంలా ఆదుకుంటున్నదని, అనారోగ్యంకు గురై ఆర్థిక స్థోమత లేక ఆసుపత్రిలో చికిత్స పొందిన నిరుపేదలకు , అభాగ్యులకు అండగా..సీఎం సహాయ నిధి ఆర్థిక భరోసా నిస్తుందని.. %ూాజ% చైర్మన్ గాంధీ గారు ఈ సందర్భంగా తెలియచేశారు.ఈ సందర్భంగా వైద్య చికిత్స కి సహకారం అందించిన పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేస్తున్నాము అని బాధితుల కుటుంబ సభ్యులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, ఇబ్రహీం, సత్యం గుప్తా, అంకరావు, అమర్ ,కరుణాకర్, హరికృష్ణ , కరణ్ సింగ్ మరియు తదితరులు పాల్గొన్నారు.




**సత్యమేవ జయతే -శేరిలింగంపల్లి** 31.01.2025 శుక్రవారం ఉదయం 10:00 గంటలకు, పీఏసీ చైర్మన్, శేరిలింగంపల్లి శాసన సభ్యులు ఆరెకపూడి గాంధీ , గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి శేరిలింగంపల్లి డివిజన్ కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ మరియు జిహెచ్ఎంసి, ఇరిగేషన్ అధికారులు కలిసి రూ.28 కోట్లు 45 లక్షల రూపాయల వ్యయంతో నల్లగండ్ల చెరువు అలుగు నుండి బీహెచ్ఈఎల్ చౌరస్తా గ్యాస్ గోడౌన్ నాల వరకు ఆర్సీసీ బాక్స్ డ్రైన్ నిర్మాణం పనులకు శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొననున్నారు కావున గచ్చిబౌలి డివిజన్ పరిధి లోనీ రాష్ట్ర,జిల్లా,సీనియర్ నాయకులు,డివిజన్ నాయకులు,మహిళా నాయకురాలు, కార్యకర్తలు,కాలనీ అసోసియేషన్ ప్రతినిధులు,పాత్రికేయ మిత్రులు,కాలనీ వాసులకు,బస్తి వాసులు,తప్పకుండా హాజరై కార్యక్రమం ను విజయవంతం చేయగలరని మనవి

# బీకేర్‌ఫుల్.. ఆ యూపీఐ పేమెంట్స్ పనిచేయవు.. కారణమిదే!

**నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా కొత్త నిబంధనలు**

**ఇకపై యూపీఐ లావాదేవీ ఐడీలో స్పెషల్ క్యారెక్టర్స్ ఉండకూడదు**

**ఒకవేళ ఉంటే.. నిలిచిపోనున్న అలాంటి యూపీఐ లావాదేవీలు**

**ఈ విషయమై ఇప్పటికే యూపీఐ ఆపరేటర్స్‌కు ఎన్‌పీసీఐ కీలక ఆదేశాలు**

**సత్యమేవ జయతే -శేరిలింగంపల్లి** నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎన్‌పీసీఐ) కొత్త నిబంధనల ప్రకారం, యూపీఐ లావాదేవీ తాలూకు ఐడీలో స్పెషల్ క్యారెక్టర్స్ ( కలిగి ఉంటే.. అలాంటి యూపీఐ లావాదేవీలు సక్సెస్ కావు. ట్రాన్సాక్షన్ ఐడీలో ప్రత్యేక అక్షరాలు లేకుండా ఆల్ఫాన్యూమరిక్ (ఇంగ్లిష్ అక్షరాలు, నంబర్లు)తోనే ఐడీలు జనరేట్ చేయాలని యూపీఐ ఆపరేటర్స్‌ను ఇప్పటికే ఎన్‌పీసీఐ ఆదేశించింది. ఈ మేరకు జనవరి 9న ఓ ప్రత్యేక సర్క్యులర్‌ను జారీ చేసింది. లేనిపక్షంలో ఫిబ్రవరి 1వ తేదీ నుంచి ఆయా లావాదేవీలు ఆగిపోతాయని స్పష్టం చేసింది. కాగా, ఈ ఆదేశాలను పాటించని యాప్స్ ద్వారా వినియోగదారులు ట్రాన్సాక్షన్ చేయలేరు. నకిలీ ఐడీలను నివారించడంతో పాటు లావాదేవీలను సులభంగా ట్రాక్ చేయడానికే ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఎన్‌పీసీఐ వెల్లడించింది. ఇక యూపీఐ లావాదేవీలు రోజురోజుకీ అంతకంతకూ పెరుగుతున్నాయి. ఎన్‌పీసీఐ డేటా ప్రకారం యూపీఐ ట్రాన్సాక్షన్స్ సంఖ్య 2024 డిసెంబర్‌లో 16.73 బిలియన్లకు చేరుకుంది. ఇది నవంబర్‌లో 15.48 బిలియన్లతో పోలిస్తే 8 శాతం పెరుగుదలను నమోదు చేసింది. కాగా, డిసెంబరులో ఈ లావాదేవీల మొత్తం విలువ రూ.23.25 లక్షల కోట్లకు చేరుకోగా, అంతకు ముందు నెలలో రూ.21.55 లక్షల కోట్లుగా ఉంది. అలాగే రోజువారీ సగటు లావాదేవీల సంఖ్య కూడా నవంబర్‌లో 516.07 మిలియన్ల నుంచి డిసెంబర్‌లో 539.68 మిలియన్లకు పెరిగింది.

# విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలి











## -పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ

**సత్యమేవ జయతే -శేరిలింగంపల్లి**

ప్రఖ్యాత స్వచ్ఛంద సంస్థ అయిన సాయి సేవా సంఘ్ వారి ఆధ్వర్యంలో ముసాపేట హెచ్.పి రోడ్డు లో గల శ్రీ సత్య సాయి విద్యామందిర్ పాఠశాల వార్షికోత్సవం కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించిన పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ ఈ సందర్భంగా పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ మాట్లాడుతూ శ్రీ సత్య సాయి విద్యామందిర్ పాఠశాల చాలా ప్రాముఖ్యత గల పాఠశాల అని ఎంతో మంది పేద మరియు అనాథ విద్యార్థులకు ఉచిత చదువుతో పాటు వసతి సౌకర్యం కూడా కల్పిస్తూ ఒక కుటుంబం లాగా స్వంత పిల్లలుగా వారి ఆలనా పాలన చూసుకుంటూ గొప్ప చదువులు అందిస్తూ వారి ఉజ్వల భవిష్యత్తు కు తోడ్పడుతున్న పాఠశాల నిర్వాహకులను ప్రత్యేకంగా అభినందిస్తున్నాను అని, మంచిగా చదువుకొని మంచి భవిష్యత్తు తో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, మంచి పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని, సమాజం కోసం పనిచేసి పది మందికి ఆదర్శంగా నిలవాలని పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ, తెలియచేశారు.

శ్రీ సత్య సాయి విద్యా మందిర్ పాఠశాలలో బోధన కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా బోధన చేస్తుంది అని ,విద్యార్థులకు మంచి చదువుతో పాటు ,సాంస్కృతిక కార్యక్రమాలు, క్రమశిక్షణ, యోగ , ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ పెట్టెలా మంచి వాతావరణం కల్పించడం జరిగినది అని , విద్యార్థులు మంచి ప్రణాలికతో కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, చదవలనే తపన ,కష్టపడేతత్వం ,క్రమ శిక్షణ ఉంటే ఎంతటి విజయం అయిన స్వంతం అవుతుంది అని పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ




తెలియచేశారు. ఎమ్మెల్యే గాంధీ గారు పిల్లలు మరియు సిబ్బందితో సంభాషించారు, సంస్థ యొక్క లక్ష్యం మరియు కార్యకలాపాలపై అవగాహన పొందారు. సాయి సేవా సంఘ్ 35 సంవత్సరాలుగా అనాథ మరియు వెనుకబడిన పిల్లలకు, ముఖ్యంగా ఆడపిల్లలకు ఉచిత నివాస మరియు విద్యా సౌకర్యాలను అందిస్తోంది. సంస్థ యొక్క ప్రయత్నాలు విద్య, ఆరోగ్య సంరక్షణ మరియు సమాజ సేవల ద్వారా మహిళలకు సాధికారత మరియు సమాజానికి సేవ చేయడంపై దృష్టి సారించాయి.ఈ యువ మనస్సుల భవిష్యత్తును రూపొందించడంలో కీలక పాత్ర పోషిస్తున్న ఇటువంటి కార్యక్రమాలకు మద్దతు ఇవ్వడం యొక్క ప్రాముఖ్యతను ఎమ్మెల్యే గాంధీ పర్యటన హైలైట్ చేసింది. సంస్థ యొక్క నిరాశ్రయులైన మహిళల గృహం, అనాథ మరియు అణగారిన పిల్లల కోసం పాఠశాల మరియు అనాథాశ్రమం కోసం బాలికల బలహీన జనాభా అవసరాలను తీర్చడానికి వారి సమగ్ర విధానానికి కొన్ని ఉదాహరణలు. సాయి సేవా సంఘ్ యొక్క లికమ్యూనిటీ సర్వీసెస్‌లిలో వైద్య శిబిరాలు, ఆహారం మరియు వసతి మరియు కోవిడ్-19 సహాయక చర్యలు కూడా ఉన్నాయి, సమాజ శ్రేయస్సు పట్ల వారి నిబద్ధతను ప్రదర్శిస్తాయి.అసంఖ్యాక వ్యక్తుల జీవితాలపై సానుకూల ప్రభావం చూపడంలో సంస్థ అంకితభావం మరియు కృషిని గుర్తించడానికి ఈ సందర్శన ఒక అవకాశంగా నిలుస్తుంది అని తెలియచేశారు.విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించినాయి.

ఈ కార్యక్రమంలో సత్య సాయి సేవ సంఘ్ సెక్రెటరీ అరుణ, సాయి , వర్మ స్టీల్ సీఈఓ వర్మ, ప్రదీప్ మరియు ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# అహింసా మార్గంలో నడిచి, సత్యాన్ని ఆయుధంగా మార్చి దేశానికి స్వాతంత్ర్యం అందించిన గొప్ప వ్యక్తి జాతిపిత మహాత్మా గాంధీ



**సత్యమేవ జయతే -శేరిలింగంపల్లి** మంత్రుల నివాస ప్రాంగణంలో పొన్నం ప్రభాకర్ అధికారిక నివాసంలో జాతిపిత మహాత్మ గాంధీ వర్ధంతి సందర్భంగా మంత్రులు పొన్నం ప్రభాకర్ దుద్దిళ్ళ శ్రీధర్ బాబు , పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ,ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి , శాసన మండలి చీఫ్ విప్ ,ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి రాజ్యసభ సభ్యులు శ్రీ అనిల్ కుమార్ యాదవ్ , ఎమ్మెల్సీలు బాను ప్రసాద్ కోదండరాం ప్రభాకర్ ఎమ్మెల్యేలు ప్రకాష్ గౌడ్ దానం నాగేందర్ శ్రీ గణేష్ గార్ల తో కలిసి జాతిపిత మహాత్మ గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించినపీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ .ఈ సందర్భంగా పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ మాట్లాడుతూ అహింసా మార్గంలో నడిచి, సత్యాన్ని ఆయుధంగా మార్చి దేశానికి స్వాతంత్ర్యం అందించిన గొప్ప వ్యక్తి జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా ఆయనకు నా హృదయపూర్వక నివాళులు తెలియచేస్తున్నాను అని,అహింస ఆయుధంగా, సత్యం, ధర్మం, సైన్యంగా స్వాతంత్ర పోరాటానికి దిక్సూచి మహాత్ముడు అని ,వారి జీవనమే జాతికి సందేశం అని, ప్రతి పేదవాడి పెదాలపైన చిరునవ్వు చూడాలనే సంకల్పంతో వారి మార్గంలో పయనిస్తూ, వారి ఆశయాలను ఆదర్శాలను కొనసాగిస్తుందని స్పష్టం చేశారు .

ప్రతి ఒక్కరూ మహాత్ముడు చూపిన బాటలో నడవాలని ఆయన ఆకాంక్షించారు. అహింస మార్గం లో గాంధేయమార్గం లో దేశానికి స్వాతంత్రం సాధించిన మహాత్ముడుగాంధీఅని,పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ చెప్పడం జరిగినది.హాచేత కర్రబట్టి, నూలు వడకి, మురికివాడలు శుభ్రం చేసి, అన్ని మతాలు , కులాలు ఒకటే అని చాటి, ఆ మహాత్ముడు రవి అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యాన్ని భారత దేశం నుండి పారదోలి దేశానికి స్వాతంత్ర్యాన్ని అందించిన మహానుభావుడు మహాత్మగాంధీగారు అని పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ చెప్పడం జరిగినదిహౌఈ రోజు స్వాతంత్రం అనుభవిస్తున్నామంటేహౌఅది ఆ మహాత్ముడి కృషి ఫలితమే అని సత్యాగ్రహం ,అహింస ,నిజాయితీహావంటి మార్గాలను ఎంచుకొని అటువైపుగా ప్రజలను భాగస్వామ్యం చేసి మన దేశానికి స్వాతంత్రం తీసుకొచ్చిన గొప్ప మహోన్నతవ్యక్తి మహాత్మాంధీఅని పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ ఆరెకపూడిహౌాంధీహౌారు తెలియచేసారు. మహాత్ముడు చూపిన బాటలో అందరు నడవాలని,గాంధీహౌాపిన మార్గంలో యువత ముందుకు సాగాలి అని పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ పిలుపునివ్వడం జరిగినదిశాంతియుత మార్గం ద్వారానే ఏదైనా సాధించవచ్చు అని , ప్రతి ఒక్కరు మహాత్ముడి ని ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగినప్పుడే దేశం సర్వోన్నతి చెందుతుంది అని పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ తెలియచేసారు.

# రైతు భరోసా.... రైతులకు ఏందీ ఈ గోస



నా పేరు బోయ రాములు నా గ్రామం చక్రంపల్లి మండలం మూమెంట్ పేట్ నాకు ఒక ఎకరా భూమి ఉంది ఇప్పటివరకు నా ఎకరా భూమికి రైతు భరోసా డబ్బులు రాలేవు. తీవ్ర ఇబ్బందులు పడుతున్నాము. ఇప్పటికీ వరి నాటు వేసే వాళ్ళము కానీ డబ్బులు లేక వరి నాటు వేసే భూమిగా మారింది. ప్రభుత్వం స్పందించి నాకున్నటువంటి ఒక ఎకరా భూమికి రైతు భరోసా డబ్బులు వేయగలరని కోరుతున్నాను



ఎం. ఏం మల్లేష్ మనూర్ గ్రామం,మండలం మనూరు, నాకు రెండు ఎకరాల భూమి ఉంది ఇప్పుడు వరకు రైతు భరోసా అందలేదు. ప్రభుత్వం హామీలు ఇస్తుంది కానీ వాటిని అమలు పరచడంలో ఫెయిల్ అవుతుంది తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు రైతు భరోసా పైన దూకుడు పెంచాలని కోరుతున్నాము.



బి.రామచందర్

గ్రామం చక్రంపల్లి మండలం మోమిన్పేట్ నాకున్నటువంటి 38 గుంటలో భూమికి రైతు భరోసా డబ్బులు రాలేవు ప్రభుత్వం వెంటనే స్పందించి నాకు రైతులు సకాలంలో వెంటనే నా అకౌంట్ లో వేయగలరని కోరుతున్నాను.



సన్నకారు రైతు
పేరు: బషీర్ సాబ్
భూమి విస్తీర్ణం : 2 .13 ఎకరాలు గ్రామం :జుజాల్ పూర్
మండలం :నారాయణఖేడ్ రైతు భరోసా : రాలేదు

రైతుబరస్ రాక తీవ్ర ఇబ్బందులు పడుతున్నాము. సీఎం రేవంత్ రెడ్డి గారు ఆయన క్యాబినెట్ అందరూ మా సన్నగా రైతుల పైన ప్రతి ఒక్క రైతుల పైన దయ తలచి రైతు భరోసా పథకము ప్రతి ఒక్కరికి వేయాలని కోరుతున్నాము.



నాగనాథ్ మావి నెల్లి గ్రామం మండల్ నాగలిగిద్ద 3.32 గుంటలు భూమి ఉంది అయినా నాకు రైతు భరోసా రాలేదు, పండించిన పంటలకు కూడా పెట్టుబడి రావడం లేదు అప్పుల పాలవుతున్నాము. ప్రభుత్వం రైతు భరోసా ద్వారా ఏమైనా సహాయం సహకారాలు అందిస్తదేమో అని ఆశగా ఎదురు చూస్తే మా ఆశలు ఆడి అసలు అవుతున్నాయి. నిరాశ చెందుతున్నము. ప్రభుత్వం వెంటనే స్పందించి రైతు భరోసాను పైలట్ ప్రాజెక్టు కింద కాకుండా ప్రతి ఒక్క గ్రామానికి వెంటనే ప్రతి ఒక్క రైతు ఖాతాలో రైతు భరోసా డబ్బులు జమ చేయగలరని కోరుతున్నాను.



పేరు : నారాయణ నాయక్
గ్రామం : పిప్రీ
మండలం: నారాయణఖేడ్

4.15 ఎకరాలు, నాకు ఇంకా రైతు భరోసా పొలంలో జొన్న వేసుకుందాం అనుకున్నా వరి నాటేసుకుందాం అనుకున్నా డబ్బులు లేక చాలా తీవ్ర ఇబ్బందులు పడుతున్న ప్రభుత్వం గతంలో టిఆర్ఎస్ ప్రభుత్వం వేసినట్టుగా రైతు భరోసా అమౌంట్ వేయాలని కోరుతున్నాను

కుటుంబానికి న్యాయం చేయాలని కోరుతున్నారు.

ꢀతెలంగాణ రాష్ట్రంలో24 గంటల త్రీఫేస్ కరెంటు ఉండేది, రేవంత్ ప్రభుత్వం వచ్చాక 17 గంటలకు త్రీఫేస్ కరెంటు కుదింపు అందులో మళ్ళీ కరెంటు కోతలు న్యాయం తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత రాష్ట్రంలో కరెంటు కోతలు చాలా ఉండేవి రాష్ట్రానికి పెట్టుబడులు గాని కంపెనీలు గాని కరెంటు లేక పరిశ్రమలు వచ్చేవి కావు కానీ తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత సీఎం కేసీఆర్ అధికారంలోకి వచ్చిన తర్వాత 24 గంటల కరెంటును అమలుపరిచాడు. అనంతరం రాష్ట్రానికి ఎన్నో పారిశ్రామిక వేత్తలు తెలంగాణపై ముగ్గు చూపి ఎన్నో పరిశ్రమలను ఇక్కడ నెలకొల్పారు ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రా వచ్చిన వెంటనే 24 గంటల కరెంటును 17 గంటలకు కుదించి ఇందులో మళ్ళీ కోతలను విధిస్తున్నారు. దీని ద్వారా రాష్ట్రానికి వచ్చే పరిశ్రమలు కూడా వెళ్లిపోయే అవకాశాలు కూడా ఉన్నాయని పలువురు మేధావులు ఈ విషయాలను పలువురుతో చర్చిస్తున్నారు. కాబట్టి ఇప్పటికైనా యంగ్ డైనమిక్ లీడర్ సీఎం రేవంత్ రెడ్డి ఇవన్నీటి పైన పునరాలోచించి రాష్ట్రాన్ని ముందడుగు తీసుకువచ్చి రాష్ట్ర అభివృద్ధికి సహకరించి అన్ని పథకాలు అమలు చేసి ప్రతి ఒక్కరి కష్టంలో నేనున్నానంటూ ముందుకు వచ్చి తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి పదంలో నడిపిస్తాడని ప్రతి ఒక్కరం మనందరం కోరుకుందాం.











# కామగ్రీవుని విద్యలు

మణిసిద్ధుడు అనే యతి తన దగ్గరున్న మణి ప్రభావంతో లోకంలో జరిగే సంగతులన్నీ తెలుసుకోగలడు. ఆయన తనకు తోడుగా కాశీకి వస్తున్న గోపాలుడికి దారిమధ్యలో కనిపించిన వింతలన్నిటి వెనుక ఉండే కథలను వివరిస్తుంటాడు. ఈ కాశీమజిలీ కథలను పన్నెండు సంపుటాలుగా మధిర సుబ్బన్న దీక్షితులు రచించారు. ప్రస్తుతం మీరు చదవబోయేది ఆరో సంపుటంలోని కథ.

అది విప్రకూటమనే గ్రామం. ఆ గ్రామవీధుల్లో దాదాపు మిట్టమధ్యాహ్నం కావస్తుండగా అరవై ఏళ్లకు పైబడిన వృద్ధుడొకడు చేతికర్ర సాయంతో నడుస్తున్నాడు. అతని పేరు కామగ్రీవుడు. ఆ గ్రామానికి కొత్తవాడు. అతను బాటవెంట నడుస్తుంటే ఒకచోట ఒక ఇంటివద్ద పన్నెండేళ్ల బాలిక ఆడుకుంటూ కనిపించింది. ఆమెను చూస్తూనే కామగ్రీవుడు మనసులో.. 'ఓహో! ఎంత చక్కగా ఉంది?! ఈమెను పెళ్లాడితే ఆరు నెలలకే కాపరానికి వస్తుంది. ఏడాది లోపులోనే పిల్లలను ఎత్తుకోవచ్చు' అనుకున్నాడు. ఆ పిల్ల దగ్గరికి వెళ్లి.. "బాలామణీ! నీ పేరేమిటి? ఈ ఇల్లు మీదేనా?! ఈ పూట నాకు భోజనం పెట్టగలవా?" అని ప్రశ్నించాడు.



"నాపేరు సావిత్రి తాతగారూ! ఒక్కపూటేమి?! పది దినాలైనా మీరు మా ఇంట ఉండవచ్చు" అంటూ చేయి పట్టుకుని, ఆ బాలిక అతణ్ని లోనికి తీసుకువెళ్లింది.'తాతా!' అన్నందుకు మనసులో నొచ్చుకున్నాడు కామగ్రీవుడు. కాళ్లు కడుక్కోవడానికి నీళ్లిస్తే పట్టుతప్పి చెంబు చెయ్యిజారిపోయింది. ఆ పిల్ల మరోసారి నవ్వి.. "బాగా అలసిపోయినట్లున్నారు తాతగారు!" అంటూ తానే అతని కాళ్లు కడిగింది.తనను పదేపదే 'తాతా!' అనడంతో ఉడుక్కుంటూ.. "నేను మరీ అంత ముసలివాణ్ని కాదే పిల్లా! అది సరే కానీ, నా ఎరుకలో ఒక మంచి సంబంధం ఉంది. పెళ్లాడతావా?" అని అడిగాడు కామగ్రీవుడు.

పెళ్లి మాటెత్తడంతో సావిత్రి సిగ్గుపడి లోపలికి వెళ్లిపోయింది. ఆమె తండ్రి అయిన భట్టపాదుడు వచ్చి, కామగ్రీవుడికి అతిథి సత్కారాలు చేశాడు. భోజనాదికాలు పూర్తయిన తరువాత నడవలో కూర్చోబెట్టి..

"ఏదో సంబంధం ఉందని మా అమ్మాయితో చెప్పారట. వివరాలు చెబుతారా?" అని అడిగాడు భట్టపాదుడు.

అందుకు కామగ్రీవుడు.. "ఇక్కడ కాదు. మనకు కొంత రహస్యమైన ప్రదేశం కావాలి" అన్నాడు. భట్టపాదుడు సంశయిస్తూనే అతణ్ని ఒక గదిలోకి తీసుకువెళ్లాడు. అక్కడికి వెళ్లిన తరువాత కామగ్రీవుడు తన కథ చెప్పడం మొదలుపెట్టాడు.

.."అయ్యా! మాది కాంచీపురం. చిన్నతనంలోనే తల్లిదండ్రుల్ని కోల్పోయాను. దిక్కులేని నన్ను బంధువులు పోషించారు. చదువు అబ్బలేదు. ఉన్న ఊళ్లోనే యాయవారం చేసుకుంటూ బతికేవాణ్ని. కానీ, నా తోటివాళ్లంతా ఉద్యోగస్తులై, వృత్తిలో గొప్పవారై.. పెళ్లిళ్లు చేసుకుని, పిల్లాపాపల్ని సాకుతుంటే నాకు తినడానికి కూడైనా లేకపోయిందని ఎంతో దుఃఖించాను. మా గ్రామంలో ఒక పండితుణ్ని ఆశ్రయించి.. 'డబ్బు సంపాదించడం ఎలా?' అని ప్రశ్నించాను.అందుకు ఆ పండితుడు నవ్వి.. 'ఒరేయ్ అబ్బాయ్! డబ్బు ఉండి కూడా దానం చేయనివాణ్ని, డబ్బు లేనప్పుడు తపస్సు చేయనివాణ్ని మెడకు రాయికట్టి నీళ్లలో పారేయాలని శాస్త్రం చెబుతున్నది. ఈ వయసులో నీకు చదువురాదు. అందుచేత తపస్సు చేయి. తపస్సు వల్ల సాధ్యం కానిది ఏదీ లేదు. నువ్వు హిమాలయాలకు పో. అక్కడ ఏ తపస్వి అయినా మంత్రం ఉపదేశిస్తే.. నీ కోరిక నెరవేరుతుంది' అని చెప్పాడు. దాంతో నేను చాలాకష్టాలు పడి కాశీ మీదుగా హిమాలయాలకు పోయాను. గంగోత్రికి సమీపంలో చాలామంది తాపసులు కనిపించారు. వారిలో కొందరికి శుశ్రూషలు చేశాను. కానీ ఎవరికీ నాపై అనుగ్రహం కలగలేదు. ఒకపక్క వయసు మీరిపోతున్నది. 'ఛీ! కోరుకున్న సంపదలు పొందలేని జన్మ ఎందుకు?' అని ఆత్మహత్యకు సిద్ధపడ్డాను. ఒక ఎత్తయిన కొండనెక్కి.. 'వచ్చే జన్మలో అయినా నన్ను భాగ్యవంతుణ్ని చేయి దేవా!' అని ప్రార్థించుకుని కిందికి దూకబోయాను.అప్పుడు.. 'వద్దు వద్దు. సాహసం చేయవద్దు' అనే మాటలు వినవచ్చాయి. ఆ దిక్కుకు వెళ్లి చూశాను. ఒక చెట్టుకింద డొంకలలో జడధారి అయిన తాపసి ఒకడు కనిపించాడు. నేను ఆయన ముందు మోకరిల్లి నా కథంతా చెప్పుకొని, రక్షించమని వేడుకున్నాను.

అందుకాయన.. 'మూరుడా! శాశ్వతమైన మోక్షాన్ని కాదని, అస్థిరమైన సంపదల కోసం ఇంతగా చింతించడం ఎందుకు? విను.. నేను కూడా ఒకప్పుడు సంపదల కోసం ఆశపడి ఇరవైఏళ్ల పాటు గురుకుల వాసం చేశాను. ఇంద్రజాల విద్య నేర్చుకున్నాను. దేశాలన్నీ తిరిగి కోట్లకొద్దీ ధనం పోగేశాను. కానీ దానితో తృప్తి పడలేకపోయాను. ఈ అరణ్యంలో దీర్ఘతముడనే మహర్షిని ఆశ్రయించి, ఎనిమిదేళ్లు శుశ్రూష చేశాను. ఆయన ఏం కావాలో కోరుకోమనేసరికి, పరకాయ ప్రవేశవిద్య అనుగ్రహించమని వేడుకున్నాను.ఆయన దానికి నవ్వి.. 'మానవులు వచ్చిన స్వర్గంతో తృప్తి పొందక, రాని నరకం కోసం ఆశపడుతుంటారు. బహుశా నువ్వు ఈ విద్యవల్ల రాజభోగాలు లభిస్తాయని భావిస్తున్నట్లున్నావు. సరే నీ ఇష్టం' అంటూనే నాకు మంత్రోపదేశం చేశాడు. నేను కొంతకాలం శ్రద్ధగా మంత్రాన్ని సాధన చేశాను. సిద్ధి పొందేలోపుగా నాలో వైరాగ్యం ఉదయించింది. దాంతో నిష్కామంగా తపస్సు చేసుకుంటూ ఉండిపోయాను. నువ్వు కూడా నాలాగే మోక్షం కోరుకో. సుఖపడతావు' అని బోధించాడు.

నేను అప్పటికీ ఆయనకేమీ ఎదురు చెప్పకుండా కొంతకాలంపాటు ఆయనకు సేవలు చేస్తూ గడిపాను. నా భక్తికి ఆయనెంతో సంతోషించాడు. ఏం కావాలో కోరుకోమన్నాడు. 'స్వామీ! మీవద్దనున్న విద్యలు రెండూ నాకు ప్రసాదించండి. వాటితో నేను సంపన్నుణ్ని అవుతాను' అని కోరాను.

దానికాయన.. 'ఈ వయసులో కోరకూడని వాటిని కోరుకున్నావు. నేను ఉపదేశించిన వెంటనే నీకు విద్యలు పట్టుబడతాయి. అయితే ఒక విషయం గుర్తుంచుకో. నీ నోటినిండా పళ్లు ఉన్నప్పుడే ఈ విద్యలు రెండూ నీకు ఫలిస్తాయి. ఒక్క పన్ను ఊడినా ఏమాత్రం ఉపయోగించవు' అంటూ విద్యలు బోధించాడు.నేను ఎంతో ఆనందంగా గురువుకు మొక్కి, కాశీకి పోయాను. మణికర్ణికా ఘట్టంలో స్నానం చేయడానికి వెళుతుండగా కాలు జారిపడ్డాను. దాంతో ముందుపన్ను ఊడిపోయింది. నాకు పట్టరానంత దుఃఖం వచ్చింది. అందరూ దెబ్బ తగిలిందేమో అనుకున్నారు. కానీ, పన్ను పోయినందుకు ఏడుస్తున్నానని తెలిసి, ఎగతాళి చేశారు. పోయిన పన్నుకోసం ఏడ్చి ప్రయోజనం ఏముంది?!.

నా విద్యలు నాకెలాగూ పనికిరాకుండా పోయాయి. పెళ్లి చేసుకుని, నాకు పుట్టబోయే పిల్లలకు నా విద్యలు నేర్పాలని నిర్ణయించుకున్నాను. తగిన పిల్లకోసం వెతుక్కుంటూ ఇంతదూరం వచ్చాను. చూడండి.. ఒక్క పన్ను ఊడిందన్న మాటే కానీ, నేనేమీ ముసలివాణ్ని కాను. అందుచేత మీ అమ్మాయి సావిత్రిని నాకిచ్చి పెళ్లి చేస్తే మీ పేరు చెప్పుకొని వంశం నిలబెట్టుకుంటాను"..

అప్పటిదాకా కామగ్రీవుడు చెప్పిన కథ విని, భట్టపాదుడు తలపంకించాడు. కొంచెంసేపు మౌనం వహించాడు. ఆ తరువాత..

"వెనకటికి ఒకావిడకు 'నీ కూతురి కడుపున చక్రవర్తి పుడతాడు' అని ఎవరో జోస్యం చెప్పారట. ఆ మాట చాటుగా విన్నవాడొకడు.. తాను శివుడినుంచి వరం పొందానని, తనకు పుట్టబోయే కొడుకు చక్రవర్తి అవుతాడని నమ్మబలికాడట. ముక్కూమొఖం తెలియని అతనికి.. ఆ అమాయకపు తల్లి తన కూతురినిచ్చి పెళ్లి చేసింది. ఆనక వీడు దర్జాగా ఓ కొడుకుని కని.. 'చక్రవర్తి' అని పేరుపెట్టాడట. అలా తన వరం సార్థకమైందని నలుగురికీ చెప్పాడట. మీరు చెప్పింది కూడా అలాగే ఉంది. ఏవేవో విద్యలు తెలుసని చెబుతున్నారు. అందులో నిజమెంతో తెలియదు. తెలిసినా మీలాంటి వృద్ధుడికి.. నా కూతురిని ఇవ్వలేను" అని తెగేసి చెప్పాడు.

కామగ్రీవుడు చేసేదేం లేక, ఆ ఊరినుంచి కదిలాడు.

పొలిమేరలకు చేరుకునేసరికి, భట్టపాదుని శిష్యులిద్దరు భద్రుడు, శరభుడు అనేవాళ్లు కామగ్రీవుణ్ని కలుసుకున్నారు. వాళ్లిద్దరూ అంతకుముందు తమ గురువుతో అతను జరిపిన సంభాషణను చాటుగా విన్నారు. అతని వద్దనున్న విద్యలను ఆశించి వచ్చారు.

"ఏమిటి అబ్బాయిలూ! మీ గురువుగారు మనసు మార్చుకున్నాడా!? నాకు పిల్లనిస్తానంటున్నాడా?!" అని ప్రశ్నించాడు.

అందుకు భద్రుడు.. "లేదు స్వామీ! మీ సంబంధం చాలా మంచిదని, మా గురువుగారికి ఎంతో చెప్పిచూశాం. కానీ ఆయన మా మాటలు వినిపించుకోలేదు. మీకెలాగైనా పెళ్లి చేసితీరాలని మాకిద్దరికీ గట్టి సంకల్పం కలిగింది. అందుకే వెంటబడి వచ్చాం. దయచేసి మమ్మల్ని మీ శిష్యులుగా స్వీకరించండి. మీతో కూడా ఉండి, మీ గురించి గొప్పగా చెప్పి.. మీ పెళ్లి జరిగేలా చూస్తాం" అని చెప్పాడు.కామగ్రీవుడు అయిష్టంగానే అంగీకరించాడు. భద్ర, శరభులిద్దరూ కామగ్రీవుని వెంట అనేక గ్రామాలు తిరిగారు. ఎక్కడ మంచి సంబంధం ఉందని తెలిసినా వెళ్లి, తమ గురువు గురించి పెళ్లివాళ్ల వద్ద గొప్పగా పొగిడి చెప్పేవాళ్లు. కామగ్రీవుని పరోక్షంలో.. 'ఆయన ముసలివాడు. మీ పిల్లను ఇవ్వవద్దు' అని చెప్పేవాళ్లు.

ఎంతకాలం ప్రయత్నించినా కామగ్రీవునికి ఒక్క సంబంధమూ కుదరలేదు. చివరికి అతనికి అంత్యకాలం సమీపించింది. చనిపోయేముందు శిష్యులిద్దరూ బతిమాలుకున్నారు. దాంతో వృథా పోనివ్వడం ఎందుకని.. కామగ్రీవుడు తన ఇంద్రజాల విద్యను భద్రునికి, పరకాయప్రవేశ విద్యను శరభునికి ఇచ్చి తనువు చాలించాడు.ఆ తరువాత ఒకనాడు శరభుడు.. "మిత్రమా! నాకు మొదటినుంచీ ఇంద్రజాలం అంటే అభిమానం. కానీ, గురువుగారు ఆ విద్య నాకివ్వలేదు. మనం విద్యలు మార్చుకుందామా?" అని అడిగాడు.

అందుకు భద్రుడు.. "సరే.. ముందుగా నువ్వు నీ విద్యను నాకివ్వు. ఆ తరువాత నేనిస్తాను" అన్నాడు."తీరా నేనిచ్చిన తరువాత.. నువ్వు ఇవ్వకుండా పారిపోతే నా గతేం కాను".. అనుమాన పడ్డాడు శరభుడు.

"ఎందుకొచ్చిన గోల?! గురువుగారు మనకు ఆ విద్యలే ఏరికోరి ఎందుకిచ్చారో తెలియదు. మధ్యలో మార్చుకోవడం ఎందుకు? ఇలాగే కొనసాగుదాం" అన్నాడు భద్రుడు చివరగా. కానీ, శరభుడు విడిచిపెట్టలేదు. వద్దన్న కొద్దీ వెంటబడసాగాడు.

కనాడు ఇద్దరూ అడవిమార్గం వెంట వెళుతుండగా.. భద్రుడు తన ఇంద్రజాల విద్యతో ఒక పట్టణాన్ని సృష్టించాడు. విశాలమైన రాజవీధులతో, రత్నాల మేడలతో, మనోహరమైన రథాలు, అశ్వాలు, పల్లకీలతో ఆ పట్టణం అలరారుతున్నది. రాజభటులు ఉద్వేగంతో పరుగులు పెడుతున్నారు. కొందరు శరభుని వద్దకు వచ్చి.. "అయ్యా! మీకేమైనా వైద్యం తెలుసా? మా మహారాజుగారికి ప్రాణాల మీదకు వచ్చింది. రక్షించగలరా?" అని అడిగారు. శరభుడు తనకు వైద్యం తెలుసునంటూ వారితోపాటు రాజభవనానికి వెళ్లాడు. అప్పటికే రాజు మరణించాడు. ఇదే మంచిసమయం అని భావించి, శరభుడు తన శరీరాన్ని వేరేచోట దాచిపెట్టి, ఆ రాజు శరీరంలో పరకాయ ప్రవేశ విద్యద్వారా ప్రవేశించాడుఅతని చర్యలన్నీ రహస్యంగా గమనిస్తున్న భద్రుడు.. దాచిపెట్టిన శరభుని శరీరాన్ని తలకిందులుగా ఒక చెట్టుకు కట్టేశాడు. తన దారిన తాను పోయాడు.ఒకరోజు గడిచింది. ఇంద్రజాలం ముగిసిపోయింది. కపటరాజు దేహం మాయమైపోయింది. శరభుడు నిలవలేక, తిరిగి తన దేహంలోకి వచ్చేశాడు. అప్పటికి తాను తలకిందులుగా వేలాడుతుండటాన్ని గమనించి..'అయ్యో! ఇది నిజమైన పట్టణమని నమ్మి ఎంత మోసపోయాను?! ఇక మీదట ఆ మాయలమారి భద్రుని వెంట తిరగకూడదు' అనుకున్నాడు.

## అరశేతుల ఎంటికలు ఎందుకు మొలవవో గమ్మతిగా జెప్పిన బీర్బల్




చెన్నాలామలింగంను కిష్ణదేవరాయలు ఎట్ల గొట్టుగొట్టుగ అడుగుతుండెనో.. అకుబరు గూడ బీరుబలును గట్లనే అడుగుతుండె. గట్లనె ఒకపారి అందరు దివానంల గూకొని ఉన్నరు. అందరు సలాం బెట్టినంక, అకుబరు.. "ఇగో బీరుబల్! నాకొక ముచ్చట దెల్సుకోవాలనుంది. నువ్వు మస్తు దిమాకున్నాయినెవు గదా! జరంత జెప్పు. నువ్వు అచ్చంగ జెప్తే ఇనాం గూడ ఇత్త" అన్నడు. బీరుబలుకు తప్పదాయె! "గట్లనే హుజూర్! అడుగుండ్లి.. కోషిశ్ జేత్త" అన్నడు బీరుబలు వంగివంగి సలాం జేసుకుంట. "ఏం లేదు! మస్తు దినాలకెల్లి నా మతిల ఓ ముచ్చటున్నది. ఎంతకు సమజయితలేదు. సోచాయించి.. సోచాయించి దిమాక్ ఖరాబ్ అయితంది. అందుకే ఆకరుకు నిన్నడుగుతున్న. నా పెయ్యి మీద అన్ని తావులల్ల ఎంటికెలుంటయి గద.. అంటె నెత్తి మీద జుట్టు.. కండ్ల బొమ్మలు.. చాతి మీద, చేతి మీద, చెవుల మీద, ముక్కు మీద.. ఇట్ల ఒక్కోల్లకు ఒక్కోతాన ఉన్నయి గదా! మరి నా అరిశేతులల్ల ఎందుకు లెవ్వు!?" అంట అడిగిండు. బీరుబలు దిమాక్ ఎక్వ ఉన్నోడాయె. ఏదన్నా రాజుతోని ముచ్చటనాయె.. "హుజూర్! దానాలు శేశి శేశి.. మీ అరిశేతులల్ల ఎంటికలు మొలుత్తలేవు. మీ దానాలు గసోంటియి మరి" అన్నడు. అకుబరు గూడా తెలివితక్వోడేం గాకపాయె.. "గట్లనా.. అయితే మరి నీ శేతులల్ల ఎంటికలు ఎందుకు లేవు!?" అంట అడిగిండు. ఎంటనే బీరుబలు.. "హుజూర్! మీరిచ్చిన దానాలు పట్టిపట్టి నా శేతులల్ల గూడ మొలువవలే! అంతా మీ దయ హుజూర్!" అంట అన్నడు. మస్తు మెచ్చిన అకుబరు బల్లె ఇనామిచ్చిండు బీరుబలుకు.

## ఎక్స్‌కర్షన్ వెళ్తానంటే.. నాన్న ఎప్పట్లాగే
# 'ల'కు ఏత్వం, 'ద'కు కొమ్ము ఇచ్చాడు..

నేనెప్పుడూ మా డిప్యూటీ హెడ్‌మాస్టర్ వరదారెడ్డి సార్‌ను.. "ఎందుకు సార్ మన బళ్లె మమ్ములను ఎక్స్‌కర్షన్‌కు అసల్కే పంపరు?" అని అడిగేదాన్ని. దానికాయన నవ్వి.. "తరువాత చెప్త!" అంటూ చాలా కూల్‌గా దాటవేసేవారు. ఓసారి గట్టిగానే అడిగాను. "అన్ని స్కూళ్లలో పిల్లలనుఎక్కడికన్న ఎక్స్‌కర్షన్ పంపుతరట గద సార్! మీరు ఎందుకు పంపరు?" అని.

ఈసారి ఆయన దాటవేయలేదు. "మన బళ్లె మొగపిల్లలు, ఆడపిల్లలు కల్సి చదువుకుంటరు. మొగపిల్లలను పంపి.. ఆడపిల్లలను పంపకుంటె అదొక లొల్లి. పంపిస్తే వయసుల ఉన్న పోరలు ఆడపిల్లల ఎంబడి వడుడు, లవ్‌లెటర్లు.. ఇంకో లొల్లి! అది గాకుండ మనోళ్లు నీళ్లను జూస్తె ఆగరు. అండ్ల మునిగి సస్తే ఎవలు జిమ్మెదారీ?! చెట్లెక్కుతరు, గుట్టలెక్కుతరు.. మోరుదోపు ఏషాలేసి కాలో చెయ్యో ఇరగ్గొట్టుకుంటరు. ఊరు గాని ఊళ్లె ఎవలు సావాలె? నువ్వు చిన్నపిల్లవు, నీకు తెల్వదు. మీ నాన పెద్ద దొరేనాయె.. మీరు మీరు పోరాదుండి!".. అంటూ కడుపు నిండాక, పెరుగన్నం కలిపి నోట్లో పెట్టినంత వివరంగా చెప్పాడు. నాకు సగం అర్థం అయి సగం కాకపోయినా.. 'అయ్యో! సారుకు ఎంత కష్టం! ఎన్ని ఆలోచించాలె మా కోసం!' అనుకుని ఊరుకున్నాను.ఆ తరువాత నేను తొమ్మిదో తరగతిలో ఉన్నప్పుడు మాకు తెలుగు చెప్పే సదాశివరావు సార్, ఇంకా కొందరు విశ్వ హిందూ పరిషత్‌వాళ్లు కలిసి శ్రీశైలం, నాగార్జునసాగర్ ట్రిప్ ఏర్పాటు చేశారు. కొందరు టీచర్ల కుటుంబాలను కూడా తీసుకు వచ్చారు. అది స్కూల్ తరఫున ఏర్పాటుచేసిన ఎక్స్‌కర్షన్ కాదుగానీ, బస్సు నిండటం కోసం కొందరు విద్యార్థులను కూడా తీసుకెళ్లాలని నిర్ణయించి, గొప్ప డిస్కౌంట్ ఆఫర్ ఇచ్చారు. పెద్దవాళ్లకు ఎంత తీసుకున్నారో చెప్పలేదు. విద్యార్థుల్లో ఎవరైనా వస్తే మాత్రం.. డబ్బు అయిదు రూపాయలు కడితే చాలు! తిండికీ, ఏవైనా కొనుక్కోవడానికీ ఎక్స్‌ట్రా ఎవరి డబ్బులు వాళ్లే పెట్టుకోవాలి. అయితే అప్పట్లో ఆ డబ్బు కట్టే స్తోమత కూడా చాలామందికి లేదు. మేమేమీ మినహాయింపు కాదు. ఆ ట్రిప్‌కు వెళ్లాలని నాకు ఎందుకో బాగా అనిపించింది. నాగార్జునసాగర్ గురించి సాంఘిక శాస్త్రంలో 'బహుళార్థ సాధక ప్రాజెక్టులు' అనే పాఠంలో చదువుకున్నాను గనుక తప్పకుండా చూడాలని కోరిక. అసలు అదనే కాదు.. ఎటైనా కొత్త ప్రదేశం వెళ్లాలని. ఏ ఊరైనా పర్వాలేదు.. ఓ కొత్త ప్లేస్ చూడాలి. అంతే! ఇంట్లో అడిగితే.. నాన్న ఎప్పట్లాగే 'ల'కు ఏత్వం, 'ద'కు కొమ్ము ఇచ్చాడు. అదీ.. చాలా సున్నితంగా!

"ఇప్పుడు వరి కోతలయితున్నయ్! అయినాక జీతగాళ్లకు జీతాలిచ్చి, కొన్ని ఒడ్లు బియ్యం పట్టిచ్చి, కడుమవి అమ్మినాక పైసలొస్తె అట్లనే పోదువు తియ్యి!"



అన్నడు. మధ్యలో పీల్వయ్ సేటు (పంటకు ముందే అప్పిచ్చి.. పంట వచ్చాక ఎక్కువ వడ్లు వసూలుచేసే వ్యాపారి)కే ఎక్కువ డబ్బులు పోయే స్టెప్ నాన్న నాకు చెప్పలేదు. 'రాముడు మంచి బాలిక' (నా పేరు రాముడు కూడా) గనుక కన్విన్స్ అయి ఊరుకున్నాను.

ఈలోగా టీచర్ల పిల్లల్లో మా దోస్తులు కొందరు.. "ఏయ్ రమా! మేం ఎక్స్‌కర్షన్ పోతున్నం. నువ్ ఒస్తలేవా నోయ్?! అరె.. మంచిగుంటదట పోదాం రారాదబ్బా! నువ్ చూసినవన్ని రాస్తవ్ గద. కిటికీ పక్కన సీట్ తీసుకో కావాల్నంటె! మంచి డ్రెస్సులు తెచ్చుకో! తినేటందుకు అప్పాలు గిట్ల మేం తెస్తం తియ్యి!".. అంటూ నా కలలు కూడా వాళ్లే ఈస్ట్‌మన్ కలర్‌లో కనడం మొదలుపెట్టారు. నాకు ఇజ్జత్‌కే సవాల్ అయింది.అమ్మను ఆశ్రయించాను. ఎప్పుడూ అత్యవసర నిధి నుంచి గ్రాంట్ మంజూరు చేసే అమ్మ కూడా.. "ఏదో బట్టలు సదిరి పెట్త. అప్పాలు చేసిస్త గనీ.. గన్ని పైసలు నా దగ్గర లెవ్వు బిడ్డా!" అని చేతులెత్తేసింది.వెంటనే నేనొక కార్యాచరణకు సిద్ధపడ్డాను. అలకలూ, అన్నం తినకుండా పడుకోవడాలూ మనకు జాన్తా నై! ఏదిచేసినా తిండి రొటీన్ దెబ్బతినకూడదు. ఆ ముందు నెలలోనే 'మల్లమ్మ కథ' అనే పాత సినిమా మా జయలక్ష్మి టాకీసులో చూసిన అనుభవంతో.. ఇక 'జై శారదా!' అనుకుని.. లేచాక పళ్లు తోముకునే దగ్గరినుంచీ స్కూల్‌కు తయారవుతూ అమ్మతో జడలు వేయించుకున్నా, స్కూల్ నుంచి ఇంటికి వచ్చాకా, రాత్రి భోజనానికి పిలిచినా, పడుకునే ముందు కూడా.. ఓ మూడ్రోజులు "శ్రీశైలా మల్లయ్యా! దైవమే నీవయ్యా! శ్రీభ్రమరాంబతో వెలసిన జంగమయ్యా!" అంటూ ఆ సిన్మాలోని పాటను తారస్థాయిలో పాడటం మొదలుపెట్టాను.

ఈ రకమైన హింస వాళ్లు ఊహించలేదు. అయినా వాళ్లేమీ చేయలేకపోయారు. చివరికి ఆ గోల పడలేక మా నానమ్మ.. "చిన్నపిల్లను ఎంతకని సతాయిస్తరు?! పాపం ఊరికె మిడుకుతున్నది! బస్సుకు కట్టే పైసలు నేనిస్త తియ్యి! పై ఖర్చులు మీ నాన్ననో, అమ్మనో అడుక్కో!" అని దీక్షను విరమింపజేసింది. అలా.. మొత్తానికి నా ఎక్స్‌కర్షన్ ప్రయాణం ఖాయం అయింది.

# ప్రజాసంస్కృతిని పెంపొందించే సాహిత్యం రావాలి



'సంస్కృతి' అంటే ఒక ఒక జాతి జీవన విధానం. ఇంగ్లీషులో సంస్కృతిని 'కల్చర్' అంటారు. కల్చర్ (సంస్కృతి) లాటిన్ పదం కల్చుర లేదా కొలెరె నుంచి వచ్చింది. దీని అర్థం 'సాగు'. కోలెరె అనే పదం అర్థం 'పండించడం'. దీనిని బట్టి ఈ పదాలు వ్యవసాయం చేయడం నుంచి ఉద్భవించాయని తెలుస్తుంది. ఒక సమాజంలో ఉన్న పద్ధతులు, నిర్మాణాలు, వ్యవస్థలు ఆ సమాజం యొక్క సంస్కృతిని సూచిస్తాయి. మధ్య యుగాల్లో సంస్కృతి అంటే భూమిని సాగు చేసే విధానం. పునరుజ్జీవనోద్యమంలో 'పండించిన' మనిషి వికాసంగా మారింది. అవి సాహిత్యం, లలిత కళలకు సంబంధించినదిగా మారింది. 19వ శతాబ్దంలో, సంస్కృతిలో మంచి, మర్యాదలు, ఆచారాలు కలిశాయి. ఇప్పుడు సంస్కృతిలో విలువలు, నమ్మకాలు, భాష, సమాచార వ్యవస్థలు కూడా వచ్చి చేరాయి. సంస్కృతి డైనమిక్‌గా ఉంటుంది. అంటే సంస్కృతిలోని అంశాలు రూపాంతరం చెందుతాయని అర్థం. అవి ఇతర సంస్కృతుల ప్రభావానికి లోనవుతాయి కూడా. సంస్కృత భాషలో 'సంస్కృతి' అంటే 'సంస్కరణ చెందిన విషయం' అని అర్థం. సంస్కరణకు అర్థం చెడులో ఎంతో కొంత తగ్గించడం. ఆచారాలలో జరుగుతున్న చెడు పద్ధతులను కొంత మంచి మార్పు చేయాలని భావించేవారు సంస్కర్తలు. బ్రిటన్‌కు చెందిన ఎడ్వర్డు టైలర్ ప్రకారం సమాజంలో మానవులు అలవర్చుకున్న జ్ఞానమూ, నమ్మకాలూ, కళలూ, నీతులూ, చట్టాలూ, ఆచారాలు, అలవాట్లు, నైపుణ్యం, అవకాశం - ఈ విషయాలన్నింటినీ కలుపుకుని, ఆ సమాజం 'సంస్కృతి'గా నిర్వచించారు. టైలర్ దృష్టిలో సమాజం 'వర్గాల సమాజం' కాదు. వర్గభేదాల సంగతి అతనికి తెలియదు. యునెస్కో ప్రకారం ఒక సమాజానికి లేదా సమూహానికి చెందిన ప్రత్యేకమైన ఆధ్యాత్మిక, లౌకిక, వైజ్ఞానిక, భావోద్వేగ అంశాలు ఆ సమాజపు సంస్కృతి అవుతాయి. ఒక సమాజం చేసిన, వాడిన పరికరాలు, నిర్మించిన కట్టడాలు, వారి సంగీతం, కళ, ఆహారం, శిల్పం, చిత్రం, నాటకం, నాట్యం, సినిమా - ఇలా సమాజపు జీవన విధానం ఆ సమాజపు సంస్కృతి అంటాం. ఒక సమాజంలో ఉన్న వస్తు వినియోగం, సంపన్నత, జానపద వ్యవహారాలు కూడా సంస్కృతిగా భావింపబడతాయి. వస్తువుల వినియోగమే కాకుండా ఆనాటి ఉత్పత్తి విధానం, వాటిని గురించిన దృక్పథం, సమాజంలో ఆ వస్తువులతోపాటు పెనవేసుకొని పోయిన సంబంధాలు, ఆచారాలు కూడా సంస్కృతి లోనివే. కనుక కళలు, విజ్ఞానం, నైతికత కూడా సంస్కతి కిందకు వస్తాయి.

ప్రపంచీకరణలో భారతీయ సంస్కృతి శరవేగంగా మార్పులు చెందుతోంది. ఏ జాతి సంస్కృతి అయినా ... దేని విశిష్టత దానిదే. కొందరు తమకు నచ్చిన కొన్ని అంశాలను ప్రమాణంగా పెట్టుకొని ఒక సంస్కృతి కంటే మరొక సంస్కతి గొప్పదని తీర్మానిస్తుంటారు. ఇది సరైన దృక్పథం కాదు. కవి బాలగంగాధర తిలక్ అన్నట్టు- 'యుగయుగానికి స్వభావం మారుతుంది/ అగుపించని ప్రభావాలకు లొంగుతుంది/ ఏ దేశ సంస్కృతి అయినా ఏనాడూ కాదొక స్థిరబిందువు / నైక నదీనదాలు అదృశ్యంగా కలిసిన అంతస్సింధువు'. ఉత్పత్తిక్రమం, ఉత్పత్తి సంబంధాలు సమాజ స్వరూపాన్ని నిర్ణయిస్తాయని మార్క్సిస్టులు భావిస్తారు. సమాజంలో ఉత్పత్తిదారుల అవసరాలకు సరిపడా సంపద మిగిలితే అది సంస్కృతి నిర్మాణానికి, పెంపుదలకూ మూలమవుతుంది. ఆయా కాలాల్లో అలాంటి మిగులు ఉత్పత్తి ఉండబట్టే చైనాగోడ, ఈజిప్టు పిరమిడ్లూ నిర్మించటం సాధ్యమైంది. మిగులు ఉత్పత్తిని చేజిక్కించుకున్న పాలకుల సంస్కృతే పాలితుల సంస్కృతిగా ప్రచారంలోకి రావటం చరిత్రలో చాలాసార్లు జరిగింది.

చరిత్రలో భాగమే సంస్కృతి. సంస్కృతి నీడలా దానిని వెన్నంటి వుంటుంది. సంస్కృతికి సామ్రాజ్యవాదానికి గల గాఢమైన సంబంధాన్ని ఎడ్వర్డ్ డబ్ల్యు సెయిర్ కల్చర్ అండ్ ఇంపీరియలిజం అనే పుస్తకంలో విపులంగా చర్చించారు. ఆయన కొలంబియా విశ్వవిద్యాలయంలో ఇంగ్లీషు తులనాత్మక సాహిత్యాలను బోధించే ప్రొఫెసర్. సంస్కృతిలో రెండు అంశాలు ప్రాధాన్యం వహిస్తాయని ఆయన అంటారు. కళలు, రాజకీయ, ఆర్థిక, సామాజిక విభాగాల్లో సమాజం సాధించిన అభివృద్ధి మొదటి అంశమైతే, రెండవది మానవుల అభిరుచి సున్నితమైన విషయాల్లో పెంపొందటం. కక్షలు కార్పణ్యాలతో నిండిపోయిన సమాజంలో సుఖశాంతుల్ని నెలకొల్పటం, సరైన సామాజిక అభిరుచుల్ని పెంపొందించటమే సంస్కృతిగా మేథ్యూ ఆర్నాల్డ్ భావించాడు.

సామ్రాజ్యవాదం ఇప్పుడు 'సబాల్టరన్ స్టడీస్'ను ప్రోత్సహించటం పేరిట వివిధ జాతులు తమ మూలాలను అన్వేషించి, తెలుసుకొని, తమ జాతుల ఐడెంటిటీని నిలబెట్టుకోవాలని ప్రచారం చేస్తున్నది. ప్రపంచాన్ని చీలదీసే ప్రయత్నంలో అపారమైన నిధుల్ని కుమ్మరిస్తోంది. అభివృద్ధి చెందుతున్న దేశాల్లో నిధులు యువతరాన్ని ఎక్కువగానే ఆకట్టుకుంటున్నాయి. దీనివల్లే నేడు అనేక అస్థిత్వ వాదాలు పుట్టుకొచ్చాయి. నూరేళ్ల సామ్రాజ్యవాదం తన సంక్షోభాన్నుంచి బయటపడటానికి ప్రపంచీకరణ ప్రక్రియను ప్రారంభిస్తే అది ఢిల్లీ నుండి పల్లె వరకు పేద, మధ్య తరగతి ప్రజానీకాన్నేకాక, భౌతిక విలాసాల్లో బతికేస్తున్న సంపన్న వర్గాల్లో కూడా మనశ్శాంతి లేని సాంస్కృతిక సంక్షోభాన్ని సృష్టించింది. టీవీ సీరియళ్ల నిండా కోటీశ్వరుల కుటుంబాలే దర్శనమిస్తాయి. అవి ఎప్పుడూ పగతో, ప్రతీకారంతో, పోటీ, ఈర్ష్యాసూయలతో, పచ్చి స్వార్థంతో రగిలిపోతూ వుంటాయి. మౌఢ్యాలతో మునిగితేలుతుంటాయి. భయంకరమైన కుళ్లు సంస్కృతిని దేశమంతా వెదజల్లుతుంటాయి. కాకుంటే దాని ప్రభావం నుంచి బయటపడాలంటే 'ప్రపంచీకరణ' విలువలను తిరస్కరించే ప్రత్యామ్నాయ సంస్కృతికే సాధ్యపడుతుంది. ఒక కవి ప్రస్తుత పరిస్థితుల్ని ఇలా చెపుతాడు : 'వేల మైళ్ల దూరంలో మనిషికి మనిషికీ మధ్య ఇంటర్నెట్/ ఒకే గదిలో మనసుకూ మనసుకూ మధ్య వేల మైళ్లు'. ఇదీ నేటి వర్తమాన సంస్కృతి !

గ్రామాల్లో, పట్టణాల్లో, పేద, మధ్య తరగతి ప్రజల జీవితాల్లో ప్రపంచీకరణ సంస్కృతి వెలుగులు నింపిందా, చీకట్లు పంచిందా చర్చించుకుంటేగానీ మనమెక్కడ ఉన్నామో అర్థం కాదు. మానవీయ విలువలైన కరుణ, దయ, జాలి, సాటి మానవుల పట్ల సానుభూతి, సంఘీభావం పెరిగాయా, తరిగాయా ఆలోచించాలి. కుటుంబ జీవితంలో భార్యభర్తల మధ్య, అత్తాకోడళ్ళ మధ్య, తల్లితండ్రులు బిడ్డల మధ్య సంబంధాల్ని ఏ విలువలు నడిపిస్తున్నాయో అవి కుటుంబ సౌఖ్యాన్ని పెంపొందిస్తున్నాయో లేదో పరిశీలించాలి.

భాష అనేది సంస్కృతిలో ఒక ముఖ్యమైన అంశం. తమ తమ భావోద్వేగాలను ప్రజలు తమ మాతృభాషలోనే మనస్ఫూర్తిగా ఇతరులకు తెలియ చేయగలుగుతారు. వీటిని పరాయి భాషలో అంత శక్తివంతంగా వ్యక్తీకరించలేరు. కెన్యా రచయిత గూగీవా థియాంగో చెప్పినట్లు తుపాకీ శరీరాన్ని వశపరుచుకుంటుంది. భాష ఆత్మను వశపరచుకుంటుంది. ఇది మనభాషా సంస్కృతుల పరాయీకరణ గురించి తెలుపుతుంది. ఉదాహరణకు మమ్మీ, డాడీ, ఆంటీ, అంకుల్ అనేవి పరాయి భాషా పదాలు. అమ్మా, నాన్న అనే పదాలకున్న శక్తి మమ్మీ, డాడీలలో ఉండదు. అవి కేవలం పిలుపులుగానే ఉంటాయి. పెద్దమ్మ, చిన్నమ్మ, పిన్ని, బుల్లెమ్మ, అత్త, మేనత్త అన్న రకరకాల బంధుత్వాలకు తెలుగులో విడివిడిగా పదాలుండగా ఇంగ్లీషులో 'ఆంటీ' అనే పదం ఒక్కటే ఉంది. పెదనాన్న, బాబాయి. చిన్నాన్న, మామ, మేనమామలకు బదులుగా ఇంగ్లీషులో అంకుల్ అనే పదం ఒక్కటే ఉంది. ఫలితంగా ఆ ఇంగ్లీషు పదాలు వాడుతున్న సందర్భంలో భావం ఖచ్చితంగా వ్యక్తీకరింపబడదు. ఆంటీ, అంకుళ్ళ సంతానమంతా ఇంగ్లీషులో 'కజిన్స్' అవుతారు. తెలుగులో అయితే అన్న, తమ్ముడు, అక్క, చెల్లెలు, వదిన, మరదలు, భావ, బావమరిది ఇలా బహుముఖం గా ఉంటాయి. ఇది బంధు సంబంధాల్లో ఎక్కువ ఖచ్చితత్వాన్ని తెలుపుతుంది. 'ఆంటీ', 'అంకుల్' పిలుపుల్లో ఈ ఖచ్చితత్వం లేక, మన సంబంధాలు పరాయీకరణ చెందుతాయి.

అభ్యుదయవాదులు సమాజ ప్రయోజనం కోసం కళారూపాల్ని, సాహిత్యాన్ని ఉపయోగించాలని అన్నప్పుడు... సంప్రదాయవాదులు దాన్ని ప్రచారం కోసం చేస్తున్న కళలుగా చిత్రిస్తుంటారు. వందల సంవత్సరాలుగా కుప్పలు తెప్పలుగా వచ్చిన భక్తి సాహిత్యం కూడా భక్తి ప్రచారమే. భాగవతం వైష్ణవ మత ప్రచారం కోసమైతే, బసవ పురాణం శైవమత ప్రచారం కోసం రాశారు. బైబిలు క్రైస్తవ మత ప్రచారం కోసమైతే, ఖురాన్ ఇస్లాం మతం ప్రచారం కోసం రాశారు. అందువల్ల అభ్యుదయకరమైన మానవీయ సంస్కృతి నుంచి పెంపొందించే సాహిత్యాన్ని ప్రచారసాహిత్యమని కొట్టి పారేయడం సరైంది కాదు. సాహిత్యంలో, సినిమాల్లో అశ్లీల, భయానక అద్భుత ఘటనలు చొప్పించి ధనార్జన చేయడంతో పాటు వాటిని అపురూప కళాసృష్టిగా చలామణీ చేయడం నిత్యమూ గమనిస్తున్నాం. అలాంటప్పుడు సమాజశ్రేయస్సు కోసం, ఒక ఉన్నతమైన సమసమాజం కోసం సాహిత్య సృష్టి, కళా ప్రదర్శనలు దోహదపడితే వాటిని స్వాగతించాలి. మరింతగా విస్తృతపరచాలి.

పెట్టుబడిదారీ సమాజంలో కళల్ని 'మార్కెట్' సంస్కృతిలోకి లాగేస్తున్నారు. సినీరంగ ప్రముఖులంతా కళాకారులే. కానీ వారు తమ రంగాన్ని 'వ్యాపారం'గా, 'పరిశ్రమ'గా గర్వంగా చెప్పుకుంటారు. ఆటలు కూడా (ఉదా. క్రికెట్, టెన్నిస్) వ్యాపారంగానే మారిపోయాయి. వ్యాపార సంస్థలకు ప్రచార సాధనాలు అయిపోయాయి. పెద్ద పెద్ద కంపెనీలు మహిళల సౌందర్యాన్ని వస్తువుల అమ్మకానికి వినియోగించుకుంటు న్నాయి. అందాల పోటీల నిర్వహణ వెనుక వున్నది కూడా ఈ వ్యాపార సంస్కృతే. కాబట్టి ఏ పదజాలం వెనుక ఎలాంటి భావజాలం దాగుందో గ్రహించాలి. ప్రచారకళల పేరుతో ప్రజాకళల్ని తక్కువ చేసే సంస్కృతిని వ్యతిరేకించాలి. అదే సందర్భంలో శిల్పనైపుణ్యాన్ని పెంపొందించుకోవడం ద్వారా ప్రజాకళలను పదును పెట్టుకోవాలి. ఫ్రెంచ్ సామాజిక శాస్త్రవేత్త పియర్ బోర్దియు ప్ర కారం ... 'విద్య ఆధిపత్య తరగతి సంస్కృతిని శాశ్వతం చేస్తుంది'. దీన్నే అతను 'సాంస్కృతిక పునరుత్పత్తి' అన్నాడు. మన సమాజంలో ఆధిపత్య వర్గాల సంస్కృతి, లింగ అసమానత, ఇతర సామాజిక సంస్కృతి లక్షణాలు యువతరాలనికి బదిలీ చేయబడుతుంటాయి. దీన్ని గుర్తించి సరైన ప్రజా సంస్కృతి వ్యాప్తికి సాహిత్యకారులు, అభ్యుదయవాదులు కృషి చేయాలి

## వేకువ పిట్ట



నాయన ఎప్పుడు లేచిండో
దంతావధానం కానిచ్చాడు
నులక మంచం గుడిసెకు ఆంచాడు.
నాగలి నాయన భుజం మీద ఎక్కి కూర్చింది
తలకి తలపాగా వేకువ పిట్టకు శ్రీరామ రక్ష
రాళ్ళు రప్పలు ముళ్ల కంపలు ఎదురైనా
తొక్కుకు పోతున్నాడు.
గాయాలైన రక్తం కారుతున్నా
బాధ మెలిపెడుతున్నా
అడుగుల సవ్వడి ఆగదు
చేనుగట్టు మీద పాదం మోపేవరకు.
బురద పూల కోసం
చెమట చుక్కల సేద్యం చేస్తాడు
వెన్నెముక అరిగే వరకు
పాటు పడతాడు.
విల్లు విరిచిన బాణం తానౌతాడు
చీడపీడలు అరికడతాడు
పసిడి రాసులు
కళ్ల చూడాలి అనుకుంటాడు.
అతివృష్టి అనావృష్టి రక్కసులు
పిలవని పేరంటాలు
నాయన పాలిట రాక్షస పుండ్లు.
యుద్ధ క్షేత్రంలో గెలిచినా
మద్దతు ధర దొరకదు
అప్పుల ఊబిలో
కూరుకపోక తప్పదంలా
వ్యవసాయం ఎక్కిరించక మానడంలా.

## భూమిని మాటాడనివ్వు ..

మనమింకా బతికే వున్నామా ?
ఇదేదో భేతాళుని
భుజాన వేలాడే రాజు ప్రశ్న కాదు
వాదనలు ముగిసిన వేళ
వాడొక్క మాటతో ఫుల్ స్టాప్
పెట్టేసే వేళ
అటూ ఇటూగా సరిపెట్టుకుంటే
నువ్వూ నేనూ కోల్పోయేదేమీ లేదు
వాడి తుపాకీ మొన ముందు
వారి మానం ఛిద్రమైన వేళ
కోర్టుల ముందు
నగంగా నిలబడిన
తల్లులను వంచించిన
నీ న్యాయం
నీకు నైతిక విజయమా?
కోల్పోయిన మానానికి
కళ్ళు లేని న్యాయం
ధర కడుతుందా?
తాను రుజువు చేయలేని
ఆ పదముగ్గురినీ
వాకపల్లిలో నిలబెడితే
న్యాయమేదో బిగ్గరగా
వినబడేది కదా?
పదారేళ్ళ నీ విచారణకు
తమ కొంగు చివర
కట్టుకున్న దమిడీ బిళ్ళ

# యాసభాషల సమాహారం వ్యాకరణం

**యాసభాషల సమాహారం వ్యాకరణం 'సామాన్యుడు మాట్లాడే భాషలో ఏయే క్రమాలను పాటిస్తున్నాడో, వాక్యాలను ఎన్ని రకాలుగా నిర్మిస్తున్నాడో గమనించి సూత్రీకరించే 'వ్యాకరణం' కావాలి. ఈ సూత్రీకరణ ఇవాళ మనం మాత్రమే చేసుకుంటున్నది కాదు. వ్యాకరణాన్ని వృద్ధి చేసేది భాషా శాస్త్రవేత్తలు కారు. 'సామాన్యుడు మాట్లాడే భాషలో ఏయే క్రమాలను పాటిస్తున్నాడో, వాక్యాలను ఎన్ని రకాలుగా నిర్మిస్తున్నాడో గమనించి సూత్రీకరించే 'వ్యాకరణం' కావాలి. ఈ సూత్రీకరణ ఇవాళ మనం మాత్రమే చేసుకుంటున్నది కాదు. వ్యాకరణాన్ని వృద్ధి చేసేది భాషా శాస్త్రవేత్తలు కారు. భాషా సాహిత్యాలు బోధించే అధ్యాపకులూ కారు. పైగా కుహనా భాషా శాస్త్రవేత్తలు, రచయితలు కొందరు అసలు వ్యాకరణమే లేదని బుకాయించవచ్చు.**

లేదా ఏదో మెలిక పెట్టి ఉన్న వ్యాకరణాలకు సరైన ప్రచారం చేయనీయకుండా, విలువ తగ్గేలా అడ్డు పడుతుండవచ్చు. వారి భ్రమలను సమాజంపై రుద్దే ప్రయత్నమూ చేయవచ్చు. ఇలా కుయుక్తులు పన్నేవారు 'వ్యాకరణం' రాయబోయి విఫలమైనవారై ఉండాల'ని ఆధునిక ఆంగ్ల వ్యాకరణ వేత్త ప్రొఫెసర్ హొలడే క్కాణించారు.

ఓ పరదేశీయుడు మన మధ్యలోకి వచ్చి తన అనుభవాలను గుదిగుచ్చి చెప్పగా.. ఎందరికి జ్ఞానోదయం కలిగిందన్నది ప్రశ్నార్థకమే! కానీ, మన తెలుగు గడ్డ మీద ఇదే వాస్తవం నాలుగు దశాబ్దాలుగా జరుగుతున్నా నేటికీ మన విశ్లేషకులు సరిగ్గా స్పందించకపోవడం ఎంత దారుణం?

నిజమైన విద్వాంసుని దార్శనికత అన్ని కాలాల్లోనూ, విపత్కర పరిస్థితుల్లోనూ చెక్కుచెదరక నిలిచి ఉంటుంది. దీన్నే 'అమోఘం', 'ఆచంద్రార్కం' అని మన పెద్దలంటారు. అలాంటి అమోఘమైన 'వ్యావహారిక భాషా వ్యాకరణాన్ని శేముషి వ్మాయ మహాధ్యక్ష డాక్టర్ వడ్లమూడి గోపాల కృష్ణయ్య ఎంతో దార్శనికతతో తెలుగు జాతికోసం రచించారు. ఇప్పుడు యాసా ప్రయుక్త రాష్ట్రాలుగా వేరైన తెలంగాణ, ఆంధ్ర రాష్ట్రాల్లోని తెలుగు భాష చదివే విద్యార్థులకు ఎంతో ఉపయుక్తంగా ఉంటుందన్నది అతిశయోక్తి కాదు!వడ్లమూడి గోపాలకృష్ణయ్య తన 28వ ఏట అంటే 1956-57 మధ్యకాలంలో ఉమ్మడి ఏపీలోని 23 జిల్లాల్లోనూ తిరిగి, యాస భాషలన్నిటినీ క్షుణ్ణంగా అధ్యయనం చేశారు. 1474 వాడుక భాషా సూత్రాల తో వ్యాకరణ గ్రంథం రచించారు. ఈ గ్రంథంలో పది (1.సంజ్ఞా పరిచ్ఛేదం, 2.సంధి పరిచ్ఛేదం, 3.శబ్ద పరిచ్ఛేదం, 4.కారక పరిచ్ఛేదం, 5.సమాస పరిచ్ఛేదం, 6.తద్ధిత పరిచ్ఛేదం, 7.క్రియాపరిచ్ఛేదం. 8.కృదంత పరిచ్ఛేదం, 9.వాక్యపరిచ్ఛేదం. 10.ప్రకీర్ణక పరిచ్ఛే దం) సూత్రాలను విపులీకరించారు. విశేషమేమం టే 'వక్ష్య మాణ విధి' చేత పదశబ్ద విభజన చేసి అనేక తెలంగాణ, ఆంధ్ర పదాలకు సూత్రాలు రచించారు. ఇదే ఆయన విశేష కృషికి తార్కాణమైంది.


సూత్రాలు ఎలా ఉన్నాయంటే?

వాడుక భాషా వ్యాకరణ గ్రంథంలోని సూత్రాలను కొన్నింటిని ఇక్కడ విపులీకరించాల్సి ఉన్నది. మన ఉభయ తెలుగు రాష్ట్రాల్లోనూ చలామణిలో ఉన్నది 'రాజు శబ్దం', 'సంజ్ఞా పరిచ్ఛేదం' ప్రకారం 'దంత్యయుక్తం రాజు శబ్దం' అని వడ్లమూడి వారు సూత్రీకరించి.. రాజు శబ్దం సంస్కృత సమమే అయినా ఇకారాంతం కాకపోయినా దానికి పరంలో బహువచనం లేకపోయినా దంత్యయుక్తంగా కనిపిస్తున్నదని తాత్పర్యమిచ్చారు. ఉదాహరణగా 'రాజు-రాజులు-రాజును-రాజు చేత-రాజుకు' అన్న శబ్దాలిచ్చారు. ఇలాంటి అన్యభాషా పదాలెన్నో మన భాషలో లీనమైపోవడం వల్ల ప్రామాణికత ప్రాధాన్యాలు తగ్గే అవకాశం లేదు.

'నవలాదులు' గురించి వచ్చే ప్రస్తావనలో%ౌా
%'దేశ్యా లైన నవలాదుల తుది దీర్ఘానికి హ్రస్వ అరుదుగా వస్తుంది' అని సూత్రం చెప్పారు. ఇందులో 'నవలా %--% నవల -నేజా - నేజ -లకోరీ -లకోరి - తేజీ -- తేజి' మొదలైనవి నవలాదులుగా విపులీకరించారు ఆయన.

'ఆనికి 'క' కారానికి ద్విత్వం విభాష' అన్న సూత్రరీత్యా 'ఆనికి-అనిక్కి' అంటూ వడ్లమూడి ఉభయ యాసా శబ్దాలకూ సమపీఠం చూపారు.

'పెండ్లి'-'పెళ్ళి' శబ్దాలకు రెండు వేర్వేరుగా చక్కని సూత్రాలు కట్టారు. తొలుత తెలంగాణలో చలామణి అయ్యే 'పెండ్లి' శబ్దాన్ని గమనిస్తే %ౌా% 'బహువచన పరమైతే 'పెండ్లి' శబ్దానికి బిందు పూర్వక 'డు' వర్ణం ఆగమంగా వస్తుంది' అని సూత్రీకరించారు. పెండ్లిండులు %--% ఉత్వలోపం పెండిండ్లు-డాకు 'ళా' దేశం బిందులోపం -పెండ్లిళ్లు %--% పెండిండ్లతో %--% పెండ్లిళ్లతో %--% పెండ్లిండ్లలో %--% పెండ్లిళ్లలో- అని వివరణిచ్చారు.




ఆంధ్ర యాసలో వచ్చే 'పెళ్ళి' శబ్దాన్ని తీసుకుం టే- 'పెండ్లి డాకు 'ళా' దేశం విభాష' అని సూత్రీకరించి, పెండ్లి-పెళ్ళి-'ళా' దేశావస్థలో బిందులోపం నిత్యం-పెళ్లిళ్లుగా చూపారు. ఇక్కడ ప్రస్తుత పరిస్థితుల ప్రకారం 'పెళ్ళిళ్ళు' శబ్దం మాత్రం ఉభయ యాసభాషల్లోనూ ప్రబలంగా నాటుకుపోయి ఉందన్నది గమనార్హం.

నుడుల గురించి వచ్చే ప్రస్తావనలో%ౌా% 'కొన్ని నుడుల ఆది మధ్య మాంతాల అత్వానికి ఇత్వం బహుళంగా వస్తుంది' అని సూత్రం చెప్పారాయన. ఈ సూత్ర రీత్యా
ఆది:-దబ్బడ-దిబ్బడ-టంగణా-టింగణా, మధ్య:-తడక-తడిక-నరయు-నరియు-నెరయు-నెరియు,
అంతం:-చిన్న-చిన్ని-పోలిక-పోలికి.
మరి కొన్ని నుడులకు మధ్యమాంతాల్లో అత్వానికి ఉత్వం బహుళంగా వస్తుందని సూత్రీకరించారు..
మధ్య: -నడచు-నడుచు-నడవడి-నడువడి-చదను-చదును., చలవ-చలువ-నలగు-నలుగు అంటూ పద వ్యుత్పత్తి భేదాలు చూపారు.

'కొన్ని పదాది మధ్యమాల్లో అత్వానికి ఎత్వం బహుళం' అన్న మరో సూత్రంలో%ౌా% ఉదాహరణగా
ఆది:-గడ-గెడ-గడ్డ-గెడ్డ-గంతులు-గెంతులు, -నమిలి-నెమిలి-మట్ట-మెట్ట, మయివడి-మెయివడి-రక్కొను-రెక్కొను పదాలిచ్చారు.

'కొన్నిచోట్ల పదాది మధ్యమాంతాల్లో ఇత్వానికి ఉత్వం బహుళం' అని సూత్రం చెప్పి, ఆది పదం ఉదాహరణగా.. ఇసుళ్లు-ఉసుళ్లు-ఇసుక- ఉసుక' అని వివరించారు.

మధ్య: -మొగిలి-మొగులు-మొయిలు-మొయులు-అరిది-అరుదు.. అలికిడి-అలుకుడు-కానిక-కానుక-కుత్తిక-కుత్తుక, నాలిక- నాలుక-పిచ్చిక-పిచ్చుక అని పేర్కొన్నారు.

అందున వర్ణకాలకు ఒకానొకచోట ఉంచి ఉండులు అను ప్రయుక్తాలౌతున్నాయన్న సూత్రంలో.. నాకలోకం నందుంచి -నాకలోకం నందుండి %--% నడాననుంచి %--% నడాన నుండి, నడాన్నుంచి- నడాన్నుండి మొదలైన శబ్దాలు ప్రయుక్తాలవుతున్నాయని చూపారు.

'త్రికాదుల మీది కడ శబ్దం 'క' వర్ణానికి లోపం పూర్వ హ్రస్వానికి దీర్ఘం బహుళం' అన్న సూత్రం కింద%ౌా% అ-కడ-ఆడ-అక్కడ, ఈ-కడ-ఈడ-ఇక్కడ, ఏ- కడ-ఏడ-ఎక్కడ, ఆది శబ్దం చేత-పెందల-కడ-పెందలాడ-పెందలకడబీ తల-కడ-తలాడ-తలగడ ఇత్యాదులు గ్రాహ్యాలుగా వడ్లమూడి చూపారు.

'అద్విరుక్తాలైన తడవాదులు ప్రాయికంగా సంఖ్యా పూర్వకాలవుతాయి' అన్న సూత్రంలో..ఒకతడవ-రెండు తడవలు మొదలైనవి ప్రయుక్తాలవుతాయి.

ఇక్కడ తడవ-తూరి-తేప-సారి-మారు ఇత్యాదులు ఉభయ యాసల్లో నూ 'తడవాదులుగా' వడ్లమూడి పేర్కొన్నారు.